

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-9-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 219, పేజీలు : 12 వెల : 6.50


జి20 సదస్సుకోసం 1.30 లక్షల మందితో బందోబస్తు 2లో

ప్రధాని భద్రత బృందం ఎస్పీజీ చీఫ్ కన్నుమూత 5లో

## ఉరి వేసుకుని కానిస్టేబుల్ ఆత్మహత్య

**ఆదోనిటౌన్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా ఆదోని టౌన్, డీయస్పీ కార్యాలయంలో 2011 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ సందీప్‌కుమార్ (32) కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం ఉదయం ఇంట్లో బెడ్ రూమ్‌లో ఫ్యాన్‌కు జంక్షన్ వైరుతో సందీప్‌కుమార్ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం హాలులో తల్లీ, కుమార్తె పడున్నారు. డాడీ అని రూములోకి కుమార్తె వెళ్లి చూడగానే ఫ్యాన్‌కు సందీప్ కుమార్ వేలాడుతున్నాడు. భార్య హేమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూటౌన్ సీఐ శ్రీనివాస నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సందీప్ కుమార్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని చెప్పారు. జీవితంపై విరక్తి చెంది క్షణికావేశంతో జంక్షన్ బాక్సు వైరుతో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఉదయం నిద్రలేచిన కుమార్తె అనూషశ్రీ గదిలోకి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు వేలాడు ≫2

## వర్సిటీల్లో సిబ్బంది భర్తీకి చర్యలు



### 16 విశ్వవిద్యాలయాల్లో 3480 పోస్టులు ఖాళీ

### శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాలు

### 474 ప్రొఫెసర్, 859 అసోసియేట్, 2147 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల గుర్తింపు

**విజయవాడ, సెప్టెంబరు6, ప్రభాతవార్త ప్రతినిధి :** ఉన్నత విద్యారంగంలో నాణ్యతా ప్రమాణాలు పెరగాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో యుద్ధప్రాతిపదికన బోధన, బోధనేతర సిబ్బంది పోస్టుల ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని నిర్ణయించారు. బోధన సిబ్బందితో పాటు ప్రతి విశ్వవిద్యాలయంలో అడమిక్ నాన్ వేకేషన్ పోస్టులు తప్పని సరిగా ఉండాలని ఆదేశించారు. అందుకు అనుగుణంగా ఇప్పటికే ఆయన ఉన్నత విద్యా అధికార యంత్రాంగం, వివిధ విశ్వవిద్యాలయాల ఆచార్యులు, ఉపసంచాలకులతో ఉన్నత స్ధాయి సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలోనే ఉన్నత విద్యాశాఖలో సిఎం జగన్మోహనరెడ్డి పలు సంస్కరణలు తీసుకుని వచ్చారు. ఇందులో భాగంగా ప్రతి విశ్వవిద్యాలయంలో ఖాళీలను గుర్తించాలని ఆదేశించారు. ఉన్నత విద్యాశాఖ, సమాచార పౌరసంబంధాల శాఖల ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి పాఠశాల విద్యతో పాటు ఉన్నత విద్యలోను సంస్కరణలు తీసుకుని రావాలని సిఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు. విశ్వవిద్యాలయాల గ్రాంట్ కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా ఆశాస్త్రీయంగా రేషనలైజేషన్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంది. దాంతో పలు విశ్వవిద్యాలయాల్లో అవసరానికి మించిన సిబ్బందిని చూపించారు. యుజిసి నిబంధలకు విరుద్ధంగా యూనివర్శిటీ యూనిట్‌గా కాకుండా పాఠ్యంశ మాధ్యం వారిగా కాకుండా రేషనలైజెషన్ జరిగిందనే ఆరోపణలు వచ్చాయి.

దీంతో పలువురు కోర్టును ఆశ్రయించారు. రేషనలైజేషన్ అనేది రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పూర్తిగా విస్మరించి జరిగిందనే ఆరోపణ ఈ సందర్భంలో ఆయా విశ్వవిద్యాలయాల బోధనా సిబ్బందిచేసారు. ఈ అంశాన్ని గమనిం ≫2

## టిటిడి బోర్డులో నేరచరితులున్నారా?

### వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశం



**విజయవాడ, సెప్టెంబరు 6, ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్ధానం (టిటిడి) కొత్త పాలక మండలిలో నేరచరిత్ర కలిగిన వారున్నారే అంశంపై హైకోర్టు ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది. విజయవాడకు చెందిన రైల్వే మాజీ ఉద్యోగి చింతా వెంకటేశ్వరరావు టిటిడిలో నేరచరిత్ర ఉన్నవారు సభ్యులుగా ఉండటంపై ఆక్షేపణ చేస్తూ, వారిని తొలిగించాలని కోరుతూ న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ ద్వారా హైకోర్టులో ఫిల్ దాఖలు చేసారు. ఈ కేసును హైకోర్టు విచారణకు చేపట్టింది. పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న జగ్గయ్యపేట శాసన సభ్యుడు, శాసనసభలో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, లిక్కర్ స్కామ్‌లో నిందితుడిగా వున్న శరత్‌చంద్రా రెడ్డి, మరో స్కామ్‌లో నిందితుడిగా ఉన్న డాక్టర్ కేతన్‌లను టిటిడి సభ్యులుగా నియమించడం సరికాదని పిటీషనర్ తన ఫిల్‌లో వివరించారు.

తిరుపతి వంటి పవిత్ర దేవస్ధానంలో నేరచరిత్ర ఉన్నవారు ఉండటం భక్తుల మనోభావాలకు తీవ్ర విఘాతం కలిగించే విధంగా ఉన్నాయని తెలిపారు. ఈ కేసును ఈ రోజు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, జస్టిస్ రఘునందన్‌రావు ధర్మాసనం విచారించింది. ప్రతివాదులుగా ఉన్న దేవాదాయశాఖ కమీషనర్, తిరుమల తిరుపతి దేవస్ధానం కార్య నిర్వాహణాధికారిని వివరణ కోరుతూ నోటీసులుజారీచేసింది. టిటిడి బోర్డులో నేరచరిత్ర కలిగిన వారుంటే, వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను వచ్చే బుధవారానికి వాయిదా వేసింది.

## అగ్రిగోల్డ్ కుంభకోణంపై ఇడి చార్జిషీటు దాఖలు

2లో

### ఆయేషా మీరా హత్యకేసు

## సాక్షుల విచారణ పూర్తి

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన బి,ఫార్మసీ విద్యార్ధిని అయేషా మీరా హత్య కేసులో సాక్షుల విచారణ ముగిసింది. బుధవారం సిబిఐ కార్యాలయంలో సిబిఐ ఎస్పీ సిఆర్ దాస్ బృందం సాక్షులను విచారించారు. అయేషా మీరా కేసు న్యాయవాది వెంకట కృష్ణ ప్రసాద్ ఈ కేసులో సాక్షిగా ఈ విచారణకు హాజరయ్యారు., హత్య జరిగిన తరువాత ఏ టైంకు నేను హాజరు అయ్యానో సిబిఐ అధికారులు అడిగారు. అయేషా మీరా హత్య జరిగిన తరువాత నేన స్వయంగా ఇంక్వేస్ట్ రిపోర్టు రాసానన్నారు. మృతదేహంపై గాయాలు ఉన్నాయా అని సిబిఐ అధికారులు అడిగారు. అప్పటి అధికారులు ఎవ్వరు తెలుసా అని అడి ≫2



మాజీమంత్రి కాలువ శ్రీనివాసులు

## రాయదుర్గానికి మాజీమంత్రి కాల్వ

### టిడిపి అభ్యర్థిని ప్రకటించిన చంద్రబాబు

**అనంతపురం, సెప్టెంబరు 6 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురంజిల్లా పర్యటనలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నికల నగార మోగించారు. వచ్చే ఎన్నికల్లో రాయదుర్గం శాసనసభ స్థానం నుంచి మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులే టిడిపి అభ్యర్థిగా బరిలోకి దిగుతారని, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించడం విశేషం. కాలవ శ్రీనివాసులును టిడిపి అభ్యర్థిగా బరిలో దిగుతారని, టిడిపి అధినేత ప్రకటించడంతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. కాల్వ శ్రీనివాసులు ఎంపిగా బరిలో దింపి, రాయదుర్గం నుంచి దీపక్‌రెడ్డి లేదా పూల నాగరాజు బరిలోకి దింపే అవకాశం ఉందని కొద్ది కాలంగా ప్రచారంలో ఉంది. అయితే మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మాత్రం నా విషయంలో మాబాస్ క్లారిటీతో ఉన్నారు. రాయదుర్గం నుంచి ≫2









విదేశీ అతిథులకు ఉపయోగించే వెండి, బంగారు పాత్రలు

# జి20 సదస్సుకోసం 1.30 లక్షలమందితో బందోబస్తు

## మూడురోజులపాటు ఢిల్లీలో అన్ని స్కూళ్లు, ఆఫీసులు బంద్

## 18 కోట్లతో విదేశీ అధినేతలకోసం లిమోసిన్ అధునాతన వాహనాలు

## సదస్సు ప్రాంతంలోనే 1500 మంది ఢిల్లీ పోలీసులు

## యాంటీడ్రోన్ వ్యవస్థలు, కేంద్రీకృత హెల్ప్‌లైన్ ఏర్పాట్లు

## విదేశీ అతిథులు బసచేసే హోటళ్లవద్ద హైసెక్యూరిటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** భారత్ అధ్యక్షస్థానంలోప్రతిష్టాత్మకంగా జరుగుతున్న జి20 దేశాల సదస్సుకోసం మొత్తం 1.30 లక్షలమంది భద్రతా సిబ్బందిని నియమించారు. ఈనెల తొమ్మిది పది తేదీల్లో జరిగే ఈ సదస్సుకోసం విదేశీ నేతలు అత్యధికంగా హాజరవుతుండటంతో సదస్సును ప్రతిష్టాత్మకంగా భారత్ నిర్వహిస్తోంది. సదస్సు జరిగే ప్రాంతంలో యాంటీడ్రోన్ వ్యవస్థలను ఏర్పాటుచేసారు. ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో ఈనెల 9, 10 తేదీల్లో ఈ సదస్సు జరుగుతుంది. ఈ ఒక్కప్రాంతంలోనే 1500 మంది ఢిల్లీపోలీసులు నియమితులయ్యారు. ఢిల్లీ నగరం మొత్తం 1.30 లక్షల సెక్యూరిటీ అధికారులు పనిచేస్తారు. సదస్సులు జరిగిన రోజుల్లో అంటే 8వ తేదీనుంచి పది తేదీవరకూ ఢిల్లీలోని ప్రభుత్వ కార్యాలయాలు, రవాణా సర్వీసులు అన్నింటికీ సెలవులు ప్రకటించారు. 160 దేశీయ విమానసర్వీసులను రద్దుచేసారు. నోయిడా, ఘజియాబాద్, గురుగ్రామ్‌ప్రాంతాల్లోని కొన్ని ఆఫీసుల్లో ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హోం అనుమతించారు. అగ్రరాజ్యాల అధినేతలకోసం బుల్లెట్‌ప్రూఫ్ లిమోసిన్‌లను వినియోగిస్తున్నారు. 45వేల మంది ఢిల్లీపోలీసులు, కేంద్ర బలగాలు నీలిరంగు దుస్తుల్లో కనిపిస్తారు. ఖాకీదుస్తులు వేసుకోరు. 45వేల మంది సిబ్బంది కమాండోలు కేవలం పర్సనల్ సెక్యూరిటీ అధికారులుగా వ్యవహరిస్తారు. వీరంతా అత్యధికప్రాధాన్యత కలిగిన ప్రముఖులకు భద్రతగా ఉంటారు.

భారత పౌరవిమానయానశాఖ ప్రత్యేకించి ఒక స్పెషల్ ఆపరేషన్స్ దిక్సూచీ కేంద్రాన్ని (ఒడిసి)ని ఏర్పాటుచేసింది. సెక్యూరిటీ ఏజెన్సీలతో సమన్వయంచేసుకునేందుకు ఈ ఏర్పాట్లు జరిగాయి. ఎలాంటి హెచ్చరికలు, ముప్పు,ప్రమాదం ఎదురయ్యే సంఘటనలను అయినా ఎదుర్కొనేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఎయిర్‌ఫోర్స్‌తోపాటు భారత సైన్యం ఢిల్లీపోలీసులు, పారామిలిటరీదళాలు యాంటీ డ్రోన్ వ్యవస్థలు వంటివి పనిచేస్తాయి. మొత్తం 400 మంది ఫైర్‌ఫైటర్స్‌ను సిద్ధంగా ఉంచారు. 18 కోట్లతో 20 బుల్లెట్‌ప్రూఫ్ లిమోసిన్‌లను కేంద్రం ప్రత్యేకించి ఈ సదస్సుకోసమే కొనుగోలుచేసింది. ప్రపంచ అధినేతలను స్వాగతించేందుకు ఈకార్లను వినియోగిస్తారు. ప్రభుత్వం కూడా ఇతర విదేశీ అధినేతలు తీసుకువచ్చే కార్లను ఎలాంటి ఆంక్షలు లేకుండా అనుమతించేందుకు తగు సూచనలు కూడా చేసింది. ప్రగతి మైదాన్‌లో ప్రత్యేక సెక్యూరిటీ రూమ్‌లు ఏర్పాటుచేసారు. ఐటిసి మౌర్య వంటి ఫైవ్‌స్టార్ హోటళ్లవద్దప్రత్యేక భద్రత ఏర్పాట్లుచేసారు. ఐటిసి మౌర్యలోనే యుస్ అధ్యక్షుడు జోబైడెన్ బసచేస్తారు. జి20 సదస్సుకోసం ఢిల్లీపోలీసులు డ్రెస్ రిహార్సల్స్‌కూడా నిర్వహించారు. జి20 సదస్సుకోసం కార్‌కేడ్స్‌ను ఎలా రక్షణగా వెళ్లేదీకూడా రిహార్సల్స్ చేసారు. ఇందుకోసం ప్రత్యేక జి20 వర్చువల్ హెల్ప్‌డెస్క్‌ను కూడా ఏర్పాటుచేసారు. ఎయిర్‌పోర్టులు, రైల్వేస్టేషన్లు, బస్‌టెర్మినళ్లనుంచి ప్రయాణీకులు రాకపోకలకు వీలుగా వీరు సూచనలుచేస్తారు. ఢిల్లీప్రత్యేక కమిషనర్ మాధుప్ తివారి మాట్లాడుతూ జి20 సదస్సుకు నియమితు లయిన సిబ్బందికి సూక్ష్మస్థాయి శిక్షణ ఇచ్చామన్నారు.

# సిబ్బంది భర్తీకి చర్యలు

≫ చిన సిఎం జగన్ ఉన్నత విద్యలో విశ్వవిద్యాలయాలు,సాంకేతిక కళాశాల్లో పోస్టులపై దృష్టి పెట్టారు. వీటికి సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టారు.విశ్వవిద్యాలయాల్లో యుద్ధప్రతిపాదికన శాశ్వతపోస్టుల భర్తీని చేపట్టారు. విశ్వవిద్యాలయాల్లో పని భారం,కేడర్ నిష్పత్తికి అనుగుణంగా ఫ్యాకల్టీని ప్రభుత్వం రేషనలైజెషన్ చేసింది.అందులో భాగంగానే అనంతపురం జెఎన్‌టియూ మాజీ వీసీ ప్రొఫెసర్ కె,లాల్ కిశోర్ అధ్యక్షతన అయిదుగురు సభ్యులతో సలహా కమిటీని సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ఉన్నత విద్యాశాఖ ఏర్పాటు చేసింది.ఈ కమిటీ విశ్వవిద్యాలయాల్లో అన్ని విభాగాల పనితీరును పూర్తి స్థాయిలో అధ్యయనం చేసింది. యూజీసీ నిబంధనల ప్రకారం ఉండాల్సిన పోస్టులపై గైడ్‌లైన్స్ రూపొందించింది. విశ్వవిద్యాలయాలతో చర్చలు జరిపిన తరువాత ఆయా విభాగాల వారిగా పోస్టులకు సంబంధించి రేషనలైజేషన్ నివేదికను రూపొందించింది.

ఇవన్ని గమనించిన సిఎం జగన్ యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్(యూజీసీ) నిబంధనలకు అనుగుణంగా వర్శిటీల్లోని ప్రతి డిపార్ట్‌మెంట్‌లో ఒక ప్రొఫెసర్,రెండు అసోషియేట్, నాలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఉండేలా యూఫిఫార్మల్ రేషనలైజెషన్ చేయాలని ఆదేశించారు.అధ్యయన కమిటీ నివేదిక ఉన్నత విద్యాశాఖ 16 వర్శిటీల్లో 3,480 పోస్టులను గుర్తించింది.ఇందులో 474 ప్రొఫెసర్,859 అసోషియేట్ ప్రొపెసర్, 2,147 అసిస్టెంట్ ప్రొపెసర్ పోస్టులు గుర్తించారు.రాష్ట్రంలోని వర్శిటీల్లో పోస్టులతో పాటుగా ట్రిపుల్ ఐటీల్లోని 660 పోస్టులను అంటే ప్రొపెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు,అసిస్టెంట్ ప్రొపెసర్, లెక్చరరు పోస్టులన భర్తీని ఒకే రిక్రూట్‌మెంట్లో చేట్టాలన్న సీఎం ఆదేశాలను అనుసరించి ఆ పోస్టులన్ని మంజూరు చేయాలని ఉన్నత విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది.వాటి భర్తీకి ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలోనే ప్రత్యేక పోర్టల్ వర్శిటీల వారీగా నోటిఫికేషన్లు జారీ అవుతాయి. అభ్యర్థులు వాటిని చూసుకొని నచ్చిన వాటికి పోర్టల్ ద్వారానే దరఖాస్తు చేసుకోవచ్చు. తద్వారా సమయం ఆదాతో పాటు దరఖాస్తు రుసుము తగ్గుతుంది. విశ్వవిద్యాల యాల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న వారికి ఏడాదికి ఒక మార్కు చొప్పున గరిష్టంగా 10 మార్కుల వెయిటేజీని ప్రభుత్వం కల్పిస్తోంది. గతప్రభుత్వ హయంలో రేషనలైజేషన్‌లో చోటు చేస్తున్న విధానాలను సిఎం జగన్ ప్రభుత్వం సరిచేసింది.

# అగ్రిగోల్డ్ కుంభకోణంపై ఇడి చార్జిషీటు దాఖలు

**విజయవాడ, సెప్టెంబరు6, ప్రభాతవార్తప్రతినిధి:** అగ్రిగోల్డ్ కుంభకోణంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాఖలు చేసింది.అగ్రిగోల్డు ప్రమోటర్లు ఏవీ రామారావు, శేషునారాయణరావు, హేమసుందర వర ప్రసాద్ పేర్లును చార్జీషీటులో చేర్చింది. అగ్రిగోల్డు ఫామ్ ఎస్టేట్స్ సహా 11 అనుబంధ కంపెనీలపై ఇడి చార్జీషీట్ దాఖలు చేసింది.ఇడి దాఖలు చేసిన చార్జీషీట్‌ను నాంపల్లి ఎంఎస్‌జె కోర్టు విచారణకు స్వీకరించింది. అక్టోబరు3న కోర్టుకు హాజరు కావాలని అగ్రిగోల్డు ప్రమోటర్లు,కంపెనీలు ప్రతినిధులకు కోర్టు సమన్లు జారీ చేసింది.32లక్షల మంది డిపాజిటుర్లను రూ.6,380 కోట్ల మేర మోసం చేసినట్లుగా అగ్రిగోల్డుపై అభియోగాలు దాఖలయ్యాయి.ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే రూ.4,141 కోట్ల మేర ఆస్తులను ఈడీ అటాచ్‌హా చేసింది.

# సాక్షుల విచారణ పూర్తి

≫ గారు. అయేషా మీరా కుటుంబ సభ్యులకు తనకు ఉన్న పరిచయాలు గురించి అడిగారు. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేయాలని విచారణకు వచ్చిన ప్రతిసారీ అడుగుతున్నా, విచారణ చేస్తున్నాం అని చెప్పారు తప్పించి అరెస్ట్ చేసిన పరిస్థితులు లేవన్నారు.

హత్య జరిగి 15 ఏళ్లు అవుతుంది, తమకు న్యాయం చేయాలని కుటుంబసభ్యులు కోరుతున్నారన్నారు. సిబిఐ అధికారులు న్యాయంచేస్తారని తాము భావిస్తున్నామన్నారు.2007 డిసెంబరులో ఇబ్రహింపట్టణంలో ఓ హాస్టల్‌లో హత్య అనంతరం అయేషామీరా హత్యకు గురయింది.ఈ కేసులో పోలీసులు నందిగామ (అనాసాగరం)కు చెందిన పిడతల సత్యంబాబును నిందితునిగా అభియోగించారు.

పోలీసుల అభియోగాలు విజయవాడ కోర్టు నిర్ధారించి అతని జీవితకాల ఖైదును విధించింది.అయితే దాదాపు ఏడేళ్ల అనంతరం ఈ కేసును హైకోర్టు కొట్టేసింది.సత్యంబాబును నిర్దోషిగా తెల్చింది.ఈ పరిణామాల నడుమ ఈ కేసు విచారణను సిబిఐకి ఎపి ప్రభుత్వం అప్పగించింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:06/09/23

DAY - SINGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 391205
2nd Prize Rs.7000/- 21778
3rd Prize Rs.3500/-
07857 24279 28063 57547 65636
78746 82709 84574 97494 99173
4th Prize Rs.200/-
1421 1680 3860 4510 6235 6369 6989
7340 7859 9809
5th Prize Rs.100/-
0610 1713 2845 5282 5695 6305 7944
8565 8652 9276
6th Prize Rs.50/-
0057 1787 2997 4930 6361 7989 9104
0319 1981 3127 4950 6395 8145 9165
0425 2212 3132 5005 6487 8197 9167
0518 2246 3230 5078 6539 8237 9174
0766 2350 3408 5183 6620 8239 9304
0780 2412 3527 5240 6878 8246 9316
0870 2477 3876 5440 7281 8398 9320
1026 2492 4011 5467 7294 8733 9426
1167 2567 4305 5541 7531 8735 9721
1237 2645 4474 5610 7584 8799 9979
1499 2839 4546 5824 7613 8892
1558 2913 4573 6117 7622 8926
1619 2924 4647 6183 7823 9053
1715 2938 4667 6264 7878 9061
1764 2944 4906 6317 7924 9090

DAY - KUIL SERIES Dr No:203
1st Prize Rs.100000/- 576816
2nd Prize Rs.7000/- 92790
3rd Prize Rs.3500/-
03467 08775 09621 52505 78992
80509 84767 96178 97007 97617
4th Prize Rs.200/-
0901 2498 3342 5018 5390 5979 6430
6722 8950 9426
5th Prize Rs.100/-
2679 3046 4055 4700 5635 5895 7220
8434 8547 9463
6th Prize Rs.50/-
0072 0992 2784 4285 5555 7477 9292
0142 1234 2812 4293 5653 7509 9343
0151 1239 3011 4389 5729 7596 9346
0158 1332 3030 4441 5787 7761 9352
0208 1485 3294 4580 5844 8015 9450
0264 1628 3388 4635 6014 8035 9462
0344 1659 3534 4643 6062 8078 9699
0401 1787 3879 4976 6244 8198 9796
0589 1834 3922 5047 6386 8346 9924
0741 2089 4007 5071 6610 8355 9954
0762 2200 4091 5078 6676 8416
0854 2260 4149 5338 6946 8419
0877 2335 4164 5407 7034 9220
0900 2620 4278 5475 7096 9223
0944 2692 4284 5537 7360 9243

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:06/09/23

DAY - ROSA SERIES Dr No:203
1st Prize Rs.100000/- 781832
2nd Prize Rs.7000/- 70394
3rd Prize Rs.3500/-
14344 14563 25163 27028 58071
63373 69156 70499 94884 97923
4th Prize Rs.200/-
0180 0664 0743 1687 1690 4041 7632
8154 8540 9941
5th Prize Rs.100/-
0170 3660 3790 4507 5017 6084 6425
6516 6954 7787
6th Prize Rs.50/-
0077 1372 2348 3928 5681 7345 9089
0088 1465 2513 4154 5720 7590 9216
0219 1508 2718 4294 5816 7792 9243
0246 1570 2990 4297 5876 7836 9329
0632 1649 2997 4325 6137 7877 9607
0818 1651 3028 4418 6164 7905 9755
0827 1674 3055 4466 6255 8096 9781
0852 1689 3059 4667 6374 8115 9858
0923 1847 3091 5116 6585 8226 9965
0928 2113 3136 5146 6596 8537 9985
0948 2197 3279 5249 6599 8810
1043 2257 3292 5362 6615 8874
1186 2259 3384 5515 7069 8935
1216 2265 3697 5574 7117 9074
1224 2274 3723 5620 7140 9087

DAY - DEAR SERIES Dr No:203
1st Prize Rs.100000/- 158400
2nd Prize Rs.7000/- 92377
3rd Prize Rs.3500/-
08302 13515 21149 28314 28922
35053 46695 69573 76699 98856
4th Prize Rs.200/-
0666 2172 2246 3996 5525 6387 8029
8095 8331 8466
5th Prize Rs.100/-
0343 1562 2083 2478 2983 3246 3896
4654 6549 9291
6th Prize Rs.50/-
0050 1734 2889 3670 5791 7393 9370
0068 1971 2954 4111 5858 7507 9401
0149 2075 2961 4669 5867 7582 9422
0420 2225 3156 4901 5971 7696 9442
0499 2278 3160 4952 6214 7745 9489
0781 2364 3211 4958 6349 7838 9704
0833 2498 3218 4966 6379 7943 9758
0960 2607 3248 4985 6381 8172 9810
1122 2608 3391 5122 6530 8277 9837
1239 2630 3422 5173 6792 8295 9912
1337 2764 3551 5477 7144 8407
1457 2806 3592 5504 7202 8659
1495 2852 3621 5631 7236 8808
1505 2864 3636 5665 7316 8910
1598 2876 3646 5726 7346 8987

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:06/09/23

DAY - THANGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 213999
2nd Prize Rs.7000/- 80131
3rd Prize Rs.3500/-
01347 05683 13058 29512 40193
48501 55897 60601 98177 99671
4th Prize Rs.200/-
1580 1956 3680 7383 7522 7546 7718
8535 8838 9989
5th Prize Rs.100/-
0783 1043 1340 4129 4274 4680 5567
7009 7520 7560
6th Prize Rs.50/-
0116 1724 2926 4046 6046 7292 9085
0148 1765 2950 4116 6141 7481 9210
0160 1770 3131 4198 6225 7497 9241
0191 1841 3258 4228 6260 7529 9243
0330 1855 3393 4557 6297 7629 9294
0375 2011 3436 4606 6395 7737 9653
0513 2114 3441 4702 6461 7746 9695
0656 2281 3493 5046 6501 7793 9750
0670 2284 3546 5474 6648 7962 9779
0727 2537 3656 5483 6754 8649 9973
0855 2619 3715 5499 6802 8835
1180 2667 3785 5533 6822 8893
1328 2676 3803 5563 6831 8952
1488 2756 3925 5686 6882 8970
1505 2868 4044 6044 7198 8984

DAY - VAIRAM SERIES Dr No:62
1st Prize Rs.50000/- 965463
2nd Prize Rs.7000/- 34344
3rd Prize Rs.3500/-
01571 02668 20007 31124 34132
37303 55297 61539 67376 89872
4th Prize Rs.200/-
0720 1518 4116 5141 5181 5585 6341
8626 8673 9955
5th Prize Rs.100/-
0336 2509 3953 4227 4707 5100 6600
6972 8238 8430
6th Prize Rs.50/-
0029 1278 3529 4627 5819 7226 8611
0039 1495 3539 4786 5883 7397 8701
0059 1585 3577 4806 6203 7484 8788
0198 1593 3723 4863 6307 7505 8807
0249 1778 3743 4946 6349 7584 8843
0348 1853 3794 5174 6523 7627 9386
0376 2346 3835 5405 6666 7692 9423
0409 2650 3855 5413 6849 7789 9452
0570 2672 3884 5487 6982 8000 9734
0590 2903 3907 5499 6988 8064 9954
0793 2918 3936 5558 7006 8141
0946 3066 3989 5568 7111 8152
0967 3082 4031 5600 7177 8167
1031 3222 4484 5696 7180 8448
1274 3496 4598 5738 7201 8484

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:06/09/23

DAY - NALLANERAM SERIES Dr No:203
1st Prize Rs.50000/- 647739
2nd Prize Rs.7000/- 96236
3rd Prize Rs.3500/-
00060 08099 23457 28343 49675
50388 77242 81848 85601 92312
4th Prize Rs.200/-
0088 0453 0555 1365 1793 3763 4930
6665 9737 9958
5th Prize Rs.100/-
0474 0567 1716 5042 6002 6060 6938
8891 9605 9870
6th Prize Rs.50/-
0006 1593 3344 4795 6358 7884 8930
0048 1623 3352 4926 6359 7970 9086
0080 1630 3416 5249 6379 8090 9091
0273 2047 3424 5256 6589 8184 9274
0506 2082 3482 5294 6763 8197 9278
0709 2085 3582 5303 6944 8206 9286
0822 2141 3639 5313 7075 8375 9329
1058 2233 3695 5396 7130 8412 9620
1073 2236 3947 5726 7179 8568 9623
1303 2416 4145 5900 7220 8581 9846
1361 2660 4171 5923 7246 8655
1397 2704 4486 5954 7396 8690
1399 2916 4537 6253 7437 8699
1486 2986 4769 6293 7438 8832
1580 3171 4788 6353 7568 8889

DAY - MANI SERIES Dr No:62
1st Prize Rs.50000/- 913740
2nd Prize Rs.7000/- 29060
3rd Prize Rs.3500/-
05218 09797 19752 26683 28753
42725 64764 68206 83213 85233
4th Prize Rs.200/-
0223 1386 1622 1853 2266 2643 4392
4942 6347 7625
5th Prize Rs.100/-
1305 3357 3458 3531 3590 3622 3947
5792 6621 8848
6th Prize Rs.50/-
0037 1823 2977 3969 5306 6537 8392
0130 1898 2994 4035 5512 6657 8560
0410 1955 3139 4136 5637 6658 8854
0513 1972 3187 4223 5648 6839 8920
0580 1999 3245 4231 5683 7002 9079
0713 2036 3320 4249 5709 7074 9388
0772 2096 3397 4281 5717 7279 9584
1160 2342 3513 4391 5822 7288 9597
1206 2360 3565 4857 5827 7548 9625
1337 2396 3642 4865 5846 7684 9869
1406 2550 3648 5056 5910 7689
1410 2711 3660 5229 5955 7782
1631 2834 3853 5239 6107 7873
1764 2880 3856 5253 6500 8028
1811 2920 3938 5271 6505 8072

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:06/09/23

DAY - KUMARAN SERIES Dr No:203
1st Prize Rs.50000/- 285211
2nd Prize Rs.7000/- 75340
3rd Prize Rs.3500/-
12358 13951 50368 50885 54586
58442 69613 73034 94671 94851
4th Prize Rs.200/-
1324 1752 2918 4275 5779 6191 6422
7186 9280 9522
5th Prize Rs.100/-
0510 1744 2750 5793 6535 6779 7330
8208 8270 9359
6th Prize Rs.50/-
0080 1657 3374 4172 6349 7341 9344
0113 1962 3457 4304 6390 7369 9394
0243 1985 3481 4496 6459 7690 9421
0250 1993 3488 4653 6585 7805 9433
0355 2033 3627 4805 6612 7824 9561
0363 2188 3728 5053 6714 7932 9565
0434 2386 3756 5194 6753 8205 9640
0614 2414 3844 5232 6828 8264 9772
0763 2630 3859 5602 6868 8364 9821
0984 2655 3949 5746 6888 8528 9906
1082 2664 3957 5817 6970 8653
1106 2768 3970 5950 6991 8719
1175 2842 3992 6193 7022 8976
1346 3138 4009 6271 7052 9155
1560 3334 4097 6300 7164 9250

DAY - VISHNU SERIES Dr No:203
1st Prize Rs.50000/- 146124
2nd Prize Rs.7000/- 35720
3rd Prize Rs.3500/-
00531 13953 19313 20338 47815
48031 57403 73744 81833 93169
4th Prize Rs.200/-
1714 2464 3184 4138 4511 5020 7247
7703 8323 8473
5th Prize Rs.100/-
0064 0941 5239 5373 5714 5832 6597
8290 8515 8914
6th Prize Rs.50/-
0040 1834 3121 4208 5300 6803 8934
0093 1875 3288 4209 5545 6902 8965
0103 1900 3314 4225 5574 7143 9069
0184 1907 3350 4259 5656 7181 9156
0323 1966 3373 4289 5660 7215 9295
0735 2135 3383 4493 5711 7375 9435
0749 2235 3432 4513 5770 7729 9584
0812 2316 3639 4523 5824 7761 9716
1060 2340 3846 4814 5905 8338 9744
1066 2408 3869 4843 5973 8419 9872
1093 2426 3922 4858 5998 8454
1318 2452 3941 4860 6150 8458
1331 2658 3946 5070 6362 8578
1598 2873 4177 5081 6789 8644
1774 3073 4202 5240 6796 8679

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:06/09/23

SWARNALAXMI SERIES Dr No:203
1st Prize Rs.50000/- 281105
2nd Prize Rs.7000/- 57449
3rd Prize Rs.3500/-
13735 24611 35525 46401 57835
68638 79106 79240 81529 92321
4th Prize Rs.200/-
0191 0627 0734 2966 3437 5456 6134
7744 7968 9536
5th Prize Rs.100/-
2641 3413 3709 4143 4718 5228 5849
6271 7916 9639
6th Prize Rs.50/-
0003 1062 3036 4745 5594 7283 8694
0009 1133 3115 4769 5697 7285 8786
0115 1379 3222 4790 5934 7343 8866
0164 1416 3339 4819 6154 7583 9137
0187 1509 3424 4917 6162 7597 9204
0285 1685 3457 4962 6337 7989 9408
0358 1981 3869 5083 6371 8011 9588
0491 2060 3908 5126 6424 8031 9611
0544 2114 4020 5138 6425 8047 9930
0580 2176 4222 5208 6742 8084 9938
0817 2220 4356 5340 6771 8149
0844 2270 4357 5369 6855 8186
0955 2387 4691 5500 6876 8366
0976 2764 4710 5562 7025 8378
1027 2982 4728 5589 7223 8448

DAY - LION SERIES Dr No:62
1st Prize Rs.50000/- 612717
2nd Prize Rs.7000/- 45969
3rd Prize Rs.3500/-
12266 23362 34727 45255 56324
67452 78414 89739 91392 91808
4th Prize Rs.200/-
0387 1441 3268 3861 4533 5577 8411
8459 8688 8814
5th Prize Rs.100/-
0118 0396 0664 4453 4844 5082 7365
7774 9304 9443
6th Prize Rs.50/-
0070 1217 3100 5001 6320 7786 8964
0099 1408 3157 5340 6365 7796 9103
0125 1486 3487 5498 6392 7825 9129
0266 1536 3800 5545 6552 7984 9136
0277 1763 3803 5661 6689 8073 9180
0284 2047 3922 5728 7114 8091 9474
0378 2092 4069 5776 7172 8242 9634
0718 2218 4148 5784 7200 8367 9645
0759 2305 4172 5910 7444 8383 9875
0942 2435 4345 5926 7497 8428 9925
0992 2690 4580 5928 7562 8566
0998 2701 4722 6179 7627 8642
1103 3010 4761 6182 7665 8793
1159 3071 4771 6276 7702 8863
1206 3080 4975 6287 7767 8937

# మరో 3 రోజులు భారీ వర్షాలు

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో వర్షాలు కొనసాగుతున్నాయి.పలు జిల్లాలో సామాన్యస్థాయి వానలు నుంచి భారీ వర్షాలు కురిసాయి.కొన్ని ప్రాంతాల్లో ముసురు వాతావరణం కొనసాగింది.పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు, ఉపనదులు పరవళ్లు తొక్కుతున్నాయి. కృష్ణా,గోదావరి నదులకు భారీగానే వర్షపు నీరు చేరుతుంది. చెరువుల అలుగు బారుతున్నాయి. బంగాళా ఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వానలు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో జన జీవనానికి ఇబ్బంది కలిగిస్తున్నాయి.అనంతర పరిణామాల్లో నిన్న బంగాఖా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం దక్షిణఒడిశా, ఉత్తరారంధ్రతీరాల నడుమ బుధవారం క్రమంగా బలహీనపడుతుందని వాతావరణ శాఖ తెలిపింది,అల్పపీడన అనుబంధ ఉపరితల ఆవర్తనం ఫలితంగా దక్షిణ అంతర్గత ఒడిస్సా,సరిహద్దు ప్రాంతాల్లో సముద్ర మట్టం నుంచి 7.6 కిమీ ఎత్తువరకు విస్తరించి,నైరుతి వైపుకు వంగి ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వాయవ్య బంగాళా ఖాతా నుంచి తెలంగాణా వరకు ఒక ద్రోణి కొనసాగుతుందని తెలిపారు.దీంతో రాగల 72 గంటల పాటు(మూడురోజులు) కోస్తా, రాయలసీమల్లో అనేక చోట్ల వర్షాలు,అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనావేసింది.

వాతావరణంలో చోటు చేసుకున్న ఈ ప్రభావంతో తేలికపాటినుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది,30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని తెలిపింది.రాష్ట్రంలో నేడు వానలు కురుస్తూనే ఉన్నాయి.కొని ్న చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడ్డాయి.అల్పపీడన ప్రభావంతో విజయనగరం, అల్లూరిసీతరామరాజు, పార్వతిపురం మన్యం,కాకినాడ జిల్లా వర్షాలు భారీగా కురుస్తున్నాయి.విజయనగరం జిల్లా బాదంగి మండలంలో 139మిమీ వర్షపాతం నమోదైంది.

అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం 70.25 మి.మీ,శ్రీకాకుళం జిల్లా లావేరు మండలంలో 69.5 మిమీ వర్షపాతం నమోదైంది. విజయవాడ, పరిసర పట్టణాలు, గ్రామాల్లో ఎడతెరిపిలేని వాన జనజీవనానికి తీవ్రఇబ్బందిని కలిగించింది. విజయవాడలో వాన బీభత్సవాన్ని మూడు రోజులుగా సృష్టిస్తుంది.ఈ వాన జల్లుగా ఆరంభమై ఒక్కసారి భారీవర్షంగా మారుతుండటంతో ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది.జాతీయ రహదారులపై వాన నీరు భారీగా వచ్చి చేరడంతో వాహనాలు రాకపోకలకు కొంత ఇబ్బంది కలిగింది. కరెన్సీనగర్, క్రీస్తు రాజు పేట సమీపాల్లోను, జిజిహెచ్ నుంచి గుణదల వైపుకు వచ్చేదారుల్లోను. కార్ల్‌మార్క్స్,మహాత్మాగాంధీరోడ్డపై కొన్ని క్రాస్‌ల వద్ద వాన నీరు చేరింది.దీంతో వాహనదారులు, కీలకంగా టూవీలర్లుల చోదకులు ఇబ్బంది పడ్డారు.

కొన్ని చోట్ల భారీవానలకు డ్రైయిన్లు పొంగాయి. గుంటూరు.రాజమం డ్రి,కాకినాడ, భీమవరం ఏలూరు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం,కర్నూలు.ఒంగోలు.తిరుపతి,మచిలీపట్టణ ం,భీమవరం నగరాలపై చిన్నపాటి జల్లుల నుంచి భారీ స్థాయిలో వాన ప్రభావం కన్పించింది. గుంటూరు జిల్లాల్లోని వివిధ ప్రాంతాలను వాన ము ంచెత్తింది. నగర ంలోని రోడ్లు జలమయమ య్యాయి, పల్లపు ప్రాంతాల్లోని కాలనీల్లోకి నీరు చేరింది. వాగులు పొంగిపొర్లాయి. కొన్ని చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.కోస్తా జిల్లాల్లోను వాన ప్రభావం కన్పిస్తుంది.

## వారం - వర్జ్యం

**7-9-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, నిజ శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పుబ్బ
అష్టమి రా.07-23; రోహిణి మ.02-40
వర్జ్యం ఉ.06-32 ల 08-09
తిరిగి వర్జ్యం రా.08-28 ల 10-07
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

# కానిస్టేబుల్ ఆత్మహత్య

≫ తున్న దృశ్యాన్ని చూసి తల్లికి చెప్పిందన్నారు. ఈ విషయం తెలుసుకుని సంఘటనా స్థలానికి వెళ్లి, మృతదేహాన్ని ఫ్యాన్ నుంచి తీసి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించడం జరిగిందన్నరు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

**మృతదేహం సొంతూరుకు తరలింపు**

సందీప్‌కుమార్ స్వగ్రామమైన ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలం గుమ్మనూరు గ్రామానికి అంత్యక్రియల నిమిత్తం అంబులెన్స్‌లో తరలించారు.

**పోలీసులే దగ్గరుండి....**

ఆత్మహత్య చేసుకున్న సందీప్‌కుమార్ విషయాన్ని తెలుసుకున్న డీయస్పీ శివనారాయణస్వామి, సీఐలు విక్రమసింహా, శ్రీనివాసనాయక్, ఎస్ఐ చంద్ర, సిబ్బంది లక్ష్మణ్, విష్ణు తదితర పోలీసులు వెంటనే కానిస్టేబుల్ ఇంటికి చేరుకున్నారు. ఫ్యాన్‌కు వేలాడుతున్న దృశ్యాన్ని చూసి ఆశ్చర్యపోయారు. వెంటనే మృతదేహాన్ని కిందకు దింపి, అంబులెన్స్‌లో పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అదేవిధంగా సొంతూరుకు మృతదేహాన్ని తరలించేందుకు దగ్గరుండి చర్యలు తీసుకున్నారు. విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేసి అనారోగ్యం కారణంగా క్షణికావేశంలో సందీప్‌కుమార్ ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమని పోలీసులు వాపోయారు.

# రాయదుర్గానికి మాజీమంత్రి కాల్వ

≫ బరిలోకి దిగేది నేనే అంటూ చెబుతూ వచ్చారు. బుధవారం రాయదుర్గం పర్యటనలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అధికారికంగా కాలవ శ్రీనివాసులు పేరు ప్రకటించారు. ఎన్నో ఏళ్లు పాత్రికేయ వృత్తిలో కొనసాగిన కాలవ శ్రీనివాసులు 1999 లోక్ సభ ఎన్నికల్లో అనంతపురం పార్లమెంట్ నుంచి టిడిపి అభ్యర్థిగా బరిలో దిగారు. జిల్లా రాజకీయాల్లో ఉద్దండుడిగా గుర్తింపు ఉన్న అనంత వెంకటరామిరెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థిగా అనంతపురం లోక్ సభ ఎన్నికల్లో ఆ ఎన్నికల్లో బరిలో నిలిచారు. ఎవరూ ఊహించని విధంగా 1999 ఎన్నికల్లో అనంత వెంకటరామిరెడ్డిపై కాలవ శ్రీనివాసులు గెలిచి అప్పట్లో సంచలనం సృష్టించారు. ఆ తర్వాత 2004 ఎంపి ఎన్నికల్లో అనంత వెంకటరామిరెడ్డి చేతిలో కాలవ శ్రీనివాసులు ఓడిపోయారు. 2014 ఎన్నికల్లో రాయదుర్గం శాసనసభ స్థానం నుంచి కాలవ శ్రీనివాసులు టిడిపి అభ్యర్థిగాపోటీ చేసి విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన కాపు రామచంద్రారెడ్డిని ఓడించి టిడిపి ప్రభుత్వంలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రిగా పని చేశారు. టిడిపిలో ఒకవైపు పొలిట్‌బ్యూరో మెంబర్‌గా పని చేస్తూ, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా పని చేసి చంద్రబాబుకు దగ్గరయ్యారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో రాయదుర్గం స్థానంలో టిడిపి అభ్యర్థిగా బరిలో దిగిన కాలవ శ్రీనివాసులును వైఎస్సార్సీ అభ్యర్థి కాపు రామచంద్రారెడ్డి గెలుపొందారు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్సీ హవాలో కాలవ కూడా ఓడిపోయారు. రాబోయే 2024 ఎన్నికల్లో రాయదుర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా కాలవ శ్రీనివాసులు బరిలో దిగి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి లేదా మాజీ ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి బరిలో దిగే అవకాశం ఉంది. వైఎస్సార్సీ తరుపున ఎవరిని బరిలో దింపుతారన్నది స్పష్టత రావాల్సి ఉంది.

## వార్తాఫలం

**మేషం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించడం మంచిది.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం. వ్యాపారులకు పోటీ అధికం.

**మిథునం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** విద్యార్థులకు విజయం లభిస్తుంది. ఉన్నతాధికారం లభిస్తుంది.

**సింహం:** బంధు, మిత్రులతో ఉత్సాహంగా గడుపుతారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** రుణాలు చేయాల్సి వస్తుంది. కుటుంబంలో ప్రతికూలతలుంటాయి.

**తుల:** కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**వృశ్చికం:** వృత్తి వ్యాపారులకు పోటీ ఉంటుంది. విద్యార్థులకు విజయం.

**ధనుస్సు:** బంధు, మిత్రులతో ఉత్సాహంగా గడుపుతారు. ఆలయాలు సందర్శిస్తారు.

**మకరం:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం:** ప్రయాణం లాభిస్తుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మీనం:** ఆరోగ్య సమస్యలు ఉంటాయి. వ్యాపారులకు శ్రమ అధికంగా ఉంటుంది.

- **పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# భక్తుల మధ్య బ్రహ్మోత్సవాలు



## 18నుండి26వరకు మాడవీధుల్లో వాహనసేవలు

## తొలిరోజునే పట్టువస్త్రాలు అందించనున్న సిఎం

## సామాన్యభక్తుల దర్శనాలకే ప్రాధాన్యత !

**పి.పద్మనాభమ్/తిరుమల**

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఈ ఏడాది జరగనున్న రెండు బ్రహ్మోత్సవాల్లో సెప్టెంబర్ 18నుండి 26వతేదీ వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు కొండ ముస్తాబవుతోంది. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, అలంకరణలు, భక్తులకు సకల సౌకర్యాల కల్పన పనులు జోరుగా సాగుతున్నాయి. దేవుని ఆశీస్సులతో ఈ ఏడాది వాహనసేవలను ఆలయమాఢవీధుల్లో భక్తుల మధ్య నిర్వహించనున్నారు. ఏడుకొండలస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు జరుగుతుంటాయి. వీటిల్లో సంవత్సరానికోసారి జరిగే తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత వుంది. సాక్షాత్తు బ్రహ్మదేవుడే కలియుగానికి విచ్చేసి దేవదేవునికి ఉత్సవాలు నిర్వహిస్తాడని ప్రతీతి. భక్తులు కూడా లక్షలాదిమంది ఈ తొమ్మిదిరోజులు తిరుమలలోనే వుండి తమ ఇష్టదైవం వాహన సేవల్లో పాల్గొంటూ ముక్తికోసం తపిస్తుంటారు. ఈ ఏడాది అధికమాసం రావడంతో తిరుమలేశునికి రెండు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.

బ్రహ్మోత్సవాల నిర్వహణ విషయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని తిరుపతి జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని విజయవంతంగా భక్తుల నడుమ బ్రహ్మోత్సవాలను వైభవంగా జరిపించేలా ప్రణాళికలు రూపొందించారు. పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశముంది. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేశారు. సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శనసమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తొలిరోజు సెప్టెంబర్ 18వతేదీ సోమవారం సాయంత్రం ధ్వజారోహణంరోజునే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుమలకు చేరుకుంటారు. అదేరోజు సాయంత్రం రాష్ట్రప్రభుత్వం తరపున వెంకన్నకు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాల్లో పూర్తిగా సర్వదర్శనం మాత్రమే ఉంటుంది. శ్రీవాణి ట్రస్టు దాతలకు, ఇతర ట్రస్టుల దాతలకు దర్శన టిక్కెట్లు రద్దుచేశారు. భక్తుల రద్దీకి తగ్గట్లు లడ్డూలు బఫర్ స్టాక్ ఉంచుతున్నారు. భద్రత పరంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, వాహనాల పార్కింగ్‌కు అసౌకర్యం కలగకుండా పోలీసులతో సమన్వయంతో ఏర్పాట్లు చేపడుతున్నారు. అలాగే అక్టోబర్ 15వతేదీ నుంచి 23వతేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు.

**18న సాయంత్రం తిరుమలకు సిఎం జగన్:**

శ్రీవేంకటేశ్వరస్వామికి తొమ్మిదిరోజులపాటు జరగనున్న సాలకట్ల బ్రహ్మోత్సవాలకు 17వతేదీ సాయంత్రం అంకురార్పణం, 18న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుడతారు. ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరిపిస్తారు. తొలివాహనసేవగా 18వతేదీ రాత్రి పెద్దశేషవాహన సేవ మొదలవుతుంది. తొలిరోజునే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తిరుమలకు చేరుకుని, స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాల సమయంలో ఆ తొమ్మిదిరోజులు సెప్టెంబర్ 18నుండి 26వతేదీ వరకు, అక్టోబర్ 15నుండి 23వరకు అష్టదళపాదపద్మారాధన, తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది. ముందస్తుగా ఆర్జిత బ్రహ్మోత్సవం సేవా టిక్కెట్లు బుక్‌చేసుకున్న భక్తులను నిర్ధేశిత వాహనసేవకు మాత్రమే అనుమతినిస్తారు.

**సెప్టెంబరు 18నుండి పెరటాసి శనివారాలు:**

ఏడుకొండలవాడికి అత్యంత పవిత్రమైన పెరటాసి మాసం కూడా సాలకట్లబ్రహ్మోత్సవాలు జరిగే సెప్టెంబర్‌నెలలోనే రావడంతో తమిళభక్తులతోబాటు తెలుగురాష్ట్రాలు, కర్నాటక, ఉత్తరభారతదేశం నుండి భక్తులు భారీగా తిరుమలకు చేరుకునే అవకాశం ఉంది. సెప్టెంబర్ 18వతేదీ పెరటాసి మాసం ఆరంభమైతే 23వతేదీ తొలి శనివారం, 30వతేదీ రెండవ శనివారం, అక్టోబర్ 7వతేదీ మూడవవారం, 14వతేదీ నాల్గవవారంతో ముగుస్తుంది.

**వాహనసేవల వివరాలు:**

| | తేదీ | ఉదయం | రాత్రి |
|---|---|---|---|
| 18 | సోమవారం | ధ్వజారోహణం | పెద్దశేషవాహనం |
| 19 | మంగళవారం | చిన్నశేషవాహనం | హంస వాహనం |
| 20 | బుధవారం | సింహవాహనం | ముత్యపుపందిరివాహనం |
| 21 | గురువారం | కల్పవృక్షవాహనం | సర్వభూ పాలవాహనం |
| 22 | శుక్రవారం | మోహనీఅవతారం | గరుడవాహనం |
| 23 | శనివారం | హనుమంతవాహనం, స్వర్ణరథం | గజవాహనం |
| 24 | ఆదివారం | సూర్యప్రభవాహనం | చంద్రప్రభ వాహనం |
| 25 | సోమవారం | రథోత్సవం | అశ్వవాహనం |
| 26 | మంగళవారం | పల్లకీఉత్సవం, చక్రస్నానం | ధ్వజావరోహణం |



## విజయవాడ రైల్వేస్టేషన్‌కు అరుదైన గుర్తింపు

### ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ద్వారా హరిత రైల్వే స్టేషన్‌గా గుర్తింపు

### అత్యున్నత ప్లాటినం రేటింగ్ సర్టిఫికేషన్

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ రైల్వే స్టేషన్‌కు జాతీయస్థాయిలో అత్యు న్నత గుర్తింపు లభించింది. ఇప్పటి వరకు గోల్డ్ రేటింగ్‌లో ఉన్న విజయవాడ రైల్వే స్టేషన్ ఇప్పుడు అరుదైన ప్లాటినం రేటింగ్ సర్టిఫికేషన్ పొందింది. దేశంలో అత్యుత్తమ స్థాయి స్టేషన్‌గా గుర్తింపును పొందింది. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్‌ద్వారా గ్రీన్(హరిత) రైల్వే స్టేషన్‌గా గుర్తింపు పొందింది. ప్లాటినం సర్టిఫికేషన్ యొక్క అత్యున్నత ప్రమాణాన్ని సాధించి దేశంలోనే ఏ-1 స్టేషన్‌గా నిలిచింది. దక్షిణమధ్య రైల్వేలో ప్రతి సారి సికింద్రాబాద్ స్టేషన్‌తో పోటీపడుతూ వచ్చిన విజయవాడ ఎప్పటికప్పుడు తన ప్రత్యేకతను నిలుపుకుంటుంది.

ఈ పర్యాయం ఎనర్జీ ఎఫిషియన్సీ గ్రీన్ ఇనీషియేటివ్స్‌లో భాగంగా జాతీయ స్థాయిలో రికార్డును సాధించింది. ప్లాటినం రికార్డును సాధిం చింది. విజయవాడ రైల్వేస్టేషన్ అతిపెద్ద జంక్షన్‌గా ఉన్న మొదటి నుంచి ప్రయాణీకుల రద్దీని తట్టుకుంటూ తన సోగసులను కాపాడుకుంటుంది. రైల్వే స్టేషన్ ముఖ ద్వారామే అందంగా ఆకర్షణీ యంగా విదేశీ స్థాయిలో ఉంటుంది. చిన్న, చిన్నలోటు పాట్లును అధిగమిస్తూ స్టేషన్ పలు సౌకర్యాలను సమకూర్చుకుంది. ఈ రైల్వే స్టేషన్ చూడటానికి ముచ్చటపడి, ఇక్కడ గడపటానికి వివిధ ప్రదేశాల పర్యటకులు రావడాన్ని విశేషంగా గుర్తించాల్సిన అవసరంఉంది. బెజవాడ స్టేషన్‌నేపథ్యంలో తెలుగు సాహిత్యంలో అనేక నవలలు, కథలు, నాటక రచనలు సాగాయి. పలు చిత్రాల్లో చెన్నయి సెంట్రల్ రైల్వే స్టేషన్ తరువాత విజయవాడ రైల్వే స్టేషన్‌కే స్థానం దక్కింది. ఈ స్టేషన్ ఒక నాటి బొగ్గుబండి ప్రతిరూపం, క్లాక్ టవర్, పలు ఇతర ప్రతిమలతో కూడిన ఉద్యానం ఆకర్షణీయం.

ప్లాట్‌ఫామ్‌లపై మహాత్మాగాంధీ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో విజయవాడ రైల్లో పర్యటన వివరాలతో సహా అనేక స్వాతంత్ర్యఉద్యమ చరిత్రను వివరించే భారీ చిత్రాలతో పాటుపలు ఆధునీక సదుపాయాలు, ఆహారకేంద్రాలుఉంటాయి.

భారీ టీవీలు ఇంకా ఎన్నో ఆకర్షణీయంశాలు కన్పిస్తాయి. ఇక విజయ వాడ నగరాభివృద్ధి ఈ రైల్వే స్టేషన్‌తోనే ముడిపడిందంటే ఆశ్చర్యంకాదు. అటువంటి విజయ వాడ రైల్వే స్టేషన్‌కు జాతీయ పురస్కారం, గుర్తింపు లభించడం పట్ల పలువురు ప్రయాణీకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



తిరుమలేశునికి 108 బంగారు తామర పుష్పాలు బహూకరణ

## తిరుమలేశునికి 108 బంగారు తామర పుష్పాలు బహూకరణ

### లలితజ్యుయెలరీ యాజమాన్యం భక్తి

**తిరుమల, సెప్టెంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి ప్రతిమంగళవారం ఉదయం నిర్వహించే అష్టదళపాదపద్మారాథన సేవకు అవసరమైన 108 బంగారు తామరపుష్పాలను దాతలు విరాళంగా బహుకరించారు. లలితజ్యువలరీస్ అధినేత కిరన్‌కుమార్, దాత రాజీవ్‌రెడ్డి ఈ బంగారు తామరపుష్పాలను బుధవారం ఉదయం స్వామి వారికి అలంకరిచేందుకు టిటిడి అధికారులకు అందజేశారు. తమ భక్తిని చాటుకున్నారు.

## కర్ణాటక హైకోర్టు సిజె జస్టిస్ వరాలేకి స్వాగతం

**తిరుమల, సెప్టెంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమలకు విచ్చేసిన కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ ప్రసన్న బి వరాలేని బుధవారం ఉదయం పద్మావతి అతిథి గృహంలో కలుసుకున్నారు. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో సత్కరించారు. గురువారం ఉదయం స్వామివారిని దర్శించుకోనున్నారు.

# వెంకన్న భక్తులకు కర్రే 'రక్ష'!



## ఆత్మస్థైర్యం నింపేందుకు దోహదం

## అలిపిరి వద్ద చేతికర్రలు పంపిణీ

**తిరుమల,సెప్టెంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** "గోవింద...గోవింద"నామంతో ఏడుకొండలకు కాలినడకన వచ్చేభక్తులకు క్రూరమృగాల నుండి స్వీయరక్షణతో బాటు ఆత్మస్థైర్యం నింపేందుకు చేతికర్రలు దోహదపడుతాయని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. చేతిలో కర్ర ఉంటే ఏ జంతువైనా వెనుకాడుతుందని శాస్త్రీయ పరిశీలన ద్వారా రుజువైందన్నారు. వేల సంవత్సరాల నుండి గ్రామాల్లో, అటవీసరిహద్దు ప్రాంతాల్లో ప్రజలు పొలాలకు, అడవులకు వెళ్లేటప్పుడు చేతిలో కర్రలను తోడుగా తీసుకెళ్లడం ఇప్పటికీ జరుగుతోందన్నారు. భక్తులకు చేతికర్ర ఇవ్వడమేగాక వారి భద్రతకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. భద్రతలో ఒకభాగంగా ఉచితంగా చేతికర్రలు అందించేందుకు టిటిడి నిర్ణయించిందన్నారు. బుధవారం సాయంత్రం తిరుపతి అలిపిరి కాలినడక మార్గంలో మెట్లపై నడచివచ్చే భక్తులకు చేతి కర్రలను అందజేశారు. ఈ కర్రలను నడకమార్గంలోనే లక్ష్మీనరసింహా స్వామి ఆలయం దాటిన తరువాత అటవీశాఖ సిబ్బంది తిరిగి తీసుకుని తిరుపతికి చేరుస్తుందన్నారు. తొలివిడతగా 10వేల చేతికర్రలు తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలోనే మరో 10వేల కర్రలు వస్తాయన్నారు. ఈ సందర్భంగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజూ 15వేలమంది భక్తులు నడకమార్గంలో తిరుమలకు వస్తున్నారని, చేతికర్రను ఇచ్చి టిటిడి బాధ్యతతీరినట్లు భావించడం లేదన్నారు. భక్తులను గుంపులుగా పంపుతున్నామని, వీరికి సెక్యూరిటీగార్డులు భద్రతగా ముందూ వెనుకీ ఉంటున్నారని తెలిపారు. అక్కడక్కడ పోలీసు సిబ్బంది కూడా రక్షణగా ఉంటారని చెప్పారు. టిటిడి చేపట్టిన చర్యల్లో భాగంగా అటవీప్రాంతంలో బోనులు ఏర్పాటుచేసి ఇప్పటివరకు నాలుగు చిరుతలను బంధించడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియ అటవీప్రాంతంలో చిరుతలు, ఎలుగుబంట్లు సంచారం లేదనే సమాచారం అటవీశాఖ అధికారుల ద్వారా నిర్థారించుకునే వరకు కొనసాగుతుందని ఛైర్మన్ తెలిపారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం తిరుమల శిలాతోరణం వద్ద, ఏడోమైలు వద్ద చిరుతల సంచారాన్ని ట్రాఫ్ కెమెరాల ద్వారా గుర్తించామన్నారు. ఈ నేపథ్యంలో గాలిగోపురం నుండి వందమంది భక్తులను గుంపులుగా గోవింద నామస్మరణ చేసుకుంటూ వెళ్ళాలని సూచిస్తున్నామన్నారు. ప్రతి ఐదునిమిషాలకు ఒకసారి బ్రాడ్‌కాస్టింగ్ ద్వారా అటవీజంతువుల సంచారం, జాగ్రత్తల గురించి సమాచారాన్ని తెలియజేస్తున్నామని వివరించారు. భక్తుల భద్రత కోసం అటవీశాఖ ప్రత్యేకంగా వందమంది సిబ్బందిని నియమించుకుందని, వాళ్లు కూడా విధులు నిర్వహిస్తున్నారని ఇఒ తెలిపారు. ప్రస్తుతం 12ఏళ్ళలోపు పిల్లలను మధ్యాహ్నం 2గంటల వరకు మాత్రమే అనుమతినిస్తున్నామని, ఘాట్‌రోడ్లలో సాయంత్రం 6గంటల తరువాత ఉదయం 6గంటల వరకు ద్విచక్రవాహనాలను నిషేధించా మన్నారు. అలిపిరి కాలినడక మార్గం రిజర్వుఅటవీప్రాంతంలో ఉందని, ఇక్కడ ఇనుపకంచె వేయడానికి కేంద్ర అటవీశాఖకు, వైల్డ్‌లైఫ్ మేనేజ్‌మెంట్ ఆఫ్ ఇండియాకు ప్రతిపాదనలు పంపామని, తగిన డిజైన్లతో అంగీకారం తెలియజేస్తే కంచె నిర్మిస్తామని ధర్మారెడ్డి తెలిపారు. చేతికర్రలకోసం అడవిని నాశనం చేయడం లేదని, పదివేల కర్రలకు 45వేల రూపాయలు చెల్లించి తీసుకున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహాకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, టిటిడి డిఎఫ్ఒ శ్రీనివాస్, అటవీశాఖ తిరుపతి డిఎఫ్ఒ సతీశ్, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, విజిఒ నందకిశోర్ పాల్గొన్నారు.



కలెక్టర్ కార్యాలయం ఎదుట తాము పొందిన జనన ధృవీకరణ పత్రాలు చూపుతున్న సంచార జాతుల వారు

## దశాబ్దాలుగా ఓటు హక్కు లేని సంచారజాతి

### ప్రభుత్వ సంక్షేమానికి ఆమడదూరం

### కలెక్టర్ చొరవతో సమస్యకు పరిష్కారం

**శ్రీసత్యసాయి జిల్లా, సెప్టెంబరు 6, ప్రభాతవార్త ప్రతినిధి:** దశాబ్దాలుగా సంచార జాతి వారికి ఓటు హక్కు లేకపోవడంతో నేతల ఆదరణకు నోచుకోక, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆమడ దూరంలో ఉంటూ దుర్భరమైన జీవితాలతో కాలం వెళ్లదీస్తూ వచ్చారు. శ్రీసత్యసాయి జిల్లాలోని కొత్తచెరువు మండలంలో దశాబ్దాలుగా గుడారాలు వేసుకొని ఉంటున్న 74 మంది సంచార జాతి సంక్షేమానికి కలెక్టర్ అరుణ్‌బాబు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించారు. వీరికి దశాబ్దాలుగా జనన ధృవీకరణ పత్రం లేకపోవడం కారణంగా అధికారులు ఆధార్‌కార్డు మంజూరు చేయక ఓటు హక్కులేక నేతల నిరాదరణకు గురై చివరికి ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతూ వచ్చారు. రెండు రోజుల క్రితం గ్రీవెన్స్ డే నందు సంచార జాతి వారు కలెక్టర్ అరుణ్ బాబాను కలుసుకొని తమకు జరిగే అన్యాయాన్ని గురించి వివరించారు. సంచార జాతి వారికివెంటనే జననధృవీకరణపత్రాలను మంజూరు చేసి, ఆధార్ కార్డులకు అవకాశం కల్పించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు దరిచేర్చాలని కలెక్టర్ అరుణ్ బాబు స్థానిక రెవెన్యూ అధికారులను ఆదేశిం చారు. ఆగమేఘాలపై కొత్తచెరువు రెవెన్యూ అధి కారులు బుధవారం 74 మంది సంచార జాతి వారికి జనన ధృవీకరణపత్రాలను మంజూరుచేశారు. దీంతో వారికి ఆధార్‌కార్డు మంజూరుకు మార్గం సుగమం అయ్యింది. ఎన్నో ప్రభుత్వాలు మారినా తమబతుకులు మారలేదని ఆవేదన చెందుతూ వచ్చిన సంచారజాతి వారి సమస్య పరిష్కారానికి కలెక్టర్ చొరవ తీసుకోవడంతో ఆ నిరుపేదల సంతోషానికి అవధులు లేకుండా పోయింది.

## సిఎంకు కౌంట్‌డౌన్ స్టార్ట్

### ఆయన లండన్‌లో ఉన్నా 'యువగళం' గుర్తుకొస్తోంది: అచ్చెన్నాయుడు



**అమరావతి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో లోకేష్ 'యువగళం' శ్రేణులపై దాడి చేసి అక్రమ కేసులు పెటిన అరెస్టుం చేయటం జగన్‌రెడ్డి సైకో తత్వానికి అద్ధంపడుతోందని, జగన్ తీరు అప్రజాస్వామికంగా ఉందని ఎపి టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు అన్నారు. సిఎం తీరు రాజ్యంగ వ్యతిరేకంగా ఉందన్నారు.. దమనకాండతో యువగళాన్ని అడ్డుకోలేరన్నారు.. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు అన్నివర్గాల ప్రజల నుంచి వస్తున్న విశేషమైన స్పందనను చూసి అక్రమ కేసులతో ఆటంకాలు సృష్టించటం వైఎస్సార్సీ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. లండన్ పర్యటనలో ఉన్నప్పటికీ జగన్‌రెడ్డికి యువగళమే గుర్తుకొస్తోందన్నారు.

యువగళం పాదయాత్రపై దాడి చేసిన వైఎస్సార్సీ శ్రేణులను వదిలి. టిడిపి శ్రేణులపై అక్రమ కేసులు పెట్టటం అప్రజాస్వామికం అన్నారు. వైఎస్సార్సీ నేతలు నరరూప రాక్షసుల్లా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు.. కొందురు పోలీసు అధికారులు వైఎస్సార్సీ నేతలకు సహకరిస్తూ ప్రజాస్వామ్యానికి మాయని మచ్చలా మారారని అన్నారు.. రాజ్యాంగం కల్పించిన హక్కులకు విఘాతం కల్గిస్తున్న పోలీసులపై ప్రైవేటు కేసులు వేస్తామన్నారు.. రాజ్యహింసను ప్రేరేపిస్తూ అమాయకులపై అక్రమ కేసులు పెడుతూ, ప్రజల కోసం పనిచేసే టిడిపి శ్రేణులపై జగన్ ప్రభుత్వం సాగిస్తున్న దమనకాండకు స్వస్తి పలికే రోజు దగ్గర్లోనే ఉందన్నారు.

# కండలేరు ఖాళీ, వరుణునికి లేదు రైతులపై జాలి

## ఆగిన గంగ: రైతుల్లో బెంగ



తెలుగుగంగ కాలువలో తగ్గిన నీటి సరఫరా

**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** తిరుపతి, పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలకు సాగునీరు, తాగు నీరు అందించే తెలుగుగంగ పథకం ప్రధాన జలాశయం కండలేరు నీరులేక ఖాళీ అయ్యింది. ఎండిపోయింది. అన్నదాతలపై వరుణుడు జాలి చూపలేదు. దాంతో వ్యవసాయం భారంగా మారింది. ఆగిన తెలుగుగంగతో రెండు జిల్లాల్లో తెలుగుగంగ పథకంకింద వ్యవసాయం చేసే అన్నదాతల్లో బెంగ చోటు చేసుకుంది. మూడు రోజులుగా తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలు పండిన పంట చేతికందే దశలో తడిసి ముద్ద అయ్యింది. ఖరీఫ్ సీజన్‌లో పండించే పంట 50శాతం ఒబ్బిడి జరగలేదు. కోత దశలో తుఫాను వర్షం రైతులను కన్నీటికి గురి చేస్తుంది. ఉత్తరాంధ్రాను వర్షాలు ముంచెత్తి ముంచుతుంటే వరుణుని కరుణ లేక దక్షిణాంధ్ర మంచినీరు, సాగునీటి కోసం పరితపిస్తుంది. సాధారణంగా ఈ ప్రాంతాల్లో వర్షాలు ఈశాన్య రుతుపవనాలతో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు విస్తారంగా కురుస్తాయి. ఈ ఏడాది ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో కురవాల్సిన వర్షాలు కురువలేదు. దాంతో ఈ ప్రాంతాలకు ప్రాణాధారమైన వర్షం లేక జలాశయాలు ఎండిపోతున్నాయి.

**గంగజలాశయాలు ఖాళీ:**

రాయలసీమలోని చిత్తూరు, నెల్లూరుజిల్లాలో దుర్భిక్ష పరిస్థితిని గమనించిన నాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుగంగను పైప్ లైన్ ద్వారా చెన్నైకు అందించే పథకాన్ని గ్రావీటిపై తరలించటానికి దీని ద్వారా వర్షాభావ పరిస్థితిని ఎదుర్కొంటున్న నెల్లూరు, తిరుపతి జిల్లాలకు సాగునీరు, పుణ్యక్షేత్రాలైన తిరుపతి శ్రీకాళహస్తికి మంచినీరు అందించుటకు రూపకల్పన చేసి అమలు చేసారు. దీని ద్వారా 3.75లక్షల ఎకరాలకు సాగునీరందించుటకు తెలుగుగంగ పథకాన్ని రూపొందించారు. ఇందులో 54వేల ఎకరాలు తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజక వర్గాలకు మూడులక్షలకు పైగా నెల్లూరు జిల్లాలోని ప్రాంతాలకు సాగునీరందించుటకు రూపకల్పన చేసారు. అయితే గత నాలుగేళ్లుగా సుమారు 35 టిఎంసిల నీటిని సాగుకు, చెన్నైకు మంచినీటిని అందించారు. ఈ ఏడాది జలాశయాలు అందుగింటిపోయాయి. తెలుగుగంగ పథకానికి సంబంధించిన కండలేరు జలాశయం 68 టిఎంసిలతో రూపకల్పన చేసి నిర్మించారు. ఈ ఏడాది ఈ జలాశయంలో ప్రస్తుతం అందిన సమాచారం మేరకు 13.5 టిఎంసిల నీరుమాత్రమే ఉంది. ఇందులో 6 టిఎంసిలు డెడ్ స్టోరేజ్ పోతుంది. మిగిలిన నీటిని చెన్నై, పుణ్యక్షేత్రాలైన శ్రీకాళహస్తి, తిరుపతి నగరాలతో పాటు రేణిగుంట దాహార్తిని తీర్చటానికి గంగ అధికారులు ప్రణాళిక రూపకల్పన చేసారు.

**ఈ నెల 15నుంచి వ్యవసాయానికి నీరు బంద్:**

తెలుగుగంగ పథకంలో భాగంగా కండలేరు నుంచి వ్యవసాయానికి సాగునీరందించే వారు. అయితే ఈ సారి కండలేరు రిజర్వాయర్‌లో నీటి నిల్వ లేక పోయినందువల్ల ఈ నెల 15 నుంచి తెలుగుగంగ పథకం ద్వారా వ్యవసాయానికి అందిస్తున్న నీటిని ఆపివేయాలని గంగ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు గంగ అధికారులు అందించిన సమాచారం మేరకు సుమారు 15టిఎంసిల నీటిని అందించారు. దాంతో వ్యవసాయం ఎత్తుభారంగా మారింది. సిరులు పండించే పంట భూములు బీళ్ళుగా మారాయి. గత ఏడాది వ్యవసాయానికి అందించిన నీటి వివరాల మేరకు ఇలా ఉంది. పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలో 1.02లక్షల ఎకరాలకు, తిరుపతిజిల్లాలో 1.05లక్షల ఎకరాలకు సాగునీటిని అందించారు. ప్రస్తుతం గంగ కాలువ ద్వారా 600క్యూసెక్కులు నీటిని విడుదల చేసారు. ఇందులో చెన్నై దాహార్తిని తీర్చటానికి 300 క్యూసెక్కులు వ్యవసాయానికి 215 క్యూసెక్కులు తిరుపతికి రామాపురం రిజర్వాయర్‌ద్వారా 40క్యూసెక్కులు, శ్రీకాళహస్తికి 6 క్యూసెక్కులు, రేణిగుంటకు 4క్యూసెక్కుల నీటిని విడుదల చేసారు. దాంతో ఈ నెల 15 నుంచి వ్యవసాయానికి నీటిని కట్ చేయాలని నిర్ణయించారు.

**45 రోజుల పాటు నీటి బంద్:**

కండలేరు రిజర్వాయర్ నుంచి అందించే సాగునీటిని 45 రోజుల పాటు ఆపివేయాలని నిర్ణయించారు. అయితే ఈ కాలంలో ఈ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయి. దాంతో వ్యవసాయానికి ఇబ్బంది ఉండదని భావిస్తున్నారు. అయితే మంచినీటిని మాత్రం యథావిధిగా సరఫరా చేయటానికి నిర్ణయించారు.

## గోవిందకోటి రాసిన భక్తులు తిరుమల ఆర్జితం కార్యాలయాన్ని సంప్రదించాలి

### 10,01,116 సార్లు గోవిందనామాలు రాసిన వారికి ఆహ్వానం



**తిరుమల,సెప్టెంబరు 6ప్రభాతవార్త ప్రతినిధి:** సనాతన ధర్మ వ్యాప్తికి యువత, చిన్నారుల్లో భక్తిభావం పెంపొందించే లక్ష్యంతో 25 ఏళ్లలోపు యువత "గోవిందకోటి"రాస్తే, ఆ భక్తులు తిరుమల ఆర్జితం కార్యాలయంలో సంప్రదించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. రాసిన పుస్తకాలను తీసుకువచ్చి వారితో బాటు కుటుంబసభ్యులు ఐదుమందికి వసతి, విఐపి బ్రేక్ దర్శనం సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు.

అలాగే 10,01,116సార్లు గోవిందనామాలు రాసిన భక్తులు స్వామివారి దర్శనానికి ఇక్కడే సంప్రదించాలని సూచించారు. హిందూ ధర్మవ్యాప్తిని మరింత విస్తృతం చేయడానికి ధర్మకర్తలమండలి ఈ నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. భక్తులు భక్తితో ఈ కార్యక్రమం చేపట్టాలని కోరారు.


వార్త

మతిమరుపు లేనిదే
జీవితం కొనసాగలేదు.
- బల్జాక్

# కాలుష్యకాసారంలో నగరాలు!

కాలుష్య విషవాయువుల నుండి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాల మీద చట్టాలు చేస్తున్నా,ఎందరిపై చర్యలు తీసుకుంటున్నా కాలుష్య కాటుకు బలయ్యేవారిసంఖ్య అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ సమస్యను పరిష్కరించడంలో పాలకులు ఇలాగే జాప్యంచేస్తే కాలుష్యకాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది బలికాక తప్పదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. జీవించే హక్కు కల్పించాల్సిందిగా కోరుతూ ఎందరో ఈ కాలుష్యకాసారంలో చిక్కుకున్న నిర్భాగ్యుల వేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. కాలుష్య నియంత్రణకు మండళ్లను ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తెచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు. అయినా అవేమీ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి. ప్రధానంగా భారత్‌లో నగరాలలో కాలుష్యం అంతకంతకు పెరిగి ఇప్పుడు నగరాల పరిసరాల ప్రాంతాలకు విస్తరిస్తున్నది. ప్రపంచజనాభాలో ప్రస్తుతం సగం నగరాల్లోనే నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల నాటికి నగరాల జనాభా మూడువందల కోట్లుపెరుగుతుందని అధికారుల అంచనా. భూభాగంపై నగరాల వైశాల్యం రెండు,మూడు శాతానికి మించకపోయినా కాలుష్యంలో మాత్రం ఇది ప్రపంచ జనాభా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే స్థాయిలో విస్తరిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా స్థూల దేశీయోత్పత్తిలో అరవైశాతం కేవలం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉందంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో వేరే చెప్పాల్సిన పనిలేదు. వ్యవసాయరంగంలో ఏర్పడిన సంక్షోభం గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేయడంతో వలసలు ఊహించని రీతిలో పెరిగిపోయాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుండగా పట్టణాల్లో జనాభా యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. భారతదేశంలో అయితే పట్టణీకరణ అందుకోలేనంతగా ఎగబాకుతున్నది. 2001లో పట్టణప్రాంతాల్లో జనాభా ఇరవైఎనిమిదిన్నర కోట్లుకాగా ఇప్పుడది నలభై కోట్లకుపైగా పెరిగిపోయింది. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ కార్యక్రమం (జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎమ్) కింద పట్టణ ప్రాంతాలకు మరికొన్ని సౌకర్యాలు కల్పించి మెరుగైన జీవనం కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న అవసరాలను జనాభాను అవి తీర్చలేకపోతున్నాయి. భారత్‌లో ఆరు మెట్రో నగరాల్లో గతంలో ఒక ప్రైవేట్ సంస్థ సర్వేచేస్తే వాయుకాలుష్యం వల్ల పౌరుల ఊపిరితిత్తులకు తూట్లుపడుతున్న విషయం వెలుగుచూసింది. ముఖ్యంగా చెన్నై, కోల్‌కతా, ముంబాయిల్లో వాహన కాలుష్యం తీవ్రంగా ఉంది. ఇక నీటికాలుష్యంలో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉంది. నిర్మాణ రంగం వల్ల పీల్చేగాలిలో అధికశాతం దుమ్ము ధూళి చేరుతుండడంతో ప్రజారోగ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నది. హైదరాబాద్ మహానగరంలో ఈ వాయు కాలుష్యానికి నీటి కాలుష్యం తోడుకావడంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా తయారవుతున్నది. దేశంలో ఇతర నగరాల్లో కూడా నీటికాలుష్యం తీవ్రస్థాయిలో ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.నాగరికతకు, సంస్కృతికి అద్దంపట్టే నదీతీరాల వెంబడి అనేక నగరాలు, పట్టణాలు వెలిశాయి. అవి విస్తరిస్తున్న కొద్దీ నదుల విస్తీర్ణం కుచించుకుపోవడంతోపాటు కలుషితమైపోతున్నాయి. పాలకులు కాలుష్య నివారణ కార్యక్రమాలను గంగా, యమున వంటి పెద్ద నదులకే పరిమితం చేస్తుండడంతో మిగిలిన నదులలో కాలుష్య పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతున్నది. గౌహాతివద్ద ప్రవహించే బరాలీ, బహాని, వారణాసి గుండా వెళ్లే వరుణ, పూణె వద్ద ప్రవహించే మూల తదితర నదుల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కాలుష్యకాసారాలుగా మారుతున్నాయి. పారిశ్రామిక వ్యర్థాలు, మురుగునీరు, చెత్త వేయడంవల్ల నదీ గర్భాలు మురికికూపాలుగా మారుతున్నాయి. గతంలో జీవధారాలతో స్వచ్ఛమైన నీటితో అలరారిన ఎన్నో నదులు నేడు మురికి కాలువలుగా మారిపోయాయి. ఒకనాడు చెన్నై మహానగర దాహార్తిని తీర్చిన కూవం, హైదరాబాద్‌కు నీటిదాతగా నిలిచిన మూసీ బెంగళూరులోని వృషభావతి తదితర ఎన్నో నదులు నేడు మురికికూపాలుగా మారి దుర్గంధభరిత వాసనలు వెదజల్లుతున్నాయి. విషపూరితమైన రసాయనిక కలుషిత జలాలను శుద్ధిచేయకుండా కలుపుతున్న పరిశ్రమలపై అంతంత మాత్రంగానే చర్యలు ఉండడంతో పరివాహక ప్రాంతాలు కాలుష్య కాసారంలో కొట్టుమిట్టాడుతున్నాయి. మూసీనది పరిస్థితి తీసుకున్నా నాలుగు దశాబ్దాల క్రితం ఈ పరిస్థితి లేదు. ఆ పరివాహక ప్రాంతాల్లో ఉన్న గ్రామాల్లో చెరువుల్లోని మంచినీటిని తాగేవారు. అంతకంటే ముందు చరిత్రను చూసినా ఇక్కడ చెరువుల నుండి కాకతీయుల కాలంలో మంచినీటిని వరంగల్‌కు తీసుకుపోయేవారని చెబుతారు. మంచినీరే కాదు చేపల పెంపకం ద్వారా ఎంతో మందికి జీవనాధారంగా ఉండేది. పాలకుల నిర్వాకం ఫలితంగా మూసే కాదు దేశవ్యాప్తంగా ఎన్నో నదులు కాలుష్యకాసారాలుగా మారిపోయాయి. ఇంకా మారుతూనే ఉన్నాయి. కొన్ని నదుల్లో, చెరువుల్లో ప్రస్తుతం చేపలు కూడా జీవించలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. జలచరాలు, పశుపక్ష్యాదులతోపాటు ఆ తర్వాత మానవ జీవనం కూడా ప్రశ్నార్థకంగా మారేరోజులు ఇంకెంతోదూరం లేవని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు.ప్రజలు తమ జీవితాలను తీర్చిదిద్దే పరిణామాలు, ప్రక్రియల్లో అర్థవంతంగా పాలుపంచుకోకపోతే జాతీయ మానవాభివృద్ధి పథంలో పయనం ఆశించిన మేరకు సుస్థిరంగా సాగదని ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి కార్యక్రమం తాజా నివేదిక వెల్లడించిన అభిప్రాయాన్ని పాలకులు అర్థం చేసుకోవాలి.

> దూరంగా ఉన్నా ఎప్పుడూ మనసులో ఉండేవారు నిజంగా దగ్గరగా ఉన్నట్లే. దగ్గరగా ఉన్నా ఎప్పుడూ మనసులో లేనివారు దూరంగా ఉన్నట్లే.



చాణక్యుడు

> ఒక సవాలు ఎదురైతే నీలోని అహం ఎలా స్పందిస్తుందో నిర్ణయించేది నీ మనసు నాణ్యత.



స్వామి చిన్మయానంద

## ప్రజావాక్కు



### పేరులో మార్పును ఆహ్వానించాలి

జి 20 సదస్సు విందుకోసం ఇటీవల రాష్ట్రపతి పంపిన ఆహ్వాన పత్రికలో ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని ఉండటంతో ఒక్కసారిగా ప్రతిపక్షాలు ఘోషిస్తున్నాయి.మనదేశానికి బ్రిటిష్ వారు, వారికి అనుకూలంగా పెట్టిన పేరు ఇండియాను గణతంత్ర భారతదేశంగా మార్చాలని నిర్ణయించినట్లు వార్తలు వస్తున్నాయి.మోడీప్రభుత్వం వచ్చినప్పటి నుండి బ్రిటిష్ కాలం నాటి ఎన్నో చట్టాలను రద్దు చేయడమో లేదా మార్పులు చేయడం జరిగింది. ఇటీవలే నేరచట్టాలను కూడా మార్చి పార్లమెంట్ అనుమతి పొందటం కూడా జరిగింది. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వం దేశంపేరులో అధికారికంగా మార్పు చేయాలనే ఆలోచన వచ్చిందని వార్తలు. స్వదేశీ విధానంతో మోడీ ప్రభుత్వం దేశం పేరును భార తదేశంగా మార్చాలని సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నట్లు, ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో బిల్లును తీసుకు వస్తుందని ప్రతిపక్షాల ఆరోపణలు.గతంలో కొన్నిదేశాల పేర్లు కూడా మార్చారు. అలాంటప్పుడు ఇండియాను భారతదేశంగా మారిస్తే ఎవరికీ అభ్యంతరం ఉండకూడదు.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

### అవినీతి అంతం కావాలంటే!

అవినీతిలేని సమాజాన్ని చూడాలంటే ప్రతి వ్యక్తి నీతి నిజాయితీగాఉండాలి.వృత్తిపరంగా అవినీతిని ఎంతవరకు నిరోధిస్తున్నామన్నది ఎవరికివారే ఆత్మపరిశీలన చేసుకోవాలి. నేడు దేశమంతాఅవినీతి అల్లుకుపోవడంతో అన్నిరంగాలలోనూ అవినీతి జలగలు పాతుకుపోయాయి. సామాన్యుడు ప్రభుత్వ కార్యాలయాలకు పనుల కోసం వెళ్లినప్పుడు అక్కడ అవినీతిపరులతో తీవ్ర ఇబ్బందులకు గురవడం చూస్తున్నాం. అవినీతి భూతాన్ని అంతం చేయడానికి ఒక బలమైన స్వయం ప్రతిపత్తిగల చట్టం కావాలి. ఈ చట్టాన్ని అమలుపరిచే వారిలో చిత్తశుద్ధి ఉండాలి. దీనిపై సందేహాలుంటే వాటిని పరిష్కరించడానికి ప్రధాన న్యాయమూర్తుల సలహాలు తీసుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### చట్టంలో లొసుగులు

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఉన్న లొసుగుల కారణంగా సమస్యలు నానాటికీ జఠిలమవుతూనే ఉన్నాయి. విభజన ప్రక్రియ పూర్తయిపదేళ్లు కావస్తున్నా,రాష్ట్రాలకు హక్కుల భంగం, ఆర్థిక నష్టమే మిగిలింది. గతంలో కొన్ని సందర్భాల్లో రెండురాష్ట్రాలు సఖ్యతతోముందడుగు వేసినప్పటికీ కేంద్రప్రభుత్వం సహకరించని కారణంగా చట్టంలోని అనేక అంశాలు అపరిష్కృ తంగానే మిగిలాయి.

- ఆర్. శివ, సిద్దిపేటజిల్లా

### గోవిందుని కోటి నామాలు

గోవింద కోటి రాసిన 25ఏళ్లలోపు వారికి వారి కుటుంబ సభ్యులతో కలిసి ఒకసారి తిరుమలస్వామి వారి బ్రేక్ దర్శనం కల్పించాలని టిటిడి బోర్డు నిర్ణయించడం సంతోషకరం. అలాగే పది లక్షల1,116సార్లు గోవింద నామంరాసిన వారికి దర్శనం కల్పించనున్నారు. తిరుమల శ్రీనివాసుని భక్తులు ఎందరో నిత్యం గోవింద నామాలు రాస్తూ స్వామివారి సేవలో తరిస్తుంటారు. అటువంటి భక్తులకు టిటిడి నిర్ణయం ఆనందాన్ని కలిగిస్తుంది. ఎన్నిసార్లు దర్శించుకున్నా తనివి తీరని ఆ రూపాన్ని గోవింద నామాలు రాయడం ద్వారా మరోసారి దర్శన భాగ్యం కలిగితే ఆ భక్తులకు అంతకన్నా ఆనందేముంటుంది. విద్యార్థులకు భగవద్గీతను పుస్తక ప్రసాదంగా పంపిణీ చేయనున్నారు. టిటిడి తాజానిర్ణయాలు యువతలో, విద్యార్థులలో హైందవ సనాతన ధర్మభావాలు కలగడానికి ఎంతగానో దోహదపడతాయి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### భాషా పండితులకు పదోన్నతులు ఇవ్వాలి

ఇటీవల విడుదలచేసిన ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్లో భాషా పండితులకు అవకాశం కల్పించాలి. పండితుల అప్‌గ్రేడ్‌కు సంబంధించిన జీవోలపై సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు కోర్టులో కేసు వేశారు. దీనికి సంబంధించిన వాదనలు ఆగస్టు 11న పూర్తయ్యాయి.పూర్తివాదనలు విన్నజడ్జిగారుతీర్పు రిజర్వు చేయడం జరిగింది. ఇంకా ఆలస్యం కాకుండా తీర్పును వెలువరించేవిధంగా అధికారులు చర్యలుతీసుకోవాలి.ఈ షెడ్యూల్లోనే భాషా పండితులను స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించి, ప్రపంచ తెలుగు మహాసభలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలి. భాషా పండితుల కలసాకారం చేయాలి.

-యాడవరం చంద్రకాంత్‌గౌడ్, హైదరాబాద్

### ముఖ్యమంత్రి మాటల్లో నిజం ఉంది!

తమిళనాడు ముఖ్యమంత్రి కుమారుడు సనాతన ధర్మం గురించి చేసిన వ్యాఖ్యలు రాజకీయం కోసం, ఓటు బ్యాంకు కోసంచేసినప్పటికీ కొంచెం అతిగా అనిపించినప్పటికీ కొంత నిజం లేకపోలేదు.అమెరికా మన పెరటిలో ఉన్నట్టు మనికి అనిపిస్తూ ఉంటుంది. అమెరికాలో, ఆస్ట్రేలియాలో అత్యధికంగా ఉన్నవాళ్లు ఈ రోజు అగ్రవర్ణాలే సనాతన ధర్మాన్ని ఒకప్పుడుబాగాపాటించేవాళ్లే.అవన్నీ గాల్లోకి వదిలేయలేదా వదిలేయకపోతే అక్కడ ఉండగలరా?సనాతన ధర్మం నిజంగా గొప్పదే. చంద్రుడిని మామగ్రహం అని అనుకునేవాళ్లు. సూర్యుడిని, చంద్రుడిని గ్రహాలు అనుకునేవాళ్లు చంద్రయానం చేయలేదా? అద్భుతాలు సాధించడం లేదా?

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పోషకాహార లోపాన్ని అధిగమించేదెలా?

**పౌష్టికాహార లోపం కేవలం ఆరోగ్యపరమైన సమస్య మాత్రమే కాదు. వ్యక్తి కుటుంబం, సమాజంపై ఇది విస్తృత దుష్ప్రభావాన్ని చూపుతోందని ప్రపంచ ఆరోగ్యసంస్థ పేర్కొంది. ఈ లోపాలు ఆర్థికాభివృద్ధిని దెబ్బతీస్తాయి. పేదరికాన్ని పెంచుతాయి. పేదరికం, పౌష్టికాహార లోపాలు అనేవి విషవలయాలుగా మారతాయి. శారీరక శ్రమశక్తిని తగ్గిస్తాయి. సంపాదనా సామర్థ్యం దెబ్బతింటుంది. ఫలితంగా ఉత్పాదకత తగ్గిపోతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ విశ్లేషించింది. రోగనిరోధకశక్తిని తగ్గించి అంటురోగాల దుష్ప్రభావాన్ని తీవ్రతరం చేస్తాయి. విద్య, అభివృద్ధిపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. ప్రపంచవ్యాప్తంగా 17 శాతం రోగభారానికి పౌష్టికాహార లోపాలు కారణమవుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది.**



కామిడి సతీష్‌రెడ్డి

భారతదేశంలో పౌష్టికాహార లోపాలున్న పిల్లలు అధికంగా ఉండటం దేశ భవిష్యత్తుకు అనారోగ్యకరంగా మారింది. దేశంలో ఆరేళ్లలోపు పిల్లలు 22 కోట్ల మంది ఉన్నారు.రాబోయే కాలంలో వివిధ రంగాల్లో సేవలు అందించే ఈతరం ఆరోగ్యంపైనే దేశ ఆర్థిక వ్యవస్థ, సమాజ పురోభివృద్ధి ఆధారపడి ఉంది. వేగంగా మారుతున్న ప్రపంచంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్న తరుణంలో ఇప్పటికీ అనేక మంది బాలలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. భారతదేశంలో ఆకలి, పౌష్టికాహార లోపాలపై ఇటీవల విడుదలైన నివేదిక అందరిని స్పందించేలా చేసింది. వివిధ స్వచ్ఛంద సంస్థలు, పౌరవేదిక పౌష్టికాహార లోపాలపై నివేదికను తయారు చేసింది. దేశంలో అయిదేళ్లలోపు పిల్లల్లో ఇప్పటికీ 44.3 శాతం మంది తక్కువ బరువుతో ఉన్నారని ఈ నివేదిక పేర్కొంది.వాస్తవానికి ఈ సర్వేలతో పోలిస్తే పౌష్టికాహార లోపాలతో బాధపడుతున్న పిల్లల సంఖ్య ప్రస్తుతం తగ్గింది. 2021-2023లో జిల్లాస్థాయి సర్వేలో ఇలాంటి తక్కువ బరువున్న పిల్లలు 53.1 శాతంగా వెల్లడైంది. మూడో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం దేశంలోని పిల్లల్లో 46 శాతం తక్కువ బరువుతో ఉన్నారు. ఈ సర్వేను భారత ప్రభుత్వానికి చెందిన ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ నిర్వహించింది. దేశంలోని మూడేళ్లలోపు పిల్లల్లో 47శాతం తక్కువ బరువుతో ఉన్నారని ఐక్యరాజ్య సమితికి చెందిన యునిసెఫ్ అంచనావేసింది. ప్రపంచంలోని మొత్తం పౌష్టికాహారలోపాలతో ఉన్నపిల్లల్లో మూడోవంతు మన దేశంలోనే ఉన్నారు. అయితే అధిక వృద్ధిరేటుతో ఆర్థికవ్యవస్థ పరుగులు తీస్తున్నకాలంలో కూడా 42శాతం మంది పిల్లలు పౌష్టికాహార లోపాలతో తక్కువబరువుతో ఉండటం ఆందోళనకలిగించే అంశం.ఇప్పటికీ 59 శాతంపిల్లల్లో వయసుకు తగ్గ ఎదుగుదల లేదు. ఈ సమస్య సగంమంది పిల్లల్లో మరింత ఎక్కువగా ఉంది. దీని ఆధారంగా ఆరోగ్యం, ముఖ్యంగా పిల్లల పౌష్టికాహార సమస్యలపై విధానపరంగా ఎలాంటి ప్రాధాన్యముందో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు ఆహార సంక్షోభం, ప్రపంచ ఆర్థిక మాంద్యం ఇప్పటికీ తీవ్రంగా ఉన్న పౌష్టికాహార సవాళ్లను మరింత జటిలం చేశాయని నివేదికలు తెలుపుతున్నాయి. పిల్లల్లోనే కాదు,తల్లుల్లో కూడా తీవ్ర పౌష్టికాహార లోపాలున్నాయని వివిధ అధ్యయనాలు తెలియచేస్తున్నాయి. దేశం సాధిస్తున్న ఆర్థిక వృద్ధిరేటుతో పోలిస్తే, భారతదేశం సాధించాల్సిన దానిలో కేవలం సగం మేరకే పౌష్టికాహార రంగంలో సాధించింది. దేశంలోని మొత్తం మహిళల్లో మూడోవంతు తక్కువ బరువుతో ఉన్నారు. సూక్ష్మ పోషకాల లోపాలు చాలా తీవ్రంగా ఉన్నాయి. దేశంలోని పిల్లల్లో 80శాతం, మహిళల్లో 56 శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. పోషకాహార రంగంలో కూడా తీవ్రస్థాయిలో సామాజిక, ఆర్థిక అంతరాలున్నాయి. సామాజిక, ఆర్థిక అసమానతలు పౌష్టికాహారలోపం కేవలం ఆరోగ్యపరమైన సమస్య మాత్రమే కాదు. వ్యవస్థలో ఉన్న లోపాలకు, ఆరోగ్యపరమైన లోపాలకు మధ్య స్పష్టమైన సంబంధం ఉందని వివిధ పరిశోధనలు తెలుపుతున్నాయి. ఇతర అన్నిరంగాల్లో మాదిరిగానే పౌష్టికాహార లోపాల్లోనూ అణగారిన వర్గాల ప్రజలు తీవ్ర స్థాయిలో వెనుకబడిఉన్నారు.దేశంలో ఉన్న ఇతరకులాల పిల్లలతో పోలిస్తే షెడ్యూల్డ్ కులాలు, తెగల పిల్లల్లో తక్కువ బరువున్న పిల్లలు 14 నుంచి 20శాతంవరకు అధికంగాఉన్నారు. అదేవిధంగా పౌష్టికాహార లోపాలను తగ్గించడం కూడా ఈ వర్గాల ప్రజల్లో మందకొడిగా సాగుతోంది. తక్కువ విద్యాస్థాయి ఉన్న తల్లులున్న కుటుంబాల్లోని పిల్లల్లో పౌష్టికాహార లోపాలు మరింత ఎక్కువగా ఉన్నాయి. బాలికల్లో పౌష్టికాహార లోపాలు ఎక్కువగా ఉన్నాయి.



ఇది వారిపట్ల నిర్లక్ష్యాన్ని సూచిస్తోంది.మనదేశంలో ఉన్న పరిస్థితికి భిన్నంగా చైనా, వియత్నాం,సెనగల్, థాయ్‌లాండ్,బ్రెజిల్, రష్యా, బ్రిటన్ లాంటి దేశాలు 2023 నాటికి పోషకాహార విషయంలో ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సహస్రాబ్ది లక్ష్యాలు సాధించే దిశగా ఉన్నాయి. అయితే భారత్ మాత్రం ప్రస్తుతం సాధిస్తున్న ప్రగతితో పౌష్టికాహార రంగంలో సహస్రాబ్ది లక్ష్యాన్ని సాధించాలంటే 2040 వరకూ ఆగాల్సిందేనని నిపుణులు చెబుతున్నారు. పౌష్టికాహార లోపాల వల్ల ఏర్పడే భౌతిక, ఆర్థిక, విజ్ఞానపరమైన నష్టం దేశ స్థూల దేశీయోత్పత్తిలో మూడుశాతంవరకూ ఉంటుందని అంచనా. పౌష్టికాహార లోపాలను సరిదిద్దడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తున్నాయి.సమీకృత బాలల అభివృద్ధి సేవల పథకం (ఐసిడిఎస్) మధ్యాహ్నభోజన పథకం, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ (ఎన్.ఆర్.హెచ్.ఎం), గర్భిణులు, బాలల ఆరోగ్య కార్యక్రమం మొదలైనవి. అలాగే రాష్ట్ర ప్రభుత్వాలు చౌక బియ్యం పథకంలాంటి కార్యక్రమాలను అమలుచేస్తున్నాయి. సమీకృత బాలల అభివృద్ధి సేవల పథకాన్ని1975లో ప్రారంభించారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశాలు ఆరేళ్లలోపు బాలల సమగ్ర అభివృద్ధిని సాధించడం,గర్భిణులు,పాలిచ్చే తల్లుల పౌష్టికాహారాన్ని,ఆరోగ్య విద్యను అందించడం, ఇది 33 ప్రాజెక్టులు, 4891 అంగన్‌వాడీ కేంద్రాలతో మొదలైంది. ఇప్పటివరకూ 7,076ప్రాజెక్టులను ఆమోదించారు.19లక్షల అంగన్‌వాడీ కేంద్రాలను తెరిచారు. ఈ పథకం కింద లబ్ధిపొందుతున్నవారి సంఖ్య 959.22లక్షలు. ప్రజల పౌష్టికాహార స్థాయిని పెంచేవిషయంలో వ్యవసాయ అభివృద్ధి కీలకమైంది. ఎందుకంటే ఇప్పటికీ భారత ఆర్థికవ్యవస్థలో వ్యవసాయ రంగం పాత్రే ప్రధానమైంది. దేశంలోని మొత్తం శ్రమశక్తిలో 52 నుంచి 58 శాతం వ్యవసాయ రంగంలోనే ఉన్నారు. దేశంలోని మొత్తం గ్రామీణ ఆదాయంలో 55శాతం ఈరంగం నుంచే వస్తోంది. గ్రామీణ మహిళా శ్రమశక్తిలో 80శాతం వ్యవసాయరంగంలోనే ఉంది. కేవలం కొన్ని ఆరోగ్య, పౌష్టికాహార కార్యక్రమాల ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించలేం. వ్యవస్థాగత మార్పులద్వారా వ్యక్తిగత, సమాజ, కుటుంబ స్థాయిల్లో పౌష్టికాహార స్థితిగతులను మెరుగుపరచవచ్చు. చైనా తదితర దేశాల అనుభవం నుంచి తెలుసుకోవాల్సింది ఇదే. ప్రజల పౌష్టికాహార భద్రతకు, వ్యవసాయ అభివృద్ధి వ్యూహాలకు మధ్య సమన్వయాన్ని సాధించాలి. పంటల రంగంతో పాటు పశుపోషణ, కోళ్ల పెంపకం లాంటిరంగాలపై దృష్టి కేంద్రీకరించాలి. ఆహార పంటల సాగుకు అవసరమైన ప్రోత్సాహకాలను ఇవ్వాలి. పోషక విలువలున్న పంటల సాగుకు ప్రోత్సాహకాలు, పెట్టుబడులను సమకూర్చాలి. ఆహార ద్రవ్యోల్బణం కూడా పౌష్టికాహార లోపాలకు కారణమవుతోంది. దేశంలోని 30శాతం కుటుంబాలు పెరుగుతున్న ధరలవల్ల ఆహార వినిమయాన్ని తగ్గించుకోవాల్సివచ్చింది. దేశంలోని 29 శాతం పిల్లలు రోజంతా ఆహారం లేకుండా ఉంటున్నారని 'సేవ్ దిచిల్డ్రన్ ఇంటర్నేషనల్ అనేస్వచ్ఛంద సంస్థ జరిపిన సర్వేలో వెల్లడైంది. ప్రజల ఆహార భద్రతను రక్షించడంలో ఆహార ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం కీలకం. పౌష్టికాహార లోపం కేవలం ఆరోగ్యపరమైన సమస్య మాత్రమే కాదు. వ్యక్తి కుటుంబం, సమాజంపై ఇది విస్తృత దుష్ప్రభావాన్ని చూపుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. ఈ లోపాలు ఆర్థికాభివృద్ధిని దెబ్బతీస్తాయి.పేదరికాన్ని పెంచుతాయి. పేదరికం, పౌష్టికాహార లోపాలు అనే విష వలయాలుగా మారతాయి. శారీరక శ్రమశక్తిని తగ్గిస్తాయి. సంపాదనా సామర్థ్యం దెబ్బతింటుంది. ఫలితంగా ఉత్పాదకత తగ్గిపోతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ విశ్లేషించింది. రోగనిరోధకశక్తిని తగ్గించి అంటురోగాల దుష్ప్రభావాన్ని తీవ్రతరం చేస్తాయి.విద్య, అభివృద్ధిపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. ప్రపంచవ్యాప్తంగా 17 శాతం రోగ భారానికి పౌష్టికాహార లోపాలు కారణమవుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది.వీటిలో ముఖ్యమైనవి.తల్లుల విద్యాస్థాయి, కుటుంబ ఆర్థికస్థితి, కుటుంబ, సమాజస్థాయిలో పారిశుధ్య సేవల అందుబాటు, పరిశుభ్రత కుటుంబంలో మహిళల స్థితి, తల్లిపాలు పట్టటడం లాంటివి.విద్యకు ఆరోగ్యానికి, పారిశుధ్య సేవల అందుబాటు, పరిశుభ్రత, తాగునీరు పోషక స్థితికి మధ్యనున్న సంబంధాలను విధాన నిర్ణేతలు సరిగా అవగాహన చేసుకుని విధానాలను రూపొందించాలి.సమీకృత బాలల అభివృద్ధి సేవలపథకాన్ని మరింత బలోపేతం చేసేందుకు దాన్నిపునర్ వ్యవస్థీకరించడం, పౌష్టికాహార లోపాలు తీవ్రంగాఉన్న 260జిల్లాల్లో వివిధరంగాల్లో చర్యలను ఏకీకృతంచేస్తూ కార్యక్రమాలను చేపట్టడం,పౌష్టికాహార లోపాలపై జాతీయస్థాయి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించడం, వ్యవసాయ అభివృద్ధి పరిశోధన,ప్రజాపంపిణీ వ్యవస్థ,మధ్యాహ్న భోజనపథకం,తాగునీరు,పారిశుధ్య కార్యక్రమం,ఆరోగ్యం,ఆహార భద్రత మొదలైన కార్యక్రమాలకు పౌష్టికాహారలక్ష్యాలను జోడించడం. ●

# పల్లెలపై నిర్లక్ష్యం వల్లే కరవు,కాటకాలు!

తిరుమలశెట్టి సాంబశివరావు

నేడు మన ప్రభుత్వనేతలు పట్టణీకరణ, పారిశ్రామికీకరణ మోజులో గ్రామాలను నిర్వీర్యం చేస్తూ, చిన్నతరహా నీటి ప్రాజెక్టులను సైతం సకాలంలో పూర్తి చేయకపోవడం, స్థానిక సంస్థల బకాయి నిధులు విడుదల చేయకపోవడం, ఉపాధిహామీ పని దినాలను తగ్గించడం, తాగునీరు, సాగునీరు, ఉపాధి వంటి కనీస అవసరాలు లభించక గ్రామీణ రైతులు, రైతు కూలీలు పట్టణాల బాట పట్టటం ఎక్కువైంది. నిత్యం వేల మంది తమ బతుకుతెరువు కోసం నగరాలు, పట్టణాలకు వలసలు పోతున్నారు.కన్నబిడ్డలను సైతం వృద్ధ తల్లిదండ్రులకు అప్పగించి కన్నతల్లి వంటి పుట్టి పెరిగిన ఊరు వదిలి వెళ్లడం బాధాకరమే. మరోవైపు అక్కడఉన్న పెద్దల,పిల్లల ఆలనా, పాలనా చూసేవారు లేక, వలస వెళ్లి వారికేమో సరైనఉపాధి, ఆవాసం లభించక ఆ కుటుంబాల వారు ఎన్నోబాధలు పడుతున్నారు. ఇక పట్టణాలు, నగరాలు, వలసల ప్రవాహంతో కిక్కిరిసి మురికివాడలు, జల,వాయు కాలుష్యాల వంటి ఎన్నో సమస్యలకు తోడు, నేడు కొత్తగా ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది. పోలీసు భద్రతలో తిరిగే మన మంత్రులకు ఈబాధలు తెలియకపోవచ్చు. నానాటికీ తగ్గిపోతున్న సిబ్బందితో కనీస పౌరసేవలు అందించలేక స్థానిక ప్రభుత్వ యంత్రాంగాలు సతమతమైపోతున్నాయి. గతంలో అమెరికా వంటి దేశాలు నగరాలపై ఒత్తిడి తగ్గడానికి గ్రామీణప్రాంతాల్లో నివసించాలనుకునే పౌరులకు ఎన్నో ప్రోత్సాహకాలు అందించాయి. తాజాగా జపాన్ ప్రభుత్వం కూడా వలసల బెడద తగ్గించడానికి గ్రామప్రాంతాల్లో నివసించగోరే పట్టణ పౌరులకు ఆరు లక్షల రూపాయలను ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించింది. మనదేశంలో కొందరు అధికార పెద్దలు, ప్రజాప్రతినిధులు కుటుంబ సేవే పరమావధిగా వందల ఎకరాల పేదల భూములను చౌకగా కొనుగోలు చేయడం, ప్రభుత్వ భూములను కూడా కబ్జాచేసి వెంచర్లు చేసి పట్టణీకరణను పెంచుతున్నారు. ప్రభుత్వాలు కూడా ఐటి,ఆటో వంటి అనుత్పాదక, వినిమయ రంగాలపై మోజుతో తిండిగింజల ఉత్పత్తికి కేంద్రాలైన గ్రామాలను, వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేస్తే ఆహారోత్పత్తుల కొరత ఏర్పడి ఈమధ్య అమెరికాలో బియ్యం కొనడానికి ప్రజలుమార్కె



ట్ల వద్ద క్యూల్లో ఎగబడినస్థితి కంటే ప్రమాదపరిస్థితి ఇక్కడ కూడా వస్తుంది. ఎందుకంటే నేడు మనదిఅధిక జనాభా, అధిక పేదలు కూడా ఉన్న దేశం. కార్లు, కంప్యూటర్లు, 5జీలు, 6జీలు మొబైల్ సౌకర్యాలు, కడుపు నింపవు.మన ప్రభుత్వాలుఅమెరికా బాటలో నడుస్తూ తక్కువ వడ్డీ రేట్లు, సులభ వాయిదాలు అని అవసరం లేకపోయినా వేలంవెర్రిగా కారు లోన్లు వంటి వాటితో విలాస, వినిమయ సంస్కృతిని పెంచుతున్నాయి. ఫలితంగా రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక అసమానతలు, సైబర్ నేరాల వంటివి కూడా విపరీతంగా పెరుగుతున్నాయి.కనుక ఇకనైనా మనకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐటి,ఆటో వంటి రంగాలపై మోజు తగ్గించుకొని గ్రామీణ ప్రాంతాలవైపు కూడా దృష్టిసారించి, మన గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా నివాసం ఉండాలని భావించే పట్టణ వాసులకు కొంత ఆర్థికసాయం చేయడం, వారికి చౌకగా,నిర్మాణ ఇబ్బందులు లేని ఫ్రీ ఫ్యాబ్రికేటెడ్ (రెడీమేడ్) ఇళ్లను అందుబాటులోకి తేవడం వంటి చర్యలు చేపట్టాలి. అట్టి గృహాలు ఇసుక, ఇనుము వంటి ప్రకృతి సంపద వినియోగం, ఖర్చులు కూడా గణనీయంగా తగ్గిస్తాయి.అక్కడే వుండి ఉపాధి లేక వలసబాట పడుతున్న నిరుపేద కుటుంబాలకు కూడా పొలం పనుల సీజన్ వచ్చేవరకు ప్రతినెలా కొంత ఆర్థికసహాయం,రేషన్‌బియ్యం, కందిపప్పు వంటి నిత్యావసరాలను ఉదారంగా అందించడం, పనికి ఆహార పథకం రోజులు పెంచి గ్రామీణ చెరువులు, కాలువల మరమ్మత్తులు చేయించడం, పాడిగేదెల కొనుగోళ్లకు నామమాత్రపు వడ్డీలకే రుణాలు ఇవ్వడంవంటి చర్యలతో పేద గ్రామీణులకు సాయం చేయాలి. బడా బాబులకు ఎన్నో ప్రయోజనాలను కల్పిస్తున్న మన ప్రభుత్వాలు సామాన్యులకు మేలు చేసే ఇటువంటి ఖర్చులకి వెనుకాడరాదు.అంతేగాక కేంద్రప్రభుత్వ నిధులను నేరుగా స్థానిక పంచాయతీలకే బదలీ చేయాలి. ఇక అన్ని మండల కేంద్రాల్లో సమగ్ర విద్య, వైద్యం, ప్రభుత్వ సిబ్బందికి నివాస భవనాల వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. అసంపూర్తిగా మిగిలిపోయిన హంద్రీనీవా,నగరి గాలేరు, వెలుగొండ, గత యేడాది వరకు కొట్టుకుపోయిన అన్నమయ్య వంటి చిన్నతరహా నీటిప్రాజెక్టులనైనా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి. అప్పుడే గ్రామాలు వలస ప్రవాహం తగ్గి, కళకళలాడుతాయి. నగరాలు, పట్టణాలు కిక్కిరిసిన జనంతో మురికి కూపాలుగా మారకుండా ఉంటాయి. త్వరలో మన ప్రజాప్రతినిధులు ఓట్ల వేటలో గ్రామాల బాటపడతారు. కనుక గ్రామీణులు, రైతులు అన్ని వర్గాల వారు తాత్కాలిక ప్రలోభాలకు లొంగక ఈ సమస్యలపై తమ గళం గట్టిగా వినిపించాలి. ●

# పామాయిల్ సాగును ప్రోత్సహించాలి



డాక్టర్ సంగని మల్లేశ్వర్

దేశ పురోభివృద్ధికి సేద్యం కీలకాధారం. జనాభాలో సగానికిపైగా వ్యవసాయం, దాని ఆధారిత వృత్తులోనే జీవిస్తున్నారు. ప్రపంచ దేశాల్లో వ్యవసాయం, అనుబంధ వ్యాపకాలను ఓ వృత్తిగా గాక, వ్యాపారంగా పరిగణిస్తారు. పంటలతోపాటు అందుకు అవసరమైన విత్తనాలు,రసాయనాలు, పరికరాలు,పంట శుద్ధి చేసి ఆహారంగా రూపుదిద్దడంలో పాలుపంచుకునే వ్యవస్థలన్నింటినీ వ్యాపార సరళిలోనే నిర్వహిస్తారు. అంతర్జాతీయంగా సేద్య ఉత్పత్తులు, ఆహారశుద్ధి వంటివి అనేక పరిశ్రమలకు ఆధారంగా భాసిల్లుతున్నాయి.సేద్యాన్ని వ్యాపార దృక్కోణంలో కాకుండా తరతరాల వృత్తిధర్మంగా పరిగణించడం భారత్‌లోనే జరుగుతుంది. దేశ ఆదాయంలో 18శాతానికి సేద్యమే ఆధారం. ఏడుదశాబ్దాల క్రితం 40కోట్ల ఎకరాల్లో 25కోట్ల వ్యవసాయ శ్రామికులతో ఉత్పత్తిచేసిన ఆహార ధాన్యాలు, అనుబంధ ఉత్పత్తులు 40 కోట్ల జనాభాకు సరిపోలేదు. అప్పట్లో విదేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుమతులకు అర్రులు చాచాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు అంటే భూమినుంచి 120 కోట్లకుపైగా జనాభాకు ఆహారం ఉత్పత్తి చేయడంతోపాటు వేల కోట్ల డాలర్ల విలువైన ఎగుమతులు చేయడం విశేషమే. వ్యవసాయసాంకేతికతతో వచ్చిన మార్పుల వల్లే ఇది సాధ్యమైంది. మూడు రెట్లు పెరిగిన జనాభాకు నాలుగు రెట్లు ఆహారధాన్యాలను భారత్ ఉత్పత్తి చేయగలిగింది. ఇది నిజమైన పురోగతి. అయినప్పటికీ అత్యధిక శాఖరులున్న మనదేశంలో అపరాలు, వంటనూనెల కొరతతో ఇప్పటికే వేలకోట్ల రూపాయల విలువ చేసే దిగుమతులు చేసుకుంటున్నాం. గడచిన అరవైఏళ్లలో వీటి ఉత్పాదకత, ఉత్పత్తులను దేశీయ అవసరాల మేరకు పెంచుకోవడంలో సఫలంకాలేకపోయాం. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాలతో దేశంలో వంటనూనెల కొరత నెలకొంది. భారతదేశం ఆహార నూనెల వినియోగంలో మూడింట రెండువంతుల దిగుమతికి యేటాసుమారు రూ.70వేల కోట్లుఖర్చుచేస్తున్నది. ఈ నూనెల దిగుమతిలో ప్రధానమైనది పామాయిల్. ఎందుకంటే ఇది ప్రపంచ మార్కెట్లో చౌకైనది. ప్రధానంగా ఇండోనేషియా, మలేషియానుంచి దిగుమతి అవుతున్నది. దేశంలో విస్తారమైనవిభిన్న భూ, వాతావరణ పరిస్థితులు పామాయిల్ తోటల పెంపకానికి చాలా అనుకూలంగా ఉన్నాయి. ప్రస్తుతం దేశంలో ఆయిల్‌పామ్ కేవలం 8.25 లక్షలఎకరాలు మాత్రమే సాగవుతుండగా,ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్,అండమాన్,అస్సాం,ఛత్తీస్‌గఢ్,కర్ణాటక,ఒడిశా, తమిళనాడు, ఇతర ఈశాన్య రాష్ట్రాల్లో 48.25 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు సంభావ్యతను గుర్తించారు. ఒకసారి పామాయిల్ సాగు చేస్తే ఆ నాటిన మొక్క 30ఏళ్ల వరకు నిరంతర ఉత్పత్తి ఇస్తుంది. ప్రధాన పంటగా పామాయిల్‌తోపాటు ఇతర అంతర పంటలు వేసే అవకాశం ఉన్నది. పామాయిల్ తోటలు ఇతర నూనెగింజల పంటల కంటే ఐదు నుంచి ఎనిమిది రెట్లు ఎక్కువ దిగుబడి ఇస్తాయి. ప్రపంచంలోని కూరగాయల నూనె డిమాండ్‌లో పామాయిల్ 35 శాతం ఉన్నది. సాధారణంగా వేరుశెనగ నూనె వంటి నూనె ధరకంటే సగం ధర పామాయిల్‌కు ఉంటుంది. ఇప్పుడు దేశంలో మొత్తం తినదగిన నూనె వినియోగంలో దాదాపు 25 మిలియన్ టన్నులలో పామాయిల్ 30శాతం వాటా కలిగిఉన్నది. ఇది బేకరీలు మొదలు గృహాల్లో వినియోగం వరకు అన్నిరకాల ఆహార పదార్థాల్లో ఉపయోగిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత జనాభా కలిగిన దేశంగా భారతదేశం ఇటీవలే చైనా దేశాన్ని మించిపోయింది. ఎంతటి నిరుపేద వారైనా వంటలో మంచినూనె వేయకుండా వండుకోరు అంటే అతిశయోక్తికాదు. దేశంలో 85 శాతం మంది సన్న,చిన్నకారు రైతుల చేతుల్లో అత్యంత తక్కువ విస్తీర్ణం కలిగిన కమతాల సాగుకు ఖర్చు తగ్గించేలా వ్యవసాయ యాంత్రీకరణ జరగాలి.అన్ని విధాలుగా ఆయిల్‌పామ్ సాగుకు అనువుగా ఉండటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు పోటీపడి సాగు చేసుకుంటున్నారు. దాదాపు 143కోట్ల జనాభాకు దగ్గరవుతున్న భారతదేశప్రజలకు రోజుకు ఎంతమంది నూనెకావాలి. అసలు ఒక కిలోమంచి నూనె తయారు చేయడానికి ఎంత వేరుశెనగ గింజలు కావాలి. పొద్దు తిరుగుడు గింజలు కావచ్చు. నువ్వులు కావచ్చు. పామాయిల్ కావచ్చు. ఒక కిలో నూనె తయారు చేయడానికి కనీసం మూడు నాలుగు కిలోల గింజలుకావాలి. వినియోగదారుడి అవసరాలను గుర్తించి వ్యవసాయం చేస్తే పెద్దఎత్తున లాభాలు గడించే అవకాశం దక్కుతుంది. వ్యవసాయాన్ని సాంప్రదాయ వృత్తిగానేతప్ప వ్యాపార దృక్పథంతో అర్థం చేసుకుంటేనే ఈసమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పామాయిల్ సాగును ప్రోత్సహిస్తుంది.కనీసం ఎకరానికి 10టన్నులు దిగుబడి అనుకున్నా సంవత్సరానికి 1,35,000లు లాభంవస్తుంది. 30సంవత్సరాలపాటు పెట్టుబడి లేకుండా ఎకరానికి రమారమి1,35,000 అంటే రైతుకు నిజంగా కల్పవృక్షమే.రైతు ఆదాయంరెట్టింపు కావాలంటే వ్యవసాయాన్ని వ్యాపారంవైపు బదలాయించాల్సిన అవసరం ఉంది.●

# జి-20 ఎఫెక్ట్.. 160 విమానాల రద్దు!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** ఢిల్లీ నుంచి రాకపోకలు సాగించే దాదాపు 160 దేశీయ విమాన సర్వీసులు రద్దు కానున్నాయని ఢిల్లీ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ ప్రతినిధి వెల్లడించారు. ఢిల్లీ నుంచి బయల్దేరే 80 విమానాలు, వచ్చే మరో 80 విమానాలు రానున్న మూడు రోజుల్లో రద్దయ్యే అవకాశం ఉందని చెప్పారు. జీ-20 సదస్సు కారణంగా రానున్న మూడు రోజుల్లో విధించిన ట్రాఫిక్ నిబంధనలతో ఈ పరిస్థితి తలెత్తిందని పేర్కొన్నారు. ఈ సదస్సు కోసం ఎయిర్ పోర్టుల్లో అన్ని రకాల పరికరాలు, పార్కింగ్ సౌకర్యాలను సిద్ధంగా ఉంచామని ఆ ప్రతినిధి వివరించారు. ఇప్పటి వరకు మా అంచనాల మేరకు మూడు రోజుల్లో రాకపోకలు సాగించే 160 దేశీయ విమానాలు రద్దవుతాయని భావిస్తున్నాం. సాధారణంగా ఎయిర్‌పోర్టు నిర్వహించే దేశీయ సర్వీసుల ఆపరేషన్లలో ఇవి 6 శాతానికి సమానం ఆంక్షల కార ణ ంగా అంతర్జాతీయ సర్వీసుల్లో ఎటువంటి ఇబ్బందులు లేవు. మేము ప్రయాణికుల అసౌకర్యాన్ని వీలైనంత తగ్గించేందుకు విమానయాన సంస్థలతో కలిసి పనిచేస్తున్నాం అని ఢిల్లీ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ ప్రతినిధి పేర్కొన్నారు. మరోవైపు విమానయాన సంస్థలు కూడా ప్రయాణికులకు అసౌకర్యాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టాయి. విస్తారా, ఎయిర్ ఇండియా సంస్థలు తాము ఎంపిక చేసిన, రీషెడ్యూల్ అయిన విమాన సర్వీసుల బుకింగ్స్‌ను వినియోగదారులు ఒకసారి మార్చుకొనేందుకు వీలుగా అదనపు ఛార్జీలను తొలగించాయి. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా ప్రకటించాయి. ఇక సెప్టెంబరు 8-11 మధ్యలో విమాన ప్రయాణాల సమయంలో సర్వీసుల స్టేటస్‌లను జాగ్రత్తగా చెక్ చేసుకోవాలని విస్తారా సూచించింది. ఎయిర్‌ఇండియా కూడా ప్రయాణాలను మార్చుకొన్న జాగ్రత్తగా చెక్ చేసుకోవాలని విస్తారా సూచించింది.

ఎయిర్ ఇండియా కూడా ప్రయాణాలను మార్చుకొన్న వినియోగదారులకు ఒకసారికి అదనపు ఛార్జీలను రద్దు చేసింది. మరోవైపు జీ-20 కారణంగా ఉన్న ట్రాఫిక్ నిబంధనలను దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులు తొందరగా బయల్దేరి విమానాశ్రయానికి చేరుకోవాలని స్పైస్‌జెట్ సూచించింది. చెక్-ఇన్ కౌంటర్లను ప్రయాణానికి గంట ముందే మూసివేస్తామని వెల్లడించింది.



# భారత్, సనాతన ధర్మంపై ఆచితూచి మాట్లాడండి

**మంత్రులతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ పేరిట రాష్ట్రపతి పంపిన ఆహ్వాన పత్రాలపై తాజాగా రాజకీయ దుమారం చెలరేగిన విషయం తెలిసిందే. అటు తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. ఈ రెండు అంశాలపై తాజాగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్పందించినట్లు తెలుస్తున్నది. ఈ విషయాలపై ఆచితూచి మాట్లాడాలని కేంద్రమంత్రులకు సూచించినట్లు సమాచారం. ఈ మేరకు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ భేటీలో భారత్ అంశాన్ని ప్రధాని ప్రస్తావించినట్లు తెలుస్తోంది. భారత్ అంశంపై అతిగా స్పందించవద్దని కేంద్రమంత్రులను ఆయన సూచించినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. కేవలం సంబంధిత వ్యక్తులు మాత్రమే దీనిపై మాట్లాడాలని మోడీ స్పష్టం చేసినట్లు తెలిపారు. రాష్ట్రపతి ఆహ్వాన పత్రికలతోపాటు జి20 విదేశీ అతిథులకు పంపిణీ చేస్తున్న పుస్తకాల్లో కేంద్ర ప్రభుత్వం ఇండియాకు బదులు భారత్ అని ముద్రించింది. దీంతో ఆంగ్లంలోనూ దేశం పేరు ఇక భారత్ మాత్రమే ఉండేలా మార్పులు తీసుకురానున్నట్లు ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపైనా ప్రధాని పరోక్షంగా స్పందించినట్లు తెలుస్తోంది. ఆ వ్యాఖ్యలను సమర్థంగా తిప్పికొట్టాలని కేంద్రమంత్రులకు ఆయన సూచించినట్లు సమాచారం. చరిత్రలోతుల్లోకి తొంగిచూడొద్దు. కానీ రాజ్యాంగం ప్రకారం వాస్తవాలకు కట్టుబడి ఉండండి. సమకాలీన పరిస్థితుల గురించి మాట్లాడండి. వివాదాస్పద వ్యాఖ్యలకు సమర్థమైన స్పందన అవసరం అని మోడీ సూచించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. గతవారం తమిళనాడులోని ఓ కార్యక్రమంలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి అంటూ వ్యాఖ్యానించారు. ఇది కాస్త తీవ్ర దుమారం రేపింది. ఆయన వ్యాఖ్యలపై బిజెపి నేతలు, హిందూ సంఘాల ప్రతినిధులు తీవ్రంగా విరుచుకుపడ్డారు. అటు విపక్ష పార్టీల కూటమి ఇండియాలోని కొందరు నేతలు కూడా ఉదయనిధి వ్యాఖ్యలను తప్పుబట్టారు. ఆయన వ్యాఖ్యలు మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయంటూ ఉదయనిధిపై తమిళనాడు, యూపిలో కేసులు కూడా నమోదయ్యాయి.

# తన సాయుధ రైలులోనే కిమ్ ప్రయాణం

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీకి కిమ్ పర్యటన



**సియోల్, సెప్టెంబరు 6:** ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్న తనకు సొంతంగా ఏర్పాటుచేసుకున్న ఆయుధ సంపత్తి ఉన్న రైలులోనే రష్యాకుప్రయాణంచేయనున్నారు. ఈవారంలోనే 20 గంటలపాటుప్రయాణించిర రష్యాకు వెళతారని దక్షిణకొరియా, అమెరికా నిఘా సంస్థలు వెల్లడించాయి. అంతేకాకుండా ఉక్రెయిన్ యుద్ధం కారణంగా రష్యా వద్ద ఆయుధ నిల్వలు అడుగంటుతుండటంతో రష్యాతో ఆయుధ డీల్‌కోసం కూడా పుతిన్ చర్చలుజరుపుతారని తెలుస్తోంది. కరోనా మహమ్మారి తర్వాత కిమ్ మొట్టమొదటిసారి రష్యా పర్యటనకు ఈనెలలో వెళుతున్నారు. క్రెమ్లిన్‌లో అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌తో సమగ్ర చర్చలు అనంతరం రష్యాకు ఆయుధ సరఫరాపైనా చర్చిస్తారని సమాచారం. ఇద్దరు నాయకులు రష్యా తూర్పునగరం వ్లాదివోస్టోక్‌లో భేటీ అవుతారని అంచనా. 2019లో కూడా ఈనగరంలోనే ఇద్దరునేతలు సమావేశం అయ్యారు. ఆసమయంలోనే కిమ్ తన ఆకుపచ్చ పసుపురంగు రైలును తీసుకునివెళ్లారు. పుతిన్ కూడా ఈ నగరానికి వార్షిక తూర్పు ఆర్థిక వేదిక సమావేశంకోసం రానున్నారు. ఆదివారంనుంచి బుధవారం వరకూ ఇక్కడే ఉంటారని అంచనా. ఇద్దరునాయకులుకూడా అమెరికాపట్ల వ్యతిరేకతతోనే ఉన్నందున అమెరికా చర్యలు, కార్యాచరణపై కూడా చర్చిస్తారని అంచనా. రైలు మార్గంలో కిమ్ 20 గంటలపాటు ప్రయాణించనున్నారు. అత్యంత విలాసవంతంగా ఉన్న రైలులో ప్రయాణించడమే ఆయనకు భద్రతాపరంగా మంచిదన్న వ్యూహంతో ఉంటారు. ఆయన తండి కిమ్‌జాంగ్‌ఇల్ కూడా ఇదే రైలులో ఒక డజనుకుపైగా పర్యటనలు చేసారు. 17 ఏళ్లపాలనకాలంలో చైనాకు సైతం ఈరైలులోనే వెళ్లారు. 2011లో రైలు పర్యటనలో ఉండగానే గుండెపోటుతో కిమ్‌జాంగ్ ఇల్ మరణించారని ఏజెన్సీలు వెల్లడిస్తుంటాయి. మాస్కోకు మూడు వారాలపాటు పర్యటన సందర్భంగా ఆయనతో వచ్చిన రష్యా అధికారి ఒకరు మాట్లాడుతూ తన రైలులో ఖరీదైన ఫ్రెంచ్‌వైన్, పంది మాసాంతోకూడిన వంటకాలు మెండుగా ఉన్నాయని చెప్పారు. ఈ రైలులోనే కిమ్ ఆయన వారసులుపర్యటించడానికి అసలుకారణం భద్రతపరంగానేనని తెలుస్తోంది. కిమ్ పర్యటనలోమూడురైళ్లు పాల్గొంటాయి. ముందుగా వెళ్లేరైలు ముందు రైలు మార్గం అధ్యయనంచేస్తుంది. తర్వాత అధినేత ఉన్న రైలు వెళుతుంది. ఆ వెనువెంటనే మూడో రైలు కూడా ఉంటుంది. మరెవ్వరూ ఆమార్గంలో వెళ్లకుండా ఈపర్యటన జరుగుతుంది. ఫ్లాట్‌స్క్రీన్ టివిలు ఏర్పాటుచేసారు. రైలునుంచే అధినేత తమ అధికారులకు ఆదేశాలు ఇచ్చే వీలుంటుంది. పుతిన్‌తోను, గతంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తోను, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌తోజరిగిన భేటీల్లోకూడా కిమ్ ఇదే రైలులో వెళ్లారు. 2018లో ఆగ్నేయ చైనానగరం దాలియన్‌కు 2018లో జిన్‌పింగ్‌ఙు కలిసేందుకువెళ్లారు. 1986లో కిమ్‌ఇల్‌సంగ్ రష్యాకు రైలుప్రయాణం తర్వా తమొదటిసారిగా కిమ్‌జాంగ్ ఉన్‌ప ర్యటించారు. కిమ్‌కు ఉన్న అధికార విమానానిన రీమోడల్ చేసారు. సోవియట్ తయారీ ఐఎల్ 62 విమానం వాడుతుంటారు. ఉత్తరకొరియా ఈ విమానానికి ఛామ్మేవన్ అని పిలుపస్తారు. ఈ విమానంలో 200 మందివరకూ ప్రయాణించేవీలుంది. ఒకేసారి 9200 కిలోమీటర్లప్రయాణిస్తుంది. పుతిన్‌కూడా ఉక్రెయిన్‌పై దండయాత్రచేస్తున్నప్పటినుంచి ప్రత్యే సాయుధ రైలులోనే ప్రయాణాలుచేస్తున్నట్లు సమాచారం. కిమ్ గతంలో చైనాకు నాలుగుపర్యాయాలు వెళ్లారు.

జిన్‌పింగ్‌నే కలిసారు. రెండురైలులోను, రెండుసార్లు ఆయన సొంత జెట్‌విమానంలోను వెళ్లారు. 2018 జూన్‌లో ఒక చైనా విమానాన్ని కొనుగోలుచేసారు. సింగపూర్‌లో ట్రంప్‌ను కలుసుకునేందుకు ఇదే విమానంలో వెళ్లారని అంచనా. అయితే ఆవిమానం తనకు రక్షణపరంగా మంచిది కాదని భావించిన కిమ్ హనోయిలో ట్రంప్‌తోసమావేశం జరిగినపుడు తన సొంత రైలులోనే వెళ్లారు.

రెండున్నరరోజులు ప్రయాణంచేసి హనోయికి వెళ్లారు. 2020లో కొవిడ్‌మహమ్మారి కారణంగా తన సరిహద్దులను మూసివేసిన కిమ్ ఆ తర్వాత విదేశీ నేత ఎవరినీ కలవలేదు. కిమ్ రెండోసారి రష్యాపర్యటన, చైనాతో సత్సంబంధాలు వంటివి దౌత్యపరంగా ముందుకువెళ్లడమేనని పలువురు మేధావులు పేర్కొంటున్నారు.


# ఎడిటర్స్ గిల్డ్ చీఫ్, జర్నలిస్టులకు సుప్రీం రక్షణ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** ఎడిటర్స్ గిల్డ్ అధ్యక్షుడు మరో ముగ్గురు సీనియర్ జర్నలిస్టులపై మణిపూర్ పోలీసులు జారీచేసిన అరెస్టు వారంట్‌పై సుప్రీంకోర్టు అత్యవసర విచారణజరిపి తాత్కాలిక బెయిల్‌మంజూరుచేసింది. మణిపూర్‌పోలీసులు ఈనలుగురిని అరెస్టుచేసేందుకు చూపిస్తున్న ఆధారాలు పక్షపాత ధోరణితో ఉన్నాయని స్థానిక మీడియాలో ఈ తెగలమధ్య జరుగుతున్న ఘర్షణలు కూడా పక్షపాతంతో వస్తున్నాయని అందువల్లనేఈ నలుగురిని అరెస్టుచేయక తప్పదని నిర్ణయించిన మణిపూర్ పోలీసులకు సుప్రీం షాక్ ఇచ్చింది. చీఫ్‌జస్టిస్ డివైచంద్రచూడ్ ఈకేసును ఈనెల 11వ తేదీకి వాయిదావేసి ఆరోజున సమగ్ర విచారణచేస్తామని అన్నారు. అంతేకాకుండా మణిపూర్‌పోలీసులు ఎలాంటి ముందస్తు అరెస్టుచర్యలు తీసుకోరాదని ఆదేశాలు జారీచేసారు. సుప్రీంకోర్టు ఈనలుగురు పాత్రికేయులకు ముందు రక్షణ కల్పించింది. మణిపూర్‌లోజరిగిన హింసాకాండపై ఈ నలుగురు జర్నలిస్టులు నిజనిర్ధారణ నివేదిక కింద స్థానిక జర్నలిస్టుల పక్షపాత నివేదికలపై ఆధారపడి ఇచ్చారని మణిపూర్ పోలీసులు వాదిస్తున్నారు. దీనితో వారిని అరెస్టుచేసేందుకు మణిపూర్‌పోలీసులు వారంట్ జారీ చేయడంతో సుప్రీంను ఆశ్రయించారు. బుధవారం అత్యవసర విచారణకు వచ్చిన ఈ పిటిషన్‌పై చీఫ్‌జస్టిస్ వెంటనే స్పందించారు. మణిపూర్‌లో గిల్డ్ సభ్యులపై రెండు ఎఫ్ఐఆర్‌లను నమోదుచేసారు. రాష్ట్రంలో ఈ జర్నలిస్టులు నాలుగురోజులపాటు పర్యటించి ఈనెల 2వ తేదీ నివేదిక ఇచ్చారు. మణిపూర్ స్థానిక జర్నలిస్టులు పక్షపాతంతో వార్తలు ఇస్తున్నారన్న ఫిర్యాదులపై వారు విచారణచేసారు. మణిపూర్ ప్రభుత్వ పతిష్టకు భంగం కలిగించారని కూడా వీరిపై అభియోగాలునమోదుచేసారు. ఈనివేదికలు గిల్డ్ శనివారం ప్రచురించింది. కొన్ని మీడియా ఔట్‌లెట్లు ఏకపక్షంగా వార్తలు ప్రచురించాయని, ఘర్షణల సమయంలో రాష్ట్ర నాయకత్వం అంటే ప్రభుత్వం పక్షపాతంతో వ్యవహరించిందన్నారు.

# విక్రమ్ ల్యాండర్‌ను క్లిక్‌మనిపించిన నాసా ఉపగ్రహం

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్‌ను నాసా ఫొటో తీసింది. గత నెల 23న చంద్రయాన్-3 జాబిల్లి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ జరిగిన తర్వాత కూడా దాని గురించిన సమాచారం ప్రపంచానికి ఎప్పటికప్పుడు తెలుస్తూనే ఉంది. విక్రమ్ ల్యాండర్ చంద్రునిపై దిగడం, దాని నుంచి బుల్లి ప్రజ్ఞాన్ రోవర్ బయటకు రావడం, అది చేసిన విలువైన పరిశోధనలు.. ఇవన్నీ భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు ఎంతో కీర్తిప్రతిష్టలు తెచ్చిపెట్టాయి. ప్రపంచంలోని అగ్రదేశాలు సైతం చంద్రయాన్-3పై దృష్టి పెట్టాయన్న దానికి నిదర్శనంగా అమెరికాకు చెందిన నేషనల్ ఏరోనాటిక్స్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) చంద్రయాన్-3 ల్యాండర్ చిత్రాన్ని ఎక్స్ (ట్విట్టర్)లో పంచుకుంది. జాబిల్లిపై చంద్రయాన్-3 దిగిన తర్వాత నాలుగు రోజుల అనంతరం నాసా ఈ చిత్రాన్ని తీసినట్లు సామాజిక మాధ్యమాలలో షేర్ చేసింది. నాసాకు చెందిన ఎల్ఆర్ఓ (లూనార్ రికానజన్ ఆర్బిటర్) స్పేస్ క్రాఫ్ట్ ఈ ఫొటో తీసింది. చంద్రుడి దక్షిణ ధ్రువానికి ఒక చివరన 600 కిలోమీటర్ల దూరంలో చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ అయినట్లు నాసా వెల్లడించింది. ఆగస్టు 27న ఎల్ఆర్ఓ ఈ ఫొటోను తీసింది. జాబిల్లి ఉపరితలంపై ల్యాండర్ దిగుతున్నప్పుడు కలిగిన రాపిడి వల్ల ఒక తెల్లని వలయం ఏర్పడినట్లు ఈ ఫొటోలను బట్టి తెలుస్తోంది. ఇదిలావుంటే చంద్రుడి ఉపరితలం త్రీడీ అనాగ్లిఫ్ చిత్రాన్ని మంగళవారం ఇస్రో విడుదల చేసింది. ఈ చిత్రంలో విక్రమ్ ల్యాండర్ ప్రస్తుతం ఉన్న ప్రాంతంలో అంటే శివశక్తి ప్రాంతంలో చంద్రుడి ఉపరితలం ఎలా ఉందో స్పష్టంగా కనిపిస్తుంది. ప్రజ్ఞాన్ రోవర్‌కు అమర్చిన నావిగేషన్ కెమెరాలతో ఈ ఫొటోలను తీసి అనంతరం ఒక ప్రత్యేక పద్ధతిలో క్రోడీకరించి ఇస్రో ఎక్స్ (ట్విటర్) వేదికగా విడుదల చేసింది. స్టీరియో లేదా మల్టీ వ్యూ ఇమేజ్‌లను ఒకచోట చేర్చి అవి మూడు కోణాలలో కనిపించేలా చేయడమే ఈ అనాగ్లిఫ్. ప్రస్తుతం నిద్రావస్థలో ఉన్న మన ల్యాండర్, రోవర్ సెప్టెంబర్ 22న ఆ ప్రాంతంలో సూర్య కాంతి వెలువడితే తిరిగి మేల్కొనే అవకాశం ఉందని ఇస్రో భావిస్తోంది. ఈ అద్భుతం కోసం కూడా ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తలు ఎదురు చూస్తున్నారు. చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ జరిగి రెండు వారాలు కావస్తున్నప్పటికీ దేశంలో ఆ ప్రభావం ఇంకా కనిపిస్తూనే ఉంది. ఎక్కడికక్కడ చంద్రయాన్ పేరుతో కార్యక్రమాలు, కళాశాలల్లో ఉపన్యాసాలు జరుగుతున్నాయి. ఇదిలావుంటే శ్రీకృష్ణ జన్మాష్టమికి కూడా చంద్రయాన్-3 స్పెషల్ అట్రా క్షన్‌గా మారింది. ఉత్తరప్రదేశ్‌లోని కృష్ణ జన్మస్థానం మధురలో జరుగుతున్న వేడుకలను ఇస్రో శాస్త్రవేత్తలకు అంకితం చేస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ ప్రకటించింది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌కు మరింత విలువనిస్తూ మెరుగులు దిద్దిన భగవంతుడి నివాసానికి సోమ నాథ్ పుష్పబంగళా అని నామకరణం చేశారు. జన్మాష్టమి వేళ ఆలయంలోని కృష్ణుడి విగ్రహా నికి ప్రత్యేక వేషధారణ ఉంటుందని, దీనికి ప్రజ్ఞాన్ ప్రభాస్‌గా పేరుపెట్టామని చెప్పారు. గురువారం జరిగే కృష్ణాష్టమి వేడుకల్లో ఈ చంద్రయాన్-3 ప్రత్యేకత కూడా ఒకటి.



# నేతాజీ మనుమడు బిజెపికి రాజీనామా



**కోల్‌కత్తా, సెప్టెంబరు 6:** స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ మనవడు బెంగాల్ బిజెపి మాజీ ఉపాధ్యక్షుడు చంద్రకుమార్‌బోస్ ఆ ఆపార్టీని వీడారు. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు బుధవారం ప్రకటించారు. నేతాజీ దార్శని కతను ప్రచారం చేస్తామన్న హామీని కాషాయ పార్టీ నిలబెట్టు కోలేదని అందుకే ఆ పార్టీ నుంచి నిష్క్రమిస్తున్నట్లు బోస్ వెల్లడించారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాకు తన రాజీనామా లేఖను పంపించారు. బిజెపి వేదికగా నేతాజీ సోదరులు సుభాష్, శరత్‌చంద్రబోస్ సిద్ధాంతాలను నేటి తరానికి అందచేయాలని తాను భావించానని, ఇందుకు గతంలో పార్టీ హైకమాండ్‌కూడా హామీ ఇచ్చిందని, అయితే ఈ లక్ష్యాలను చేరుకోవడంలో జాతీయ, రాష్ట్రస్థాయిలో పార్టీ నుంచి నాకు సహకారం లభించడం లేదన్నారు. నా ప్రతిపాదనలను పట్టించుకోడంలేదని ఆయన తన రాజీనామాలేఖలో పేర్కొన్నారు. ఈలేఖపై బెంగాల్ రాష్ట్ర బిజెపి ప్రతినిధి శామిక్ భట్టాచార్య స్పందించారు. చాలాకాలంగా ఆయన పార్టీతో టచ్‌లో లేరని తెలిపారు. చంద్రకుమార్‌బోస్ 2016లో బిజెపిలో చేరారు. ఆ ఏడాదిజరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ టికెట్‌పై పోటీచేసి ఓటమి పాలయ్యారు. తర్వాత 2019 లోక్‌సభ ఎన్నికల్లోను పోటీచేసి ఓడిపోయారు. పార్టీలో చేరిన తర్వాత ఆయనను బెంగాల్ బిజెపి ఉపాధ్యక్షుడిగా నియమించారు. అయితే 2020లో పార్టీ పునర్వ్యవస్థీ కరణలో భాగంగా చంద్రకుమారను ఆ పదవినుంచి తప్పించారు. కాగా బోస్ గతంలో పలుమార్లు సొంతపార్టీని వ్యతిరేకిస్తూ వార్తల్లో నిలిచారు. పౌరసత్వ సవరణ చట్టం సిఎఎపై పార్టీ విధానానికి వ్యతిరేకంగా 2019లో బహిరంగంగానే తన నిరసన తెలిపారు. ప్రజాస్వామ్యదేశంలో ఏ చట్టాన్నీ ప్రజలపై బలవంతంగా రుద్దకూడదని అన్నారు. చట్టసభల్లో ఆధిక్యం ఉన్నంత మాత్రాన భయపెట్టే రాజకీయాలు అవలంభించవద్దని ఆయన హితవుపలికారు.

# ప్రత్యేక సమావేశాల్లో ఈ 'తొమ్మిది' ఉండాలి: ప్రధానికి సోనియా లేఖ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** ఎలాంటి ఎజెండాను ప్రకటించకుండా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయడంపై ప్రతిపక్షాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. ఈ విషయమై తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ, ప్రధానమంత్రి నరేంద్రమోడీకి లేఖ రాశారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల ఎజెండా ఏంటో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ ఎజెండాలో 9 అంశాలను చేర్చాలని ఆమె లేఖలో పేర్కొన్నారు.' ఇతర రాజకీయ పార్టీలను సంప్రదించకుండానే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల తేదీలను ప్రకటించారు. ఈ సమావేశాల ఎజెండా ఏంటో మాకెవరికీ కనీస అవగాహన లేదు. మొత్తం ఐదు రోజుల పాటూ ప్రభుత్వ ఎజెండాకే కేటాయించినట్లు మాకు తెలిసింది. అయితే వచ్చే సమావేశాల్లో కొన్ని అంశాలను చర్చకు తీసుకురావాలని మేం కోరుతున్నాం' అని సోనియా గాంధీ తన లేఖలో పేర్కొన్నారు. అదానీ అక్రమాలు, మణిపూర్ అల్లర్లు, రైతు సమస్యలు, కనీస మద్దతు ధర విషయంలో ఇచ్చిన హామీ, కులాల వారీగా జనగణన, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రోజురోజుకీ దిగజారుతున్న సంబంధాలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి ప్రజలను ఆదుకోవడం, హర్యానా సహా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో చెలరేగుతున్న మత ఘర్షణలు, సరిహద్దుల్లో కొనసాగుతున్న చైనా ఆక్రమణలపై చర్చ చేపట్టాలని ప్రధాని మోడీ కోరారు. ఇదిలా ఉండగా, పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు ఇండియా కూటమిలోని పలు భాగస్వామ్య పక్షల నేతలు మంగళవారం భేటీ అయిన విషయం విదితమే. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో కాంగ్రెస్, డిఎంకె, ఎన్సీపీ, సిపిఎం, సిపిఐ, ఆప్, టిఎంసి, ఆర్జేడీ, ఎస్పీ, జెఎంఎం తదితర పార్టీల నేతలు పాల్గొన్నారు.' మోడీ చాలీసా కోసం మేము పార్లమెంటుకు వెళ్లం. సమావేశాల్లో ప్రజల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం' అని భేటీ అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తెలిపారు.

# ఇది సరికొత్త భారత్, మోడీ సరికొత్త ప్రధాని

## జి20 సదస్సు వేళ జైశంకర్ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** ఇది సరికొత్త భారత్ అని, ప్రధాని మోడీ నేతృత్వంలో సరికొత్త పాలన అందుతోందని కేంద్రమంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ ప్రాధాన్యం పెరగడం వెనుక ఘనత మోడీకి దక్కుతుందని అన్నారు. ఓ వార్తసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలపై స్పందించారు. ఈ సరికొత్త ప్రపంచంలో భారత్ సరికొత్త దిశగా పయనిస్తోంది.

మోడీ నేతృత్వంలో ప్రభుత్వం భిన్నంగా పాలన సాగిస్తోంది. అందుకే మీరు గతంలో చూడని అంశాలు కనిపిస్తున్నాయి అని జైశంకర్ అన్నారు. మారుతున్న ప్రపంచానికి తగ్గట్లుగా, అలాగే క్లిష్టమైన పరిస్థితులు నెలకొన్న సమయంలో భారత్ సరికొత్త బాధ్యతలు నిర్వహిస్తోందన్నారు. ఈ వారంలో భారత్ జి20 సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్న నేపథ్యంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే అమెరికా అధ్యక్షుడు హాజరుతో జి20 సదస్సు ఉద్దేశం మరుగునపడుతుందా? అనే అనుమానం వ్యక్తం కాగా మంత్రి స్పందించారు. ఇదిభారతదేశం. ఈ ప్రపంచంతో ఎలా వ్యవహరించాలో మనకు తెలుసు. నన్ను నమ్మండి అంతా సక్రమంగానే ఉంటుంది. గత పదేళ్లలో ఆ విషయాన్ని నిరూపించాం అని అన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఈ సదస్సుకు గైర్హాజరు కావడంపై స్పందిస్తూ, అందులో ఆశ్చర్యం ఏమీ లేదన్నారు. ఇది సదస్సు లక్ష్యాలపై ఎలాంటి ప్రభావం చూపదన్నారు.

మరోపక్క కేంద్రం తన అధికారిక పత్రాల్లో ఇండియా స్థానంలో భారత్ అని పేర్కొనడంపై రాజకీయంగా వివాదం జరుగుతోంది. దీనిపై మంత్రి స్పందించారు.

ఇండియా అంటే భారత్ అని రాజ్యాంగంలో ఉంది. ప్రతి ఒక్కరు దానిని చదవాలని కోరుతున్నాను అని అన్నారు.




# కర్ఫ్యూ అమలులో ఉన్నా ఆగని హింసాకాండ

## బారికేడ్లు దాటేందుకు ఆందోళనకారుల విఫల యత్నం

**ఇంఫాల్, సెప్టెంబరు 6:** కర్ఫ్యూ ఉన్నప్పటికీ మణిపూర్‌లో హింసాత్మక సంఘటనలు ఎక్కడా ఆగడంలేదు. కర్ఫ్యూ అమలులో ఉన్నా ఆందోళనకారులు ఆంక్షలను అధిగమించి ముందుకు దూసుకువస్తుండటంతో రక్షణదళాలు భాష్పవాయుగోళాలు ప్రయోగించారు. బారికేడ్లు దాటుకుని రాకుండా ఈ చర్యలు చేపట్టారు. కుకీ మెజార్టీ అయిన చురాచాంద్‌పూర్, మైయిటీ మెజార్టీ ఉన్న బిష్ణుపూర్‌జిల్లాల్లో ఈహింస ఎక్కువ సాగుతోంది. భారీ సంఖ్యలో నిరసనకారులు బారికేడ్లను దాటుకుని వచ్చేం దుకున రపయత్నించడంతో ముందు రబ్బరు బుల్లెట్లుప్రయోగించారు. మైటీ గ్రూపులకు చెందిన కోకోమి పిలుపునివ్వడంతో భారీ ఎత్తున కర్ఫ్యూనుసైతం ఉల్లంఘించేందుకు ఆందోళన కారులు వెనుకాడలేదు. చిన్‌కుకి మెజార్టీ ఉన్న చురాచాంద్‌పూర్‌వైపు ఈ ర్యాలీ నడుస్తుందని కోకోమి వెల్లడించింది. మైయిటీ మెజార్టీ ఉన్న బిష్ణుపూర్‌జిల్లాకు 35 కిలోమీటర్ల దూరంలోనే చురాచాంద్‌పూర్ ఉంది. ఇక్కడ కకుకీలే మెజార్టీ జనాభా. ఈ రెండుజిల్లాలకు మధ్యలో బారికేడ్లను ఏర్పాటుచేసారు. అంతేకాకుండా సెక్యూరిటీ సిబ్బంది ఈ ప్రాంతాన్ని తాత్కాలిక బఫర్‌జోన్‌గా పిలుస్తారు. బారికేడ్లవల్ల తోర్బంగ్‌లోని తమ ఇళ్లకువెళ్లలేకపోతున్నామని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేసారు. ఫౌగక్‌చావో ఇకాయ్ వద్ద ఈ బారికేడ్లు ఏర్పాటుచేసారు.

# 'వన్ ఎలక్షన్' కమిటీ చైర్మన్‌తో అమిత్‌షా భేటీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన కేంద్ర కమిటీ వివిధ రంగా లనిపుణుల అభిప్రాయాలను సేకరిస్తోంది. ఇప్పటికే న్యాయశాఖ కార్యదర్శి కమిటీకి తన నివేదికను అందించారు. అలాగే లాకమిషన్ నివేదికను కూడా పంపించారు. ఇపుడు సంబంధిత మంత్రులు తమతమ అభిప్రాయాలను, వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌కు సంబంధించినబిల్లు వివరాలను చర్చించనున్నారు. ఇందులోభాగంగానే కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, అర్జున్‌రామ్ మేఘవాల్‌లు మాజీ రాష్ట్రపతితో భేటీ అయ్యారు. బుఏధవారంమధ్యాహ్నం వీరు కోవింద్‌ను కలిసి చర్చలుపరిపారు. కమిటీలో అమిత్‌షా సభ్యులుగా ఉన్న సంగతి తెలిసిందే.న్యాయశాఖమంత్రి మాత్రం ప్రత్యేకఆహ్వానితునిగా ఉన్నారు. లోక్‌సభ, శాసనసభ, పట్టణ స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికలు ఏకకాలంలో నిర్వహణపై సన్నాహాలకు జమిలి ఎన్నికల కమిటీ ఛైర్మన్‌గా ఉన్న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్‌తో న్యాయశాఖ ఉన్నతాధికారులు ఈ ఆదివారం భేటీ అయ్యారు.ఎనిమిది మందితో కమిటీని కేంద్రం ఏర్పాటుచేసిన నేపథ్యంలో అంజెండాతో ఎలా ముందుకెళ్లాలనే అంశంపై న్యాయశాఖ కార్యదర్శి నితిన్‌చంద్ర, శాసనవ్యవహారాల కార్యరదర్శి రీటా వశిష్ట తదితరులు చర్చించారు. ఈ క్రమంలోనే కేంద్ర హోంశాఖ, న్యాయశాఖమంత్రులు మాజీరాష్ట్రపతితో భేటీ అయ్యారు. మరోవైపు జమిలి ఎన్నికలపై కేంద్రం హటాత్తుగా ఈ నిర్ణయం ఎందుకు తీసుకుందనేప్రశ్నలకు న్యాయశాఖ అధికారులు బదులిస్తూ లోక్‌సభ శాసనసభలకు 1951-52నుంచి 1967 వరకూ ఏకకాలంలో ఎన్నికలు జరిగాయనివివరించారు. ఆ తర్వాత ఆ సాంప్రదాయం కనుమరుగయి ఏటా ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. దీనివల్లప్రభుత్వానికి భారీ వ్యయం అవుతున్నదని భద్రతా బలగాలను సుదీర్ఘకాలంపాటు ఎన్నికలకోసమే వినియోగించాల్సి వస్తోందని వివరించారు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా దేశంలో ఒకే సారి ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాల్సిన అవసర ఉందని కేంద్రం తీర్మానించింది. అందుకే పూర్తి విశ్లేషణచేసి సాధ్యాసాధ్యాలపై ఓ నివేదిక అందించేందుకే కేంద్రం కమిటీని ఏర్పాటుచేసినట్లు న్యాయశాఖ అధికారులు తెలిపారు.

# ప్రధాని భద్రత బృందం ఎస్పీజీ చీఫ్ కన్నుమూత



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** ప్రధాని నరేంద్ర మోడీ భద్రతను పర్యవేక్షించే స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ఎస్పీజీ) డైరెక్టర్ అరుణ్ కుమార్ సిన్హా కన్నుమూశారు. 61 యేళ్ల సిన్హా గత కొన్ని నెలలుగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఇటీవల ఆయన ఆరోగ్యం క్షీణించడంతో గురు గావ్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం ఆయన తుదిశ్వాస విడిచినట్లు సీనియర్ అధికారులు వెల్లడించారు. కేరళ కేడర్ నుంచి 1987 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన సిన్హా, 2016లో ఎస్పీజీ చీఫ్ బాధ్యతలు చేపట్టారు. ఇటీవలే ఆయన పదవీకాలాన్ని మరో యేడాది పాటు పొడిగించారు. గతంలో ఆయన కేరళ పోలీస్ విభాగలో పలు కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తిరువ నంతపురంలో డిసిపి కమిషనర్, రేంజ్ ఐజి, ఇంటెలిజెన్స్ ఐజి, అడ్మినిస్ట్రేషన్ ఐజీగా పనిచేశారు. 1984లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ హత్య నేపథ్యంలో ప్రధానులు, వారి కుటుంబాల భద్రత ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని నాటి ప్రభుత్వం నిర్ణయించింది.

# జిల్లా ఉత్తమ వ్యాయామం ఉపాధ్యాయుడుగా "నాగరాజు'

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):**




తూర్పుగోదావరి జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు ఎస్.నాగరాజు ను వరించింది. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ మాధవి లత , రాష్ట్ర హెూమ్ మంత్రి తానేటి వనిత చేతుల మీదుగా టీచర్స్ డే సందర్భంగా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు.సుమారు 27 సంవత్సరాల వ్యాయామ ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో విద్యార్థులను అంతర్జాతీయ,జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే కాకుండా, పలువురు విద్యార్థులు ఎస్ఐ, కానిస్టేబుల్,ఎపిఎస్.పి కానిస్టేబుల్స్, రైల్వే కానిస్టేబుల్స్, పిఇటిలుగా,పలు ప్రభుత్వ, ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలు చేసేందుకు తీర్చిదిద్దిన నాగరాజు మాష్టారు కు జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం పట్ల అభినందనలు తెలిపారు.

# టిడిపి మినీ మేనిఫెస్టోతో వైసిపి వెన్నులో వణుకు..

## అంబాజీపేట క్లస్టర్ ఇన్చార్జి గణపతి..

**అంబాజీపేట,సెప్టెంబర్ 6, ప్రభాతవార్త..**

తెలుగుదేశం పార్టీ తాజాగా విడుదల చేసిన మినీ మేనిఫెస్టో (సూపర్ సిక్స్) తో అధికార వైసిపి వెన్నులో వణుకు మొదలైందని,అభివృద్ధి, సంక్షేమంను రెండు కళ్ళుగా భావించి ప్రజారంజక పాలన అందించిన తెలుగుదేశం పార్టీ పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అంబాజీపేట క్లస్టర్ ఇన్చార్జి గణపతి వీర రాఘవులు అన్నారు. స్థానిక వెంకటరాజు ఆయిల్ మిల్లు ఆవరణలో అంబాజీపేట క్లస్టర్ ఇంచార్జి గణపతి వీర రాఘవులు ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు, యూనిట్ ఇన్చార్జిలు,బూత్ కన్వీనర్స్ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో కస్టర్ ఇంచార్జ్ మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారెంటీ... ఇది బాబు ష్యూరిటీ 45 రోజులు కార్యక్రమంను ప్రతి ఇంటికి తిరిగి ప్రజలకు తెలియజేసి,మినీ మేనిఫెస్టో (సూపర్ సిక్స్) హామీలను వివరించాలన్నారు. తెలుగుదేశం పార్టీ అందించిన ష్యూరిటీ బాండ్ లను ప్రజలకు అందించి, రాబోయే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పాత పథకాలను కొనసాగిస్తూ కొత్తగా హామీనిచ్చిన పథకాలను కూడా అమలు చేస్తామని చెప్పాలని సూచించారు.సంపద సృష్టించడం చేతకాని ప్రస్తుత ముఖ్యమంత్రి పథకాల అమలుకు అప్పులు చేస్తూ కాలయాపన చేస్తున్నారాన్నారు. ఈ సమావేశంలో టిడిపి మండల శాఖ అధ్యక్ష,కార్యదర్శులు దంతులూరి శ్రీనురాజు, గూడాల ఫణి, భవిష్యత్తు గ్యారెంటీ యాప్ ట్రైనింగ్ ఇన్చార్జ్ ప్రభాత్, నాయకులు బొంతు పెదబాబు, చిన్నం బాలవిజయరావు, రవణం రాము, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, దొమ్మేటి సురేష్, కమిడి అబ్బులు, కాగితాపల్లి సాయిబాబు, అక్కల సత్తిబాబు, ఏడిద నాగబాబు, పితాని కేశవ,బూత్ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు..



# తెలుగుదేశం అధికారంలోకి వస్తేనే అభివృద్ధి....

**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త):**

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని టీడీపీ రాష్ట్ర సీనియర్ నాయకులు, గున్నేపల్లి అగ్రహారం గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రరావు స్పష్టం చేశారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు సర్పంచ్ రాము ఆధ్వర్యంలో బుధవారం అమలాపురం రూరల్ మండలం గున్నేపల్లి అగ్రహారంలో బాబు గ్యారంటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు. అలాగే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను కూడా అర్థమయ్యే రీతిలో మహిళలకు వివరించారు. తల్లికి వందనం పథకం క్రింద ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుకున్న వారందరికీ సంవత్సరానికి రూ15 వేలు వంతున వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఎక్కడికి ప్రయాణించాలన్న ఉచితంగా బస్ సౌకర్యం, 18 సంవత్సరాల నిండిన మహిళలకు నెలకు రూ15వేలు వంతున చెల్లించడం జరుగుతుందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మ్యానిఫెస్టో కూడా విడుదల చేశారని రాము వివరించారు. అలాగే అన్నదాత పథకం కింద రైతులకు సంవత్సరానికి రూ 20వేలు, యువగళం పథకం కింద నిరుద్యోగులకు నెలకు రూ 3వేలు వంతున నగదు చెల్లించే బాధ్యతను తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. అందువల్ల రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించి నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ పొలమూరి ధర్మ పాల్, లీగల్ సెల్ సెక్రెటరీ కేతా వీరాస్వామి, బూత్ కన్వీనర్ విత్తనాల ప్రసాద్, మాజీ సర్పంచ్ చొల్లంగి సత్య సాయిబాబా, కేతా వీరవెంకట సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామకృష్ణ, ఆకుల సత్తిబాబు, కడలి రవి, పెచ్చెట్టి నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# ఇంటి ఇంటికి పింఛన్లు అందించిన ఘనత ముఖ్యమంత్రిదే....

## గోకవరం మండలంలో 312 కొత్త పింఛన్లు

### ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జడ్పీటీసీ దాసరి శ్రీ రంగ రమేష్

**గోకవరం సెప్టెంబర్ 6 ప్రభాత వార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రతి ఇంటికి పింఛన్లు అందుతున్నాయని, గతంలో పింఛన్లు కోసం పడిగాపులు పడేవారని, ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జడ్పీటీసీ దాసరి శ్రీ రంగ రమేష్ లు అన్నారు. బుధవారం గోకవరం మండల పరిషత్ కార్యాలయంలో కొత్త పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గోకవరం మండలానికి 312 కొత్త పింఛన్ల మంజూరు అయినట్లు ఎంపీడీఓ పద్మజ్యోతి తెలిపారు. ఇప్పటి వరకు మండలంలో 10, 345 వివిధ రకాల పింఛన్లు ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు కొత్త పింఛన్లు 312 వచ్చాయని చెప్పారు. కొత్త పింఛన్లు పంపిణీ కార్యక్రమం జరిగిన తరువాత అధికారులు, నాయకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జడ్పీటీసీ దాసరి శ్రీ రంగ రమేష్ లు మాట్లాడుతూ, ప్రజల కోసం నిరంతరం కష్టపడే వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. గతంలో పింఛన్లు కోసం ప్రజలు పడిగాపులు పడే వారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అన్నారు. ప్రతి ఒక్కరి ఇంటికి పింఛన్లు అందుతున్నాయని, ఈ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదని అన్నారు. అలాగే జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగు తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు మేకపాటి సీతారామరెడ్డి

## -ఘనంగా మేకపాటి సీతారామరెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ

## -టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి



**రాజమహేంద్రవరం సిటీ సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):**

చిరస్మరణీయుడు మేడపాటి సీతారామరెడ్డి అని టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం రాజమహేంద్రవరం హైటెక్ బస్టాండ్ సమీపంలో స్వర్గీయ మేడపాటి సీతారామరెడ్డి కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో టిటిడి మాజీ చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి,మేడపాటి సీతారామ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ చైర్మన్ కాయల వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రాజమహేంద్రవరం ఆనంకళా కేంద్రంలో స్వర్గీయ మేడపాటి సీతారామరెడ్డి అమృతోత్సవం పేరిట 75వ జయంతి వేడుకల కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, నగర ప్రముఖులు,వివిధ

# పాల వ్యాపారం కోసం రూ 30 వేల స్వల్ప కాలిక పెట్టుబడి సహాయం అందించాలి: కలెక్టర్ మాధవీలత



**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

జగనన్న పాల వెల్లువ లబ్ధిదారులకు ముందస్తు పెట్టుబడి సహాయం కోసం స్వల్ప కాలిక రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కొవ్వూరు డివిజన్ పరిధిలో జగనన్న పాల వెల్లువ యూనిట్స్ గ్రౌండింగ్ పై క్షేత్ర స్థాయి అధికారులతో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, కమిషనర్ దినేష్ కుమార్ లతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, జగనన్న పాల వెల్లువ లో భాగంగా అమూల్ పాల కేంద్రాలకు పాలు పోసే లబ్ధిదారులకు ప్రోత్సాహం అందించే క్రమంలో స్వల్ప కాలిక రుణాలను మంజూరు చేయాలని కోరారు. ఇందుకోసం డివిజన్ పరిధిలో 1152 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. వీరి ఒక్కొక్కరికి రూ.30 వేల ను పెట్టుబడి సహాయం కింద అందచేసి, అమూల్ కేంద్రాలకు సరఫరా చేసే విధానం లో రుణాలను చెల్లింపు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకోసం డిసిసిబి, జాతీయ బ్యాంకులు, నుంచి పశు కిసాన్ క్రెడిట్ కార్డు లను అందచేసే, 10 రోజుల్లో గ్రౌండింగ్ చెయ్యాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ, జగనన్న పాల వెల్లువ పథకం అమలులో కొవ్వూరు డివిజన్ పరిధిలో ఉన్న కొవ్వూరు , తాళ్లపూడి, చాగల్లు, దేవరపల్లి , నల్లజర్ల, గోపాలపురం మండలాల్లో 7,150 యూనిట్స్ గ్రౌండింగ్ చెయ్యాలని ఆదేశించారు. ఆమేరకు డిసిసిబి, జాతీయ బ్యాంకులు, స్త్రీ నిధి, ఉన్నతి పథకాల కింద లబ్దిదారుల ఎంపిక పూర్తి చెయ్యాలని కోరారు. ఆయా పశువుల కొనుగోలు చేసి, ఆమేరకు వారికి పశు కిసాన్ క్రెడిట్ కార్డులు జారీ కి చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా పశు సంర్ధక శాఖ, సహకార శాఖ, డి ఆర్ డి ఎ , బ్యాంకర్స్ సమన్వయం సాధించడం ముఖ్యం అన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్, జిల్లా పశు సంవర్ధక అధికారి డా ఎస్ జి టి సత్య గోవింద్, డి ఆర్ డి ఎ పిడి ఎస్. సుభాషిణి, జిల్లా సహకార అధికారి వై. ఉమా మహేశ్వర రావు, ఎల్డిఎం డి బి ప్రసాద్, కొవ్వూరు డివిజన్ డిసిసిబి అధికారి రమేష్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపిడివో కార్యాలయంలో జేకేసి అర్జీల పరిష్కార సమావేశం: కలెక్టర్ మాధవీలత

**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 6, ప్రభాత వార్త**

జగనన్న కు చెబుదాం అర్జీల పరిష్కారం కోసం మండల పరిధిలో బుధవారం, శు క్రవారం సమావేశాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో జగనన్న కు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా పరిధిలో ఉన్న అన్ని మండలాల్లో బుధవారం, శుక్రవారం నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆక్రమంలో గోపాలపురం మండలంలో తొలి "జే కే సి " అర్జీలను స్వీకరించే కార్యక్రమాన్ని

సెప్టెంబర్ 8 వ తేదీ శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలోని 19 మండలాల్లో ఆమేరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం షెడ్యూల్ ముందస్తుగా ఇవ్వడం జరుగుతున్నట్లు మాధవీలత పేర్కొన్నారు. ఈ అర్జీల పరిష్కారం కోసం నిర్వహించే కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల నుంచి వచ్చిన అర్హత కలిగిన జేకేసి అర్జీలను పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. స్థానిక గోపాలపురం ఎంపిడివో కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొని జేకేసి అర్జీలని పరిష్కరిస్తామన్నారు.




# నాయకులు, అధికారులు తీరు మార్చుకోకపోతే ఇబ్బందులు పడతారు.....

## గోకవరం ప్రజలకు స్థలాలు గోకవరంలోనే ఇవ్వాలి

## జనసేన మండల అధ్యక్షుడు ఉంగరాల మణిరత్నం

**గోకవరం, సెప్టెంబర్ 6ప్రభాత వార్త**

ప్రజలకు అన్యాయం చేద్దామనే ఆలోచన మానుకోవాలని, లేకపోతే కొందరు నాయకులు, కొందరు అధికారులు ఖచ్చితంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గోకవరం మండల జనసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం అన్నారు. గోకవరం పంచాయితీ పరిధిలో ప్రజలకు ఇవ్వాల్సిన స్థలాలు విషయంలో స్వార్థ రాజకీయ వ్యాపారి చేస్తున్న రాజకీయ విషయం పై స్పందించారు..ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారిపోయే రాజకీయ నాయకుల మాటలను ఎవరు పట్టించుకోనవసరం లేదన్నారు. అటువంటి నాయకులు ప్రజల కోసం కాకుండా తమకు వచ్చే లాభాలు కోసం ఆలోచిస్తూ ఉంటారని అన్నారు. ఇటువంటి వారికి ఎన్నికల సమయంలో గుణపాఠం చెప్పాల్సి ఉందని మణిరత్నం అన్నారు. గోకవరం పంచాయితీలో పేదలకు ఇవ్వాల్సిన ఇళ్ల స్థలాలు ఎప్పుడో ఇవ్వాలని, ఇప్పుడు వారికి సంబంధించిన భూములు కొనుగోలు చేయించే విధంగా ప్రయత్నాలు చేయడం కరెక్ట్ కాదు అన్నారు. గోకవరంలో ప్రభుత్వ భూములు వెలికి తీస్తే చాలా ఉంటాయని, అధికారులు ఆ దిశగా ప్రయత్నాలు చేయాలని సూచించారు. ఎవరో ఏదో లబ్ది చేకూరుస్తారని అధికారులు ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తే ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. గతంలో కొనుగోలు చేస్తున్నప్పుడు అప్పటి అధికారులు తిరస్కరించిన భూములు, ఇప్పుడు అధికారులు ఎలా కొనుగోలు చేస్తారని ప్రశ్నించారు. ఎకరా భూమి 20 లక్షల రూపాయలకు ఇస్తామని ముందుకు వచ్చిన రైతులను వదిలేసి, 45 లక్షలకు అమ్మే వ్యక్తులకు అధికారులు ఎందుకు సపోర్ట్ చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ ధనాన్ని వృధా చేయడం కాదా అన్నారు. గోకవరంలో పేదలకు గోకవరంలోనే ఇవ్వాలని, లేకపోతే జనసేన పార్టీ తరుపున పోరాటానికి దిగుతామని ఉంగరాల మణిరత్నం అన్నారు. జనసేన పార్టీ ఎప్పుడు పేదలకు అండగా ఉంటుందని, స్థలాలు గోకవరంలో కాకుండా ఎక్కడైనా ఇస్తే అధికారులు ఇబ్బందులు పడతారని అన్నారు. ఈ విషయాన్ని తమ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి, జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్ పాఠంశెట్టి సూర్యచంద్ర దృష్టికి తీసుకెళ్తున్నట్లు చెప్పారు.



# భక్త శ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు

**శంఖవరం సెప్టెంబర్ 6 ప్రభాత వార్త**



శంఖవరం మండలంలోని పలు గ్రామాలలో గల కృష్ణ ఆలయాల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కత్తిపూడి లో వేంచేసి ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ఆవరణలో గల శ్రీ వేణుమాధవ్ స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు .సుందరంగా అలంకరించిన వేదికపై స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి వివిధ రకాల పుష్పాలతో స్వామివారికి పూజలు నిర్వహించారు. పూజల్లో భాగంగా ఆలయ చైర్మన్ కాలింగ్ నూకరాజు ఆధ్వర్యంలో పురోహితులు వేమకోటి త్రినాథ్ శర్మ సత్యనారాయణ శర్మ లు వేదమంత్రోచ్ఛర్లనల మధ్య విగ్నేశ్వర పూజ శుద్ధి పుణ్యాహవాచనం మండపారాధన నవగ్రహారాధన శ్రీ సూక్తం పురుష సూక్తం రుద్ర నమకం చమకం అష్టోత్తర శతనామం తో పాటు స్వామివారికి పంచామృత అభిషేకం గావించారు .అనంతరం మంత్రపుష్పం నీరాజనం నిర్వహించారు ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు స్వామివారి నూతన పట్టు వస్త్రాలు వివిధ జాతుల పుష్పమాలలతో అలంకరించడంతో స్వామి గారు దేదీప్యమానంగా దర్శనమిచ్చరు అనంతరం పలువురు చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణలో వచ్చి స్వామివారి దర్శించుకున్నారు గ్రామస్తులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .స్వామి వారిని దర్శించుకున్న వారిలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గాబు గంగాధర్ ఎంపీటీసీ జలకర విష్ణు వార్డ్ నెంబర్ జిలకర లక్ష్మణరావు , జీలకర్ర చక్ర కామేశ్వరరావు మాదేపల్లి మహేష్ జీలకర్ర త్రిమూర్తులు,మణికంత తదితరులు పాల్గొన్నారు



# సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి 150 గ్రాములు వెండి బహుకరణ

**శంఖవరం సెప్టెంబర్ 6 ప్రభాత వార్త**

శంఖవరం మండలంలోని కత్తిపూడి పంతం వారీ కొత్త కొత్తూరు గ్రామంలో స్వయంభుగా వేంచేసియున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి 150 గ్రాముల వెండి భాహుకరించరు.గతం లో కత్తిపూడి స్టేట్ బ్యాంక్ మేనేజర్ గా పనిచేసి ప్రస్తుతం అనకాపల్లి స్టేట్ బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న వేమాల నరేష్ కుమార్ దంపతులు చే ఆలయ పూజారి వేమకోటి సత్యనారాయణ శర్మ బుధవారం స్వామివారి కి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గాబు గంగాధర్ కి 150 గ్రాముల వెండి విలువ చేసే నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేణుమాధవ్ స్వామి ఆలయ చైర్మన్ కేలంగి నూకరాజు ఉత్సవ కమిటీ చైర్మన్ కేళంగి హరినాథ్ కమిటీ మెంబర్లు జిలకర లక్ష్మణరావు జీలకర్ర చక్ర కామేశ్వరరావు ఎంపిటిసి జిలకర విష్ణు ఇంద్ర తదితరులు పాల్గొన్నారు




# కాకినాడ లో పలు హెూటల్స్ పై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు- కేసులు నమోదు

**కాకినాడ కలెక్టరేట్, సెప్టెంబర్ 6,( ప్రభాతవార్త)**

స్పందన పిర్యాధుల పై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కాకినాడలో పలు హెూటల్స్ ఆహార బధ్రత అధికారులు దాడులు నిర్వహించారు.రూరల్ మండలం అచ్చంపేట జంక్షన్ వద్ద మూడు హెూటల్స్ నందు తనిఖీలు నిర్వహించారు.ఈ దాడుల ఆహార బధ్రత ప్రమాణాలు పాటించని హెూటల్స్ పై కేసులు నమోదు చేసారు.ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ ఇన్సెపెక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన పలు పిర్యాదులపై దుర్గాంబికా హెూటల్,ఇతర హెూటల్స్ నందు తనిఖీలు నిర్వహించామని ఈ తనిఖీలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రామాణాలు పాటించని హెూటల్స్ పై కేసులు నమోదు చేసామన్నారు. హెూటల్స్ నందు సాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపుతున్నామని ల్యాబ్ రిపోర్ట్ ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు.






# ఆదిత్య ప్రొఫెసర్ గోవర్ధన్ రెడ్డి కి బెస్ట్ రీసెర్చర్ అవార్డు

**గండేపల్లి సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):**



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా సంస్థలకు చెందిన గ్లోబల్ బిజినెస్ స్కూల్ మేనేజ్మెంట్ విభాగాధిపతి గా పనిచేస్తున్న ఎం.గోవర్ధన్ రెడ్డి బెస్ట్ రీసర్చర్ గా అవార్డు అందుకున్నారని డైరక్టర్ డా. ఎన్.సుగుణరెడ్డి తెలిపారు. మేనేజ్మెంట్ విభాగంలో 17 సంవత్సరాల విశేష అనుభవం గల గోవర్ధన్ రెడ్డి కి తమిళ నాడు లోని నాలెడ్జ్ రీసెర్చ్ అకాడమీ కోయంబత్తూర్ వారు బెస్ట్ రీసర్చర్ గా గుర్తించి అవార్డు ఇచ్చినట్లు డా.సుగుణ రెడ్డి తెలిపారు. ఎం.గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మేనేజ్మెంట్ విభాగంలో రీసెర్చ్ నందు ఇండియన్ జర్నల్ ఆఫ్ ఫైనాన్స్, యూరోపియన్ జర్నల్ ఆఫ్ ఇంటర్నేషనల్ మేనేజ్మెంట్, వరల్డ్ జర్నల్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ ఎకనామిక్స్ వంటి వాటిలో జాతీయ అంతర్జాతీయ పేపర్స్ సమర్పించినందుకు గాను ఈ అవార్డు లభించిందని,ఈ అవార్డు తనకు మరింత బాధ్యత పెంచిందని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ గోవర్ధన్ తన విశేష అనుభవం తో విద్యార్థులను తీర్చిదిద్దడం లో ఆయన చూపే శ్రద్ధ అమోఘం ఎప్పటికప్పుడు నూతన టెక్నాలజీ ని అందిపుచ్చుకుని విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఆయన చేసే కృషి సహచర ఉపాధ్యాయులకు ఆదర్శం. మేనేజ్మెంట్ విభాగంలో బెస్ట్ రీసెర్చర్ గా అవార్డు రావడం అభినందనీయం,ఆనందదాయకం అన్నారు. అవార్డు గ్రహీత ఎం .గోవర్ధన్ రెడ్డి కి ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ డా . ఎన్.శేషారెడ్డి ,డైరెక్టర్ డా.సుగుణ రెడ్డి, ప్రిన్సిపాల్ డా సంజయ్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ ఎ.విజయ భార్గవి,ఉపాధ్యాయ, ఉపాద్యాయేతర సిబ్బంది తదితరులు అభినందనలు తెలిపారు.

# ర్యాగింగ్ కు పాల్పడితే జైలుకే...

**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త):**



తోటి విద్యార్థుల పట్ల స్నేహపూర్వకంగా మెలగాలే తప్ప ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకోవడమే కాకుండా జైలు శిక్ష అనుభవించవలసి వస్తుందని జిల్లా అడిషనల్ జడ్జి నరేష్ హెచ్చరించారు. అమలాపురం కిమ్స్ డెంటల్ కళాశాలలో బుధవారం జరిగిన న్యాయవిజ్ఞాన అవగాహన సదస్సుకు ప్రిన్సిపాల్ శివకుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అడిషనల్ జడ్జి నరేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో విలువైందని, భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకునే సమయమన్నారు. ఆ సమయాన్ని వృధా చేయకుండా చదువుపై దృష్టి సారించాలని ఉద్బోధించారు. అలాకాకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ర్యాగింగ్ కు పాల్పడిన, మారకద్రవ్యాలు వినియోగించిన, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన జైలు శిక్ష తప్పదన్నారు. అందువల్ల విద్యార్థులంతా తమ భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకునే విధంగా చదువుపై దృష్టి కేంద్రీకరించాలని కోరారు. అనంతరం జడ్జి నరేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ అధినేత చైతన్య రాజు, ఎండి రవికిరణ్ వర్మ, రూరల్ సిఐ వీరబాబు, ఎస్ఐ పరదేశి, డాక్టర్లు సుమీత్ శర్మ ,కార్తీక్ ,సుబ్రహ్మణ్యం, మేనేజర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్రేయపురంలో సీనియర్ జర్నలిస్ట్ సిహెచ్ వి రాజును సన్మానించిన ఆర్యవైశ్య క్లబ్.

**ఆత్రేయపురం, సెప్టెంబర్ 6(ప్రభాతవార్త)**




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆత్రేయపురంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆర్యవైశ్య క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ డే స్థానిక సీనియర్ జర్నలిస్ట్ చిలువూరి చిన వెంకటరాజును శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. గత కొంతకాలంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య క్లబ్ అనేక సేవా కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు. రాజమహేంద్రవరం కు చెందిన అంగవికులుర పాఠశాలకు విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందజేశారు. స్థానిక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మండపంలో జిల్లా కార్యవర్గ సమావేశాన్ని సైతం నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవారం ఆత్రేయపురం మండలంలో సీనియర్ జర్నలిస్టులను సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమాలలో వాసవి క్లబ్ అధ్యక్షులు పేరూరి నాగేశ్వరరావు,కార్యదర్శి నాని, కోశాధికారి శ్రీకాకుళం వీర వెంకట రమణతదితరులు పాల్గొన్నారు. వీరికి సీనియర్ జర్నలిస్ట్ సిహెచ్ చిన్న వెంకటరాజు కృతజ్ఞతలు తెలిపారు.

# భాష్యంలో కృష్ణాష్టమి వేడుకలు

**దేవరపల్లి సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):**



మహా విష్ణువు బ్రహ్మండాన్ని ఉద్ధరించడానికి శ్రీ కృష్ణుడిగా ఎనిమిదవ అవతారమున జన్మించిన కృష్ణ జన్మాష్టమిని ఆయన పుట్టుకకు ప్రతీకగా శ్రీ కృష్ణాష్టమి జరుపుకుంటామని ప్రిన్సిపాల్ పి. పేరయ్య నాయుడు పేర్కొన్నారు. దేవరపల్లి భాష్యం పాఠశాలలో బుధవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా శ్రీకృష్ణుడు గోపిక వేషధారణలో విద్యార్థిని విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆహుతలను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో చాంప్స్ ప్రిన్సిపాల్ షేక్ షబానా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్బయిన్ సంతాప కార్యక్రమాలు ప్రారంభం.

**మామిడికుదురు. సెప్టెంబర్06 (ప్రభాతవార్త).**

ముస్లింల ఆరాధ్యదైవం హజరత్ ఇమాం హుస్సేన్ వీర మరణం పొంది 40 రోజులు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతీ ఏటా జరుపుకునే అర్బయిన్ కార్యక్రమాలు బుధవారం నుండి ప్రారంభమయ్యాయి.ఈసందర్భంగా మామిడికుదురు లోని హజరత్ అబ్బాస్ పంజాలో మజ్లిస్ జరిగింది.సాయంత్రం ఇమాం అలీ రజా పంజాలో మహిళల మజ్లిస్ జరిగిన అనంతరం ఒంటెలపై అమారీలను తీసి నౌహాలను ఆలపిస్తూ నగరంలోని మంజిలే కర్బలా పంజాకు చేరిన వెంటనే అక్కడ మజ్లిస్ జరిగింది.ఈమజ్లిస్లో మౌలానా సయ్యద్ యూసుఫ్ అహ్మద్ మషద్ది అర్బయిన్ సారాంశాన్ని భక్తులకు వివరించారు. గురూహే తాజ్దారే ఫురాత్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ అర్బయిన్ కార్యక్రమాలు శుక్రవారం వరకు జరుగనున్నాయి.ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.





# రాజా ఆశయ సాధనకై ఇంటింటికి సత్య ప్రభ.

**ప్రత్తిపాడు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:**

ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి నియోజకవర్గ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా నియోజకవర్గంలో వరుపుల రాజా ఆశయ సాధనకై "మీ కోసం మీ ఇంటికి మీ సత్య ప్రభ రాజా" పేరిట నియోజకవర్గంలో గడప గడపకు తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకోనున్నారు.కార్యక్రమం లో భాగంగా నేడు ప్రత్తిపాడు మండలం శరభ వరం గ్రామం లో మీ కోసం మీ ఇంటికి మీ సత్య ప్రభ రాజా కార్యక్రమం ను ప్రారంభం చేసారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకొంటూ ముందుకు సాగారు. ఇంటింటికి కరపత్రాలు పంచుతూ పార్టీ కార్యక్రమాలు టీడీపీ మ్యానిఫెస్టో ప్రచారం చేసారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతీ ఒక్కరి కష్టాన్ని తెలుసుకొంటూ వాటి సమస్యలు పరిస్కారం కోసం ప్రణాళికలు వేసుకొంటూ ముందుకు వెళ్తున్నాను అన్నారు.టీడీపీ విడుదల చేసిన మ్యానిఫెస్టోకి మంచి స్పందన వస్తోంది అన్నారు.నియోజకవర్గం లో ప్రతీ ఇంటికి వెళ్లి భవిష్యత్ గ్యారంటీ బాబు ష్యూరిటీ పేరిట టీడీపీ పథకాలు టెలిగ్రామ్ యాప్ లో రిజిస్ట్రేషన్ చేసి హామీ పత్రాలు పంపిణీ చేస్తున్నాము అని అన్నారు.కార్యక్రమంలో కొమ్ముల కన్నబాబు, సర్పంచ్ అమరాజి వెంకట్రావు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ...

**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త):**

అమలాపురం రూరల్ మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సిడిపివో విజయకుమారి తెలిపారు. ఏ వేమవరం గ్రామ పరిధి ఎస్ వి పాలెం అంగన్వాడీ కార్యకర్త పోస్టు ఖాళీగా ఉందన్నారు. ఈ పోస్టును ఓసి ఓహెచ్ కు కేటాయించడం జరిగిందన్నారు. అలాగే సమనస గ్రామ పరిధి కొండ దిబ్బ ఆయా పోస్ట్ ఖాళీగా ఉందని, ఈ పోస్టును బీసీ- ఏకు కేటాయించడం జరిగిందన్నారు. అర్హులైన అభ్యర్థులంతా ఈనెల 16వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు పూర్తి చేసిన దరఖాస్తులను అమలాపురం సిడిపివో కార్యాలయంలో అందజేయాలని ఆమె కోరారు.

# బండారులంకలో కోడిపందాలు...

**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 5, (ప్రభాతవార్త):**

అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామ శివారులో కోడిపందాలు ఆడుతున్న శిబిరంపై తాలూకా పోలీసులు బుధవారం మెరుపు దాడులు చేశారు. కోడిపందాలు ఆడుతున్నట్లు అందిన సమాచారంతో తాలూకా ఎస్ఐ అందే పరదేశి తన సిబ్బందితో కలిసి దాడులు చేశారు. కోడిపందాలు ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ 10,100 నగదు, రెండు కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న 9 మందిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తాలుకా ఎస్ఐ పరదేశి తెలిపారు. అయితే ఈ కోడిపందాలు ఆడిన వారిలో పలువురు రాజకీయ నాయకులు కూడా ఉన్నట్లు సమాచారం.

# ఆదిత్య పోలి టెక్ ఫెస్ట్

**గండేపల్లి సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం, సూరంపాలెం ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలు ప్రతీ ఏటా నిర్వహించే రాష్ట్ర స్థాయి పోలిటెక్ ఫెస్ట్ పోలివేద-2023 పోస్టర్ ను ఆదిత్య కళాశాలల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో దాగి వున్న సృజనాత్మక ఆలోచనలను నూతన ఆవిష్కరణలు గా మార్చడంలో "పోలి వేద -2023" వేదిక అవుతుంది అని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 15,16 తారీఖు లలో జరిగే ఈ టెక్ ఫెస్ట్ కు విద్యార్థులందరూ తమలో దాగి ఉన్న సృజన, ప్రజ్ఞా పాటవాలను ప్రదర్శించి నూతన ఆవిష్క రణలతో ముందుకు రావాలని కోరారు. ప్రిన్సి పాల్. ఎస్.టి.వి.ఎస్. కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వ హించేందుకు తగు ఏర్పాట్లు చేశామని, రాష్ట్రంలోని వివిధ పాలిటెక్నిక్ కళాశాలకు ఈ పోస్టర్ పంపించడం జరుగుతుందని ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు పురస్కారంతో పాటు జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ సమావేశం లో ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలల డీన్ ఎ.వి. మాధవరావు వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.



# గ్రామంలో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి ... సర్పంచ్ బేబీరాణి..

**అంబాజీపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త..**

గ్రామంలో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని సర్పంచ్ కోటబేబిరాణి తెలిపారు. మండలంలోని చిరతపూడి మెయిన్ విలేజ్ వద్ద మురుగునీరు డ్రైనేజీ నిర్మాణ పనులను సర్పంచి బేబిరాణి బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ నిధులు రూ.4లక్షతో పక్కా డ్రైనేజీని నిర్మిస్తున్నామన్నారు. అపరిష్కృతంగా ఉన్న డ్రైనేజీ సమస్య తీర్చేందుకు అధికప్రాధాన్యత నిచ్చామన్నారు. మిగిలిన ప్రాంతాల్లో డ్రైన్లు, రోడ్లు నిర్మాణానికి తమవంతు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నేతల నాగరాజు,ఉప సర్పంచ్ చింతపల్లి వెంకటలక్ష్మి, వార్డు మెంబర్ దాసరి వీరబాబు, వైఎస్సార్సీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుత్తులవెంకటేశ్వరరావు, వార చిట్టిబాబు, నక్కా చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# పవన్-సురేందర్‌రెడ్డి మూవీ సమాచారం




పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ఇపుడు వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు.. పొలిటికల్‌గా యాక్టివ్‌గా ఉంటూనే వరుస సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇప్పటికే ఓజీ,ఉస్తాద్ భగత్‌సింగ్, హరిహరవీరమల్లు షూటింగ్‌లు జరుగుతున్నాయి. కాగా స్టైలిష్ ఫిల్మ్ మేకర్ సురేందర్ రెడ్డితో పవన్ కళ్యాణ్ మూవీ అనౌన్స్ అయిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది పవన్ బర్త్‌డేకు ఈసినిమా నుంచి ఎలాంటి అప్‌డేట్ రాలేదు. కాగా, ఆఫీస్ స్టార్ట్ చేసి ప్రీప్రొడక్షన్‌పనులు చేస్తున్నట్టు తెలిసింది.ఈచిత్రం స్ట్రెయిట్‌సినిమా అని తాజా సమాచారం. మరిన్ని అప్‌డేట్స్‌ను మేకర్స్ వెల్లడించనున్నారు.



# 'జవాన్' టీంకు సూపర్‌స్టార్ విషెస్



బాలీవుడ్ బాద్‌షా, కింగ్‌ఖాన్ షారూఖ్ ఖాన్ ప్రధాన పాత్రలో, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ జవాన్ గురువారం విడుదల కానుంది.. హిందీలో మాత్రమే కాకుండా తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది..ఈచిత్రం రిలీజ్ సందర్భంగా సూపర్‌స్టార్ మహేష్‌బాబు సోషల్ మీడియావేదికగా బెస్ట్ విషెస్ తెలిపారు.. ఇట్స్ టైమ్ ఫర్ జవాన్ ..పవర్‌ఫుల్ షారూఖ్‌ను చూసేందుకు ఎగ్జయిట్ అయ్యారు ఆయన.. సినిమా బ్లాక్‌బస్టర్ సాధించాలని విష్ చేశారు..కుటుంబ సభ్యులతో సినిమా చూసేందుకు ఎదురుచూస్తున్నట్టు పేర్కొన్నారు. సూపర్‌స్టార్ చేసిన పోస్ట్ ఇపుడు వైరల్‌గా మారుతోంది.



**టాలీవుడ్ యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం మిస్ శెట్టి-మిస్టర్ పోలిశెట్టి..ఈనెల 7న (నేడు) విడుదల కానుంది.. యూవీ క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్‌లు నిర్మించారు. మహేష్‌బాబు. పి. దర్శకత్వం వహించారు. రిలీజ్ సందర్భంగా హీరోయిన్ అనుష్కశెట్టితో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**



## నా హార్ట్‌కు దగ్గరైన మూవీ:

**ఈచిత్రం ఎలా స్టార్ట్ అయ్యింది? రిలీజ్ గురించి ఎలా ఫీలవుతున్నారు?**

కథతో దాదాపు రెండేళ్ల ప్రయాణం చేశాను. 2019లో కథ విన్నాను.. సినిమా నా మనసుకు చాలా దగ్గరైంది. విడుదల గురించి చాలా భయాందోళనకు గురవుతున్నాను.. ఎందుకంటే, రోజు చివరిలో ప్రేక్షకులు, తమ అభిప్రాయాన్ని తెలియజేయాలి. షూటింగ్‌లో మొదటిరోజు , సినిమా విడుదల సమయంలో నేను నెర్వస్‌గా ఉన్నాను.

**మీ పాత్ర గురించి చెప్పండి?**

సినిమా చూస్తే కేవలం అభ్యుదయవాదం మాత్రమే కాదు. ఆమె లండన్‌లో మాస్టర్ చెఫ్. ఆమె కెరీర్ ఓరియెంటెడ్.. కానీ ఇతర విషయానికి వస్తే. ఆమె ఎమోషన్స్‌ను కలిగి ఉన్న చాలా సాధారణ వ్యక్తి.. కథ సిద్ధు పోలిశెట్టి, అన్విత రావెలిశెట్టి గురించి వీరు ఎవరు? ఎందుకు కలిసి వచ్చారు.? వారి ప్రయాణం ఏంటి? చాలా మందికి అన్వితతో సంబంధం ఉందని నేను భావిస్తున్నాను.

**నవీన్‌తో కలిసి వర్క్ చేయటం ఎలా అన్పించింది?**

నాచురల్ పెర్ఫార్మర్... కామెడీ మాత్రమే కాదు.. ఎమోషన్స్‌ను కూడ బాగా పండిస్తాడు. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టిలో నవీన్ యొక్క ఇంకో కోణాన్ని చూస్తారు.. అతనితో స్క్రీన్ స్పేస్‌ను పంచుకోవటం చాలా ఆనందంగా ఉంది.

**దర్శకుడు మహేష్‌బాబు తో వర్క్ చేయటం ఎలా అన్పించింది?**

ఈ కథ గురించినాకు ఒక కామన్ ఫ్రెండ్ ద్వారా తెలిసింది. అతను మహేష్‌గారికి , యూవీ క్రియేషన్స్‌కు కూడ తెలుసు.. నేను స్క్రిప్ట్ విన్నాను.. వెంటనే నాకు నచ్చింద.. ఇది చాలా సింపుల్ స్టోరీ. కామెడీ, ఎమోషన్స్‌ను చక్కగా బ్యాలెన్స్ చేసి మహేష్‌గారు అందంగా ప్రజెంట్ చేశారు.

**సినిమా గురించి మెగాస్టార్ చిరంజీవి చేసిన ట్వీట్ చూసి మీకు ఎలా అన్పించింది**

ఇది చాలా హృదయపూర్వకంగా ఉంది.. చిరంజీవిగారు సినిమాలోని ఒక్కో సన్నివేశం గురించి చెప్పారు. ఇలాంటి సినిమాలు చాలా తరచుగా రావాల్సిన అవసరం ఉందన్నారు.. చిరంజీవిగారి లాంటి వారు తమ సమయాన్ని వెచ్చింది మా సినిమా గురించి మాట్లాడుకోవట చాలా గొప్ప అనుభూతి ప్రేక్షకులకు కూడ సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను.

**మళ్లీ యూవీ క్రియేషన్స్‌తోకలిసి ఈసినిమా చేయటం ఎలా అన్పించింది?**

చాలా సంతోషంగా ఉంది.. పనిచేసే ప్రతిఒక్కరితో, వారు సానుకూలతను,ప్రేమను కురిపిస్తారు.. ఎపుడూ ఏదో ఒక విభిన్నమైన పని చేయటానికి ప్రయత్నిస్తారు. వాళ్లకు కూడ స్క్రిప్ట్ బాగా నచ్చింది.. యూవీ క్రియేషన్స్ లాంటి బ్యానర్‌లో పనిచేయటం నిజంగాఅద్భుతం. మిర్చి, భాగమతి సినిమాల్లో నాకు అద్భుతమైన పాత్రలు ఇచ్చారు.

**ఫ్యూచర్‌లో మీ నుంచి అరుంధతి లాంటి సినిమాలు ఆశించవచ్చా?**

ఖచ్చితంగా, నేను ఇష్టపడతాను.. నా కెరీర్‌లో అరుంధతికి ప్రత్యేక స్థానం ఉంది. శ్యామ్ ప్రసాద రెడ్డిగారు , కోడి రామకృష్ణ గారు లేకుండా ఇది సాధ్యం అయ్యేది కాదు.. వారికి విజన్ ఉంది.. నేను ఆ పాత్రను చేయగలనని నమ్మారు. అన్నీ సరిగ్గా జరిగినపుడు అరుంధతి లాంటి క్లాసిక్స్ వస్తాయి అని ఎపుడూ నమ్ముతాను.. అరుంధతి జ్ఞాపకాలు జీవితాంతం గుర్తుంచు కుంటాను.

**ఈసినిమా గురించి మీ ఫ్యాన్స్‌కు ఏం చెప్పదలచుకున్నారు?**

కెరీర్ ప్రారంభం నుంచి నాకు సపోర్ట్‌గా నిలిచిన నా అభిమానులకు థాంక్స్ చెప్పాలను కుంటున్నాను.. వారు నా నిర్ణయాలను గౌరవించారు.. నా కుటుంబం వలే ఎలాంటికండిషన్స్ లేని ప్రేమను కురిపించారు.ఈచిత్రం చాలా కామెడీ, ఎమోషన్స్‌తో నిండి ఉంటుంది.. అన్నివర్గాల ప్రేక్షకులు సినిమాను ఆదరిస్తారని ఆశిస్తున్నాను.



# బ్యూటీకి టాలీవుడ్ ఆఫర్లు!

ఇటీవల కాలంలో సంచలనం సృష్టించిన హీరోయిన్ యంగ్ బ్యూటీ సాక్షి వైద్యే.. డాక్టర్ అయిన ఈ నార్త్ ఇండియన్ భామ తనతొలి సినిమా అవకాశం రాకముందే సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యింది.. ఆ తర్వాత అక్కినేని అఖిల్‌తో ఏజెంట్‌లో నటించింది. కానీ ఆమె అందం, అభినయం ఆకట్టుకుంది. వరుణ్‌తేజ్‌తో కలిసి గాండీవధారి అర్జున లో నటించింది. టాలీవుడ్‌లో ఈ భామకు మంచి అవకాశాలే వస్తున్నాయి. ఇదిలా ఉండగా ఎప్పటికపుడు స్టైలిష్‌ఫొటోషూట్లతో అభిమానులను ఆకట్టుకుంటోందిభామ.

# 'స్కంద' రిలీజ్ డేట్ ఫిక్స్..


బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ స్కంద... ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ నిర్మిస్తున్న ఈచిత్రం రిలీజ్ కోసం బెస్ట్ డేట్‌ను లాక్ చేశారు.. డెడ్లీకాంబినేషన్‌లోరూపొందిన ఈ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట సెప్టెంబర్ 28న విడుదల కానుంది.స్కంద గురువారం విడుదల కానుంది.. కాబట్టి లాంగ్ వీకెండ్ అడ్వాంటేస్ ఉంటుంది.. ఆ తర్వాత సోమవారం గాంధీ జయంతి శెలవు..దసరా శెలవులు కూడ కలిసి రాబోతున్నాయి... ఈ రకంగా హైబడ్జెట్ ఎంటర్‌టైనర్‌కు ఇది పర్ఫెక్ట్ డేట్. రిలీజ్ డేట్ పోస్టర్‌లో రామ్, శ్రీలీల అందమైన చిరునవ్వులు చిందిస్తున్నారు.పంచెకట్టులో రామ్ చాలా అందంగాకూల్‌గా ఉన్నారు. శ్రీలీల గాగ్రా చోళీతో చాలా అందంగా కన్పి స్తోంది. ఇద్దరూ ఆహ్లాదకరమైన చిరునవ్వుతో కన్పిస్తున్నారు. ఈ సినిమా పాటలు, టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. ట్రైలర్ విడుదల అయ్యాక క్రేజ్ మరింత పెరిగింది. స్కంద రామ్‌కు మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ సినిమా. ఈ చిత్రం ప్రీరిలీజ్ బిజినెస్‌లో కూడ రికార్డు సృష్టించింది. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం అందించారు. జీ స్టూడియోస్ సౌత్, పవన్ కుమార్ సమర్పిస్తు న్నారు. స్కంద మూవీ తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో పాన్‌ఇండియా విడుదల కానుంది.



# మెగాస్టార్ ప్రశంసలతో బిగ్ సక్సెస్ అందుకున్న ఫీలింగ్

'రారా కృష్ణయ్య' మూవీతో దర్శకుడిగా ఎంట్రీ అయిన మహేష్‌బాబు.తొలి చిత్రంతోనే మంచి లవ్‌స్టోరిని రూపొందించి ప్రతిభగల దర్శకుడిగా గుర్తింపు పొందారు.కొంత గ్యాప్ తర్వాత ఇపుడు మిస్‌శెట్టి-మిస్టర్ పోలిశెట్టిని తెరకెక్కించారు. యూవీ క్రియేషన్స్ ఈచిత్రాన్ని నిర్మించింది.. గురువారం ఈచిత్రం విడుదల సందర్భంగా దర్శకుడు మహేష్‌బాబు మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే. .మా సొంతూర భీమవరం.. అక్కడి నుంచి వైజాగ్‌కు వచ్చాం... సినిమాలంటే చాలా ఇష్టం. కాలేజీ రోజుల్లోనే కథలు రాయటం, దర్శకత్వం పై ఇంట్రెస్ట్‌కలిగింది.అలా ఇండస్ట్రీకి వచ్చాను. రారా కృష్ణయ్య నా తొలి చిత్రం. ఆ తర్వాత కొన్నింటిక్ టాక్స్ జరిగాయి.అనుకోని కారణాలతో సెట్స్‌మీదకు రాలేదు . ఈ గ్యాప్‌లో కథలు రాసుకుంటూ వచ్చాను. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి కథను అనుష్క ఫ్రెండ్‌కి చెప్పాను. అనుష్క ఒకరోజు పిలిపించి కథ చెప్పమంది. అక్కడే యూవీ ప్రొడ్యూసర్లు ఉన్నారు.. ఈ కథను చెప్పగానే ఆమెకు నచ్చింది. ఆమె ప్రాజెక్టులోకి వచ్చారు. యూవీ సంస్థ కూడ ఇంప్రెస్ అయ్యిం ది. 2019లో నవీన్‌గారికి కథ చెప్పా.3 నెలలు టైమ్ తీసుకుని ఓకే చెప్పారు. ఈ సినిమాలో బోల్డ్‌కంటెంట్ ఉంటుంది కానీ అడల్ట్ మూవీ కాదు.అనుష్క, నవీన్ లాంటి యాక్టర్స్‌కు ఒక ఇమేజ్ , క్రెడిబిలిటీ ఉంటుంది.. సెన్సార్ నుంచి యుబైఎ సర్టిఫికెట్ వచ్చింది. చిరంజీవిగారు మాసినిమా చూసి మాకు ఫోన్ చేశారు..నేను ఫోన్‌లోనే సంతోషంలో ఉగిపోయాను. ఆయన మాట్లాడటం సర్‌ప్రైజ్ చేసింది. ఆయన మమల్ని ఆయన ఇంటికి పిలిపించి అభినందించారు.ఇది పెద్ద సక్సెస్ కొట్టిన ఫీలింగ్






# 'మా నాన్న సూపర్‌హీరో' షూటింగ్ కంప్లీట్

సుధీర్‌బాబు హీరోగా లూజర్ సిరీస్ ఫేమ్ అభిలాష్‌రెడ్డి కంకర దర్శకత్వంలో చేస్తున్నయూనిక్ కంటెంట్‌మూవీ మానాన్న సూపర్ హీరో... సిఎం ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి వి సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.షూటింగ్ పూర్తయిన సందర్భంగా యూనిట్‌తో ఉన్న సెల్ఫీస్ వీడియోను సుధీర్‌బాబు తన సామాజిక మాధ్యమంలో షేర్ చేశారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. పాదర్స్ డే సందర్భంగా మనసుని హత్తుకునే పోస్టర్ ద్వారా సినిమా టైటిల్‌ను అనౌన్స్ చేశారు. తండ్రి కొడుకల మధ్య అనుబంధానికి నిజమైన అర్థం చెబుతూ మనసుల్ని కదిలించే ఓ అద్భుతమైన ప్రయాణంగా ఉండబోతున్నట్టు తెలిసింది.. సుధీర్‌బాబు సరసన అర్ణ హీరోయిన్‌గా నటిస్తోంది. సాయిచంద్, షాయాజీ షిండే, రాజుసుందరం, శశాంక్, ఆమని, అన్నీ నటిస్తున్నారు.



# డబ్బింగ్ పనులు స్టార్ట్

దక్షిణాది నుంచి రిలీజ్‌కు రెడీగా ఉన్న భారీ చిత్రాల్లో ప్రభాస్ నటించిన సలార్ కూడ ఉంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది... ఈనెల 28నరిలీజ్ కావాల్సి ఉంది.. అయితే ప్రస్తుతం వాయిదా పడింది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోవెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈచిత్రానికి సంబంధించిన పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కారణంగా రిలీజ్ వాయిదా పడి నట్టు తెలిసింది. డబ్బింగ్ వర్క్ షురూ అయినట్టు తెలుస్తోంది.. తెలుగు, కన్నడ భాషల్లో స్టార్ట్ అయ్యింది. ప్రభాస్ ఈ డబ్బింగ్‌వర్క్‌ను స్టార్ట్ చేసినట్టు సమాచారం. ఈచిత్రాన్ని వీలైంత త్వరగా కంప్లీట్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. శృతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రశాంత్‌నీల్ దర్శకత్వం వహిస్తున్నారు.



# నిత్యం ఫ్యాన్స్‌తో టచ్‌లోనే.!

ప్రణీత సుభాష్ తన అందంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది.. అగ్ర హీరోల సరసన కూడ ఆమె నటించింది. కొన్నింట రెండో హీరోయిన్‌గా పేరొందింది. అంతేకాదు ఇపుడు సినిమాలకు ఒకింత దూరంగా ఉన్నా, సోషల్‌మీడియాలో మాత్రం అభిమానులతో నిత్యం టచ్‌లోనే ఉంటుంది. నిత్యం ఒక ఫొటో పోస్ట్ చేస్తూ తన ఫాలోవర్స్‌ను పెంచు కుంటూనే ఉంది. ఆమె తల్లి అయిన తర్వాత గ్లామర్‌లో ఏమాత్రం తగ్గలే దనేటాక్ ఉంది రీసెంట్‌గా భిన్నమైన డ్రెస్‌లోతన గ్లామర్‌ను మరింత హైలెట్ చేసే యత్నం చేసింది. ఈ ఫొటోలు ఇపుడు అంతర్జాలాన్ని వేడెక్కిస్తున్నాయి.





న్యూ మూవీ లుక్: 'క్రిమినల్'లో తనీష్

# జగన్మోహనరెడ్డి! ప్రజలు తరిమే పరిస్థితి తెచ్చుకోకు

### -మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ ఫైర్



విలేకరుల సమావేశంలో మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్.

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేయిస్తున్న అరాచకాలు ఇంకెతోకాలం కొనసాగవని, రేపటి రోజున ప్రజలు ఓడించి తరిమికొట్టే పరిస్థితులను తెచ్చుకుంటున్నారని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రఘురామ్ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలనపై నిప్పులు చెరిగారు. యువగళం పాదయాత్ర బేతపూడి గ్రామ శివారులోని క్యాంప్ సైట్‌లో వైసిపి గూండాలు, పోలీసులు ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి చట్టాన్ని పూర్తిగా అపహాస్యం చేస్తూ అర్ధరాత్రి యువగళం వాలంటీర్లపై అతి దుర్మార్గంగా వెంటబడి వాళ్ళను వ్యానుల్లో కుక్కి అరెస్ట్‌చేశారన్నారు. రాజ్యాంగ విలువలకు తూట్లు పొడుస్తూ పోలీసులు వైసిపి వారి కొమ్ముకాస్తూ కొనసాగిస్తున్న అరాచకానికి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. చంద్రబాబు పర్యటిస్తున్న ప్రాంతాలకు వచ్చి గలాటా సృష్టించి దాడులకు పాల్పడుతున్న వైసిపి వారికి సహకరిస్తూ టిడిపి కార్యకర్తలు, నాయకులే దాడులకు పాల్పడ్డారని తప్పుడు కేసులు బనాయిస్తున్న దారుణాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. నారా లోకేష్ పాదయాత్రలో అడుగడుగునా అడ్డంకులు కల్పిస్తున్న పరిస్థితులు గమనిస్తుంటే జగన్మోహనరెడ్డిలో భయం రోజురోజుకు పెరిగిపోతుందనేది సుస్పష్టం అవుతుందన్నారు. మరీ నీచంగా పోలీసులు అర్ధరాత్రులు యువగళం క్యాంప్ సైట్‌కు వచ్చి వంటలు వండేవారిని, క్యాంప్ నిర్వహించే వారిని, పాదయాత్ర సజావుగా జరుగడానికి నియమించుకున్న వాలంటీర్లను అరెస్ట్ చేశారంటే వీరిలో ఎలాంటి రాక్షస ప్రవృత్తి ఉందో తేటతెల్లం అవుతుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు జగన్మోహనరెడ్డిని ఎప్పుడు వదలించుకుందామని ఎదురు చూస్తున్న విషయాలను గమనించి తన రాక్షస పరిపాలనను శాశ్వతం చేసుకునేందుకు దుర్మార్గంగా వ్యవహారిస్తున్నారని, ప్రశ్నించి వారిని టార్గెట్ చేస్తూ అరెస్ట్‌చేసి అక్రమ కేసులు బనాయిస్తున్నారని ధ్వజమెత్తారు. కరెంటు కోతలతో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సమస్యలు పెరిగిపోతుంటే ఏమాత్రం బాధ్యత వహించకుండా అరాచకాలతో అధికారం కాపాడుకోవాలని ప్రయత్నించటం హేయమైనదన్నారు. వైసిపి దుర్మార్గాలను ఎదుర్కొని లోకేష్ ముందుకు వెళుతున్నారని ఇప్పటికే 2,800ల కి.మీ పాదయాత్ర అత్యంత సాహసోపేతంగా లోకేష్ నిర్వహిస్తున్నారని 4 వేల కి.మీ పాదయాత్రను దిగ్విజయంగా పూర్తిచేయటం ఖాయమన్నారు. వైనాట్ 175 సీట్లు అంటున్న జగన్ నీకు 175 వ్యతిరేకంగా వచ్చే పరిస్థితిని గమనించలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. ఓడించటమే కాదు చొక్కా చింపి బజార్ల వెంట తరిమివేసే పరిస్థితులను ప్రజల చేత తొచ్చుకోవద్దని జగన్మోహనరెడ్డికి హితవు పలికారు. కాగా సమావేశంలో ఎన్‌టి ఆర్ జిల్లా అధికార ప్రతినిధి తూళ్ళూరు వెంకటేశ్వర్లు కూడా పాల్గొన్నారు.

## ఇండియా పేరు భారత్‌గా మారిస్తే స్వాగతిస్తా - మంత్రి రోజా

**తిరుమల,సెప్టెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** మనదేశంపేరును ఇండియా నుండి భారత్‌గా మారుస్తున్నారనే అంశంపై పెద్దఎత్తున



చర్చజరుగుతోందని, ఇండియా పేరును భారత్‌గా మారిస్తే మంచిదేనని రాష్ట్ర పర్యాటక, క్రీడలశాఖ మంత్రి ఆర్‌కె రోజా చెప్పారు. ఆంగ్లంలో ఇండియా అని పిలవడం కంటే మన భాషలో భారత్ అని పిలవడం బాగుంటుందని ,ఇది నా అభిప్రాయం అన్నారు. భారత్‌గా మారిస్తే స్వాగతిస్తానని తెలిపారు. తిరుమల శ్రీవారిని బుధవారం ఉదయం ఆమె దర్శించుకున్నారు. ఆలయం వెలుపల ఈ విషయంపై తన అభిప్రాయం వెల్లడించారు.



సమావేశంలో మాటా్లడుతున్న విహెచ్‌పి ప్రధాన కార్యదర్శి మిలింద్ పరాండే

## తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి

### కర్నూలులో విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ ప్రధాన కార్యదర్శి మిలింద్ పరాండే

**కర్నూలు విద్య, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** స్థానిక కర్నూలు నందు నంద్యాల చెక్‌పోస్టు వద్ద భరతమాత గుడి అవరణలో విశ్వహిందూ పరిషత్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో విశ్వహిందూ పరిషత్ శతాబ్ది ఉత్సవాలను ప్రారంభించడానికి వచ్చిన విశ్వహిందూపరిషత్ కేంద్రీయ ప్రధాన కార్యదర్శి మిలింద్ పరాండే విచ్చేశారు. వారు మాట్లాడుతూ భారతదేశంలో మెజార్టీ ప్రజలుగా ఉన్న హిందువులు పాటించే సనాతన ధర్మం కరోనా వైరస్ లాంటిందని దాన్ని పూర్తిగా నిర్మూలించాలని దుర్భాషలాడిన తమిళనాడు క్రీడామంత్రి స్టాలిన్ కుమారుడైన ఉదయనిధి స్టాలిన్‌ను వెంటనే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నామన్నారు. రాజ్యాంగ బద్ధంగా అందరికి ఓట్లను స్వీకరించి మంత్రిగా ప్రమాణం చేసేటప్పుడు అన్ని మతాలను, వర్గాలను సమాన దృష్టితో చుస్తానని ప్రమాణం చేసిన ఉదయనిధి ఈరోజు హిందూ మనోభావాలను దెబ్బతినేలా తీవ్రమైన వ్యాఖ్యాలు చేయడం గర్హనీయమని అన్నారు. ఈయన ఈ వ్యాఖ్యాలు చేసేటప్పుడు అదే సభలో దేవాదాయశాఖ మంత్రి కూడ పక్కనే ఉండి వారిని నివారించకపోవడం దురదృష్టకరమని వారు వాపోయారు. ఈవిషయంపై ఉదయనిధి స్టాలిన్ వెంటనే హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేకుంటే దేశవ్యాప్తంగా ఉద్యమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. అయోధ్య భవ్యరామమందిరం వేగంగా జరుగుతుందని 2024 సంక్రాంతి తరువాత జనవరి 16 నుంచి 24 తేదిల మధ్యలో గర్భాలయంలో మూలవిరాట్ మహాప్రాణ ప్రతిష్ట కార్యక్రమం దేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులంతా గర్వించేలా ఈప్రతిష్ట కార్యక్రమం నిర్వహించబడుతుందని వారు తెలిపారు. విశ్వహిందూపరిషత్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేశవ్యాప్తంగా భజరంగ్‌దళ్ అధ్వర్యంలో "శౌర్య జాగరణ యాత్ర" పేరుతో యువకుల్లో దైవభక్తి, దేశ భక్తి పెంచడం యువత వ్యసనాలకు దూరంగా ఉండడానికి ప్రొత్సహించడం స్వతంత్ర్య సంగ్రామంలో తమ అసువులు బాసిన వీరులను తలుచుకొని వారితే ప్రేరణ పొందడం వంటి విషయాల కోసం ఈ యాత్ర నిర్వహించబడుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 80 శాతం గ్రామాలకు చేరుకునేలా ఈయాత్ర నిర్వహణ ఉంటుందని వారు కొనియాడారు. విశ్వహిందూ పరిషత్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా నేడు కృష్ణాష్టమి నుండి 2024లో వచ్చే కృష్ణాష్టమి వరకు సంవత్సరం పాటు షష్టి శ్రీ ఉత్సవాలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించబోతామని సమస్త గతంగా విస్తృతస్థాయిలో కార్యకర్తల జట్లను ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నాలు సాగుతాయని, ప్రస్తుతం దేశంలో ఉన్న 76 వేల కమిటీలను లక్ష కమిటీలుగా పెంచేలా యోజన చేయడం జరిగిందని అలాగే 72 లక్షల మందిగా ఉన్న కార్యకర్తలను కోటి మంది కార్యకర్తలుగా పెంచే ప్రయత్నం చేస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 4500 సేవా ప్రకల్పాలను 8 వేల సేవా ప్రకల్పాలుగా పెంచాలని దేశంలో 400 సేవా జిల్లాలను రెట్టింపు చేయాలని సంకల్పం చేశామన్నారు. రాష్ట్రంలో 40 సంవత్సరాలుగా 27 సేవా కార్యాలు ఎస్సీ, ఎస్టీలు నివసించే చోట నిర్వహిస్తామన్నారు. పాఠశాలలో 955 మంది విద్యార్థులు వసతి గృహాల్లో 55 మంది విద్యార్థులకు విశ్వహిందూ పరిషత్ సేవలను అందిస్తుందని వీటి సంఖ్యను మరింత పెంచే ప్రయత్నంలో లక్ష్యంగా తీసుకుంటామన్నారు.



## శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం శ్రీకాళహస్తిలో అంగరంగ వైభవంగా నిర్వహించిన సంబరాలకు స్థానిక శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి, ఆయన తనయ బియ్యపు పవిత్రారెడ్డి, తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి, దేశం పట్టణ అధ్యక్షుడు విజయకుమార్‌నాయుడు ఇతర రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. పట్టణానికి సమీపంలోని శ్రీకృష్ణుని ఆలయంలో వేకువ జాము నుంచి ఆధ్యాత్మిక చింతన చోటుచేసుకుంది. శ్రీకాళహస్తి,సత్యవేడు నియోజకవర్గాలకు సంబంధించిన యాదవ్ కులస్తులు హాజరయ్యారు. శ్రీకాళహస్తిలో కృష్ణాష్టమి సంబరాలుమిన్ను ముట్టాయి. అంగరంగ వైభవంగా ఊరేగింపులు జరిపారు.ఊరేగింపు ఆలయం నుంచి ప్రారంభించారు. మొదటి సారి శ్రీకృష్ణభగవానుని విగ్రహాన్ని సప్పరంలో ఏర్పాటు చేసి ఘనంగా ఉత్సవం జరిపారు.ఊరేగింపును ఎపి ఎన్‌జిఒ నాయకుడు చెంచురత్నం యాదవ్,డాక్టర్ చంద్రశేఖర్, హారియాదవ్,చిర్రినాగేశ్వరరావు,గోపాల్ యాదవ్‌ల సారధ్యంలో ఊరేగింపు జరిపారు. ఆసుపత్రి రోడ్డు, ఆర్‌టిసి సర్కిల్, పాత వరదయ్యపాళెం రోడ్డు, సినిమావీధి, నగరి వీధి, బజారువీది, తేరువీధి, నెహ్రూవీధుల మీదుగా సాగింది.గతంలో ఎన్నడూ లేని విధంగా సంప్రదాయ నృత్యాలు, కోలాటాలు,నాట్యాలు చేస్తూ, బ్యాండుమేళాలు,తప్పెట్ల మోతలతో దద్దరిల్లింప జేసారు.యువకులు నాట్యాలు చేస్తూ ఊరేగింపు సాగించారు.ఎలాంటి ఇబ్బందు ల్లేకుండా సిఐ అంజూయాదవ్ పర్యవేక్షణలో భారీ బందోబస్తుతో ఊరేగింపు సాగింది.

## ఇంద్రకీలాద్రిపై శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో బుధవారం శ్రీ కృష్ణాష్టమి పర్వదినమును పురస్కరించుకొని ఆలయ వైదిక, అర్చక సిబ్బంది శ్రీ అమ్మవారి ప్రధానాలయంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ భగవానులకు షోడశోపచార పూజలు, నివేదనలు, కర్పూర హారతులు, నీరాజన మంత్ర పుష్పాలు ఇత్యాది పూజాధికాలు నిర్వాహణ అనంతరం గోశాలలో గోవు పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్‌బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, చింకా శ్రీనివాసరావు పాల్గొన్నారు. సాయంత్రం 6.30 నుండి 7 గంటల వరకు దేవస్థాన పండితులచే పురాణ ఉపన్యాసం చేశారు.

## ఖబడ్దార్ లోకేష్.. రక్తపాతం సృష్టిస్తే చూస్తూ ఊరుకోం

### - తనిఖీలు తర్వాతే పాదయాత్ర కొనసాగింపు
### - యువగళంలో ఘటనలపై డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



**తాడేపల్లిగూడెం,సెప్టెంబర్06,ప్రభాతవార్త** ఖబడ్దార్... లోకేష్....అంటూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. పచ్చని ప్రశాంత పశ్చిమగోదావరి జిల్లాకు వచ్చి రక్తపాతం సృష్టిస్తే చూస్తూ ఊరుకోమని తెగేసి చెప్పారు. పాదయాత్రలో పాల్గొంటున్న ప్రతీ ఒక్కరినీ తనిఖీలు చేసిన తర్వాతే పాదయాత్రను కొనసాగించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. చంద్రబాబు అరెస్టు కావడమే కాదు జైలుకు వెళ్లడం కూడా ఖాయమని స్పష్టం చేసారు. అవినీతి కేసుల్లో చంద్రబాబుతో పాటు లోకేష్ కు కూడా జైలు తప్పదన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యువగళం పేరుతో లోకేష్ నిర్వహిస్తున్న పాదయాత్రలో వరుసగా చోటు చేసుకుంటున్న ఘటనలపై డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోకి పాదయాత్ర ప్రవేశించినప్పటి నుంచి మొన్న బువ్వనపల్లి, నిన్న భీమవరంలో జరిగిన ఘటనలను ఆయన తీవ్రంగా ఖండించారు. బువ్వనపల్లిలో సామాన్యులను యువగళం వాలంటీర్లు చావగొట్టడం, భీమవరం సమీపంలోని తాడేరు వద్ద రాళ్లు రువ్వి సామాన్యుతో పాటు పోలీసులను సైతం గాయాలకు గురి చేయడం లోకేష్ లోని క్రిమినల్ మనస్తత్వాన్ని బయట పెట్టిందన్నారు. పాదయాత్ర చేసేవాడు వివిధ వర్గాలకు చెందిన సామాన్య జనాలను కలిసి వారి కష్ట సుఖాలు తెలుసుకోవాలి గాని కిరాయి మూకలను వెంటేసుకుని దండయాత్ర చేయడం ఏమిటని మంత్రి కొట్టు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అయినా పాదయాత్ర లో వందలు, వేల మంది కిరాయి గూండాలు, రౌడీలు, అల్లరి మూకలను కూడా తిప్పుకోవడం ఏమిటని ప్రశ్నించారు.

## ప్రతి ఒక్కరు రైతులకు అండగా ఉండాలి

### త్రిదండి అహోబిలం జీయర్ స్వామి

**విజయవాడ,సెప్టెంబర్6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి ఒక్కరు రైతులకు అండగా ఉండాలని త్రిదండి అహోబల జీయర్ స్వామి అభిభాషించారు. సామాన్యుల ఆహారం మొదలు గుడి పెట్టే నైవేద్యం వరకు వినియోగించే పదర్ధాలు రైతులు పండించేవేనన్నారు.బుధవారం మిషన్ కర్షదేవోభవ అవగాహన కార్యక్రమాన్ని విజయవాడ శివారుల్లో సీతానగరం చిన్న జీయర్‌స్వామి వేద పాఠశాల సమీపంలోని విజయ కీలాద్రి క్షేత్రంలో నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ ప్రతి రోజు ఈ సమయంలో సుందరకాండ ప్రవచనం జరుగుతుందన్నారు.రైతుల సంక్షేమం కోసం చేస్తున్న కర్షకదేవో భవ అవగాహన సదస్సు మరింత సుందరమైందన్నారు.వేదం.పురాణాల్లో అన్నం ఆహార తదితర పదార్ధాల ప్రభావం మనుషులపై ఎలా ఉంటుందో స్వామిజీ వివరించారు. [illegible] అహమన్నం,అహమన్నం అనే పదాలకు వివరణ ఎలా ఉన్నదో తెలియచేసారు.మిషన్ కర్షదేవోభవ జాతీయ చైర్మన్ ఆడారి కిశోర్‌కుమార్ ప్రసంగించిన అనంతరం మిషన్ కర్షదేవోభవ పోస్టర్‌ను త్రిదండి అహోబిలం జీయర్ స్వామి ఆవిష్కరించారు.

# అనంతపురంలో బిందు, తుంపర సేద్యాలే శరణ్యం!

### -50వేల ఎకరాల్లో సామూహిక బిందు, తుంపర సేద్యం ప్రారంభిస్తే వైఎస్సార్సీ నాశనం చేసింది
### -సంపద సృష్టించడంపై దృష్టి పెట్టకుంటే కరవు కాటకాలతో రైతులు దివాలా దీసే పరిస్థితి వస్తుంది
### -పి.కౌకుంట్లవద్ద పంట పొలంలో మీడియాతో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



కౌకుంట్లవద్ద హంద్రీనీవా కాలువతో సెల్ఫీ తీసుకొంటున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**ఉరవకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా సస్యశామలం కావాలంటే బిందు, తుంపర సేద్యాలే శరణ్యమని వాటిపై వైసీపీ ప్రభుత్వం దృష్టి సారించకుండా కరువు కాటకాలు, పేదరికాన్ని పెంచి పోషిస్తోందని మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా ఉరవకొండ మండల పరిధిలోని పి.కౌకుంట్లలో జరిగిన పయ్యావుల కేశవ్ తనయుడు పయ్యావుల విక్రమ్‌సింహా వివాహ రిసెప్షన్‌కు హాజరైన ఆయన గ్రామ సమీపంలో హంద్రీనీవా కాలువ నీటితో బిందు సేద్యం ద్వారా సాగు చేస్తున్న కంది పంటను పరిశీలించి అక్కడే మీడియాతో మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వం హయాంలో తాను 50వేల ఎకరాలకు సామూహిక బిందు, తుంపర సేద్యం అందించేందుకు ప్రాజెక్టును తీసుకొస్తే దాన్ని వైసీపీ ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. నాడు తాము ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్‌వల్ల నేడు రైతాంగం కొంత నిలుదొక్కుకోగలిగారన్నారు. దాన్ని వైసీపీ ప్రభుత్వం కొనసాగించలేదన్నారు. హంద్రీనీవా కాలవ పక్కనే డ్రిప్, తుంపర సేద్యం ద్వారా పంటలు పండించుకొంటున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు ఒక్క ఎకరాకు కూడా డ్రిప్, స్ప్రింక్లర్లు ఇవ్వలేదన్నారు. కేంద్రం ఇచ్చిన మైక్రో ఇరిగేషన్‌కు కూడా సహకారం అందించలేదని 40 నుండి 50శాతం కేంద్రం నిధులిస్తే దానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వలేదన్నారు. తాను హంద్రీనీవా కాలువను వెడల్పు చేయాలని పనులు ప్రారంభించి జీఓ ఇచ్చి 45శాతం పనులు పూర్తీ చేస్తే నాడు ఏదో చేస్తామని కథలు చెప్పినవారు నేడు దాని గురించి పట్టించుకోవడంలేదన్నారు. హంద్రీనీవా కాలువకు ఎవరెంత ఖర్చు పెట్టారో చెప్పాలన్నారు. ఉండే వనరులను వినియోగించుకొని తద్వారా సంపద సృష్టించడం టీడీపీ ప్రభుత్వానికే తెలుసని దానిపై ఈ ప్రభుత్వం దృష్టి పెట్టడంలేదన్నారు. రైతులకు వివిధ పద్ధతుల ద్వారా సాగునీరు ఇస్తే ఈ భూముల్లోనే బంగారం పండిస్తారని లేకపోతే కరువు కాటకాలు ఏర్పడుతాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రైతులు కరువు కాటకాలకు గురై ఆర్థికంగా దివాలా తీసే పరిస్థితులు నేడు కనబడుతున్నాయన్నారు. విండ్ ఎనర్జీకు తానే శ్రీకారం చుట్టానన్న చంద్రబాబు దానికోసం ప్రత్యేకమైన పాలసీను తెచ్చానని దీంతో ఈ ప్రాంతంలో రైతుల భూములకు విలువ పెరిగిందన్నారు. గ్రీన్ ఎనర్జీవల్ల చాలావరకు పొల్యూషన్‌లేని కరెంటు వస్తుందన్నారు. మైక్రో ఇరిగేషన్, హంద్రీనీవా, విండ్ ఎనర్జీ, సోలార్ ఎనర్జీలు ఇవీ చేయాల్సిన విధానాలని ఇలా వ్యవస్థలను నిర్వీర్యం చేయడం కాదని ఎద్దేవా చేశారు. ఇలాంటి మంచి పనులు చేయకుండా తప్పుడు విధానాలు చేస్తూ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని పూర్తిగా నాశనం చేసే పరిస్థితులకు రావడం చాలా దారుణమన్నారు. సోలార్ ఎనర్జీ పెట్టిన వారు వాటాల కోసం వైసీపీ నాయకులు భయంకరమైన వేధింపులతో పారిపోయారన్నారు. హంద్రీనీవా ఎక్కడికక్కడ మోండి కేసిందన్న చంద్రబాబు జిల్లాకు నీళ్ల వస్తే రైతాంగం ఎంతో అభివృద్ధి చెందుతారన్నారు. కష్టపడే రైతాంగం భూములకు నీళ్ల ఇస్తే రైతులు కోట్ల రూపాయలు సంపాదిస్తారని లేకుంటే రైతులు చితికిపోయే పరిస్థితి వస్తుందన్నారు. ఆయన వెంట మాజీ మంత్రులు కాలువ శ్రీనివాసులు, పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ, జిల్లా అధ్యక్షుడు బి.కె.పార్థసారధి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వంలో ఈర్ష్య, భయం మొదలైంది

### టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య



పోలీసు అధికారికి వినతి పత్రం అందజేస్తున్న వర్ల రామయ్య,ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, బొండా ఉమామహేశ్వరరావు, నక్కా ఆనంద్‌బాబు తదితరులు

**అమరావతి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** యువగళం పాదయాత్రను చూసి ప్రభుత్వంలో ఈర్ష్య, భయం మొదలైందని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు.బుధవారం డిజిపి కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చిన అనంతరం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర పోలీసు వ్యవస్థ రోజురోజుకీ నవ్వులపాలు అవుతోందని అన్నారు. ఎందుకిలా అవుతోందని డిజిపి ఏమైనా ఆలోచిస్తున్నారా? అని అన్నారు. ఫిర్యాదిదారులు పోలీసు స్టేషన్‌కు వెళ్లాలంటనే భయపడతున్నారని అన్నారు. తమకు న్యాయం జరుగుతుందా? లేక పోలీసులు, అధికార పార్టీ వారితోకుమ్మక్కై కేసులు పెడతారా? అన్న భయంతో ఉన్నారని అన్నారు.. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగిన యువగళం పాదయాత్రలో భీమవరంలోనే సమస్యలు వచ్చాయన్నారు.. లోకేష్‌ను చూడాలని, అతనికి మద్దతు తెలపాలని పాదయాత్రకు జనం తండోపతండాలుగా వస్తున్నారని, దాంతో ఈ ప్రభుత్వానికి కన్నుకుట్టిందన్నారు. ఈ ప్రభుత్వం పాదయాత్రపై ఈర్ష్యపడిందని, భయపడిందన్నారు యువగళం పాదయాత్రకు సంబంధించి పోలీసులు అనుమతించిన రూట్‌లో వైకాపా వారు ఫ్లెక్సీలు ఎలా కడతారని ప్రశ్నించారు?. వైకాపా ఫ్లెక్సీలను పోలీసులు ఎలా అనుమతిస్తారని అన్నారు.. అక్కడ కట్టే ఫ్లెక్సీలు తీసేయాలని మావాళ్లు అంటే, వాళ్లపై రాళ్లేశారని, టిడిపి వాళ్లకు, యువగళం వాలంటీర్లకు రాళ్ల తగిలి గాయాలైతే వారిపైనే 307 కింద కేసులు పెడతారా? అని ప్రశ్నించారు.తెల్లవారుజామున దాడిచేసి 50 మంది వాలంటీర్లను బలవంతంగా తీసుకెళతారా? అని అన్నారు.. ఏం కేసని అలా తీసుకెళ్లారని అన్నారు. లోకేష్ వేస్తున్న ప్రతి అడుగు ఈ ప్రభుత్వాన్ని అధ: పాతాళానికి తొక్కేస్తుందని అన్నారు. పాదయాత్ర సాగకుండా చేయాలన్న ప్రభుత్వ కుట్రలు సాగవన్నారు యువగళం పాదయాత్రలో జరిగిన, జరుగుతున్న పరిణమాలను గమనించి, తగిన చర్యలు తీసుకోవాలని డిజిపిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని భావించి తాము మెయిల్ [illegible] స్పందించలేదని, మేం ఇవాళ డీజీ కార్యాలయానికి వెళ్లాలనుకుంటే ముట్టడించటానికి వస్తున్నామని పోలీసులు వారికి వారే అనుకుని టిడిపి నేతలను గృహనిర్బంధంలో ఉంచారన్నారు. వందలాది పోలీసులను కాపాలా పెట్టి ప్రజలకు ఇబ్బంది కల్గించారన్నారు. తాము ఇచ్చిన వినతి పత్రాన్ని డిజిపి కార్యాలయంలో ఎవరూ తీసుకోలేదని, మంగళగిరి డిఎస్పీ తీసుకున్నారని తెలిపారు. ఓడిపోతున్నామని, ప్రజలు ఛీ కొడుతున్నారని తెలిసే ఈ ప్రభుత్వం ఇలా చేస్తోందన్నారు. అరాచకపాలనకు స్వస్తిపలకటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నరని అన్నారు. టిడిపి కార్యకర్తలు, వాలంటీర్ల తరపున కోర్టులో వాదించటానికి న్యాయవాదులను నియమించామన్నారు. అడ్డగోలుగా వ్యవహరిస్తున్న పోలీసులపై భవిష్యత్‌లోకచ్చితంగా చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. సమావేశంలో తెదేపా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మాజీ మంత్రి, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ప్రసంగించారు.



## లోకేష్ పాదయాత్రలో పోలీసులు నోటీసులు

### వాలంటీర్ల అరెస్ట్ భీమవరంలో ఉద్రిక్త పరిస్థితి

**పాలకోడేరు(గణపవరం)ప్రభాతవార్త.సెప్టెంబరు6** పశ్చిమలో లోకేష్ పాదయాత్ర రకరకాల మలుపులు తిరుగుతుంది ఆయన రెచ్చగొట్టే ధోరణిలో మాట్లాడుతున్నారని వాహనాల సంఖ్యను పెంచారని తదితర ఆరోపణలపై లోకేష్‌కు భీమవరం రూరల్ సీఐ నాగమురళిప్రసాదు ఇచ్చేందుకు ప్రయత్నించారు.అయితే లోకేష్ వీటినీ తీసుకునేందుకు అంగీకరించాలేదు.రూట్ మ్యాప్ ప్రకారమే తీను పర్యటిస్తున్నానని ఏలాంటి చట్టవ్యతిరేఖ పనులు చేయడం లేదని తనపై చర్యకు అవకాశలులేవని ఆయన తన వాదనను పోలిసులుకు వినిపించారు.ఈ యాత్రలో మరో మలుపు భీమవరం ప్రాంతంలోనే వెన్నంటి ఉండి పలు విధులు నిర్వహించే వాలంటీర్లుదాదాపు 50మందిని భీమవరం టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకోన్నారురెండు బస్సుల్లో వారినితీసుకోవెళ్లి రోయ్యల కంపెనీకి చెందిన గోడౌన్‌లో ఉంచినట్లు ఈ సందర్భంగా వారిని కొట్టినట్లు ఆరోపణ పోలీసులు తమను హీనంగా చూసారని కొట్టారని టిడిపి నేతల వద్దవాలంటీర్లు వాపోయారు.ఈ సంఘటనతో తెటుగుదేశం పార్టీ నాయకులు దేవినేని ఉమా,కె.రవింద్ర,గన్ని వీరాంజనేయులు పాల్గోన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాన్యుని చెంతకు చేర్చటమే లక్ష్యం : ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ



**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాన్యుని చెంతకు చేర్చటమే లక్ష్యంగా తిరుపతి ఐఐటి పని చేస్తుందని డైరెక్టర్ ప్రొఫేసర్ కేయన్ సత్యనారాయణ అన్నారు.బుధవారం ఏర్పేడులోని తిరుపతి ఐఐటిలో 29వ అంతర్జాతీయ ఫ్యాబ్రికేషన్స్ అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ అనే అంశంపై మూడు సమావేశాలను ఆయన ప్రారంభించారు.దేశ విదేశాల నుంచి 15 ప్రముఖ కంపెనీలు సారధ్యంలో ముఖాముఖి చర్చలు సమావేశాలు నిర్వహించారు. జాతీయ సమావేశాలకు సత్యనారాయణ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ డిఆర్‌డిఓ ఎపివిఎస్ ప్రసాద్ జ్యోతి ప్రజ్వాలన చేసారు.ఈ సమావేశాలకు 30 దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.దేశ వ్యాప్తంగా ఉన్న 15 ఐఐటిలు,ఎన్‌ఐటిలు,ఇస్రో, డిఆర్‌డిఓలాప్స్ తదితర ప్రముఖ కంపెనీల ఇంజనీర్లు పాల్గొన్నారుమూడు రోజుల జాతీయ సెనినార్‌ను ప్రారంభించిన డైరెక్టర్ ప్రొఫేసర్ సత్యనారాయణ మాట్లాడుతూ నేడు మారుతున్న వాతావరణంతో సామాన్యునికి కూడా సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమన్నారు. క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసిన తాము ఈ విజ్ఞానాన్ని సామాన్యులకు అందజేయుటకు ప్రయత్నిస్తున్నట్లు వివరించారు.విద్యార్థులకు చదువులతో పాటు సామాజిక అవగాహనను కల్పించుటకు తీర్చి దిద్దుతున్నట్లు వివరించారు. తిరుపతి ఐఐటిని జాతీయ అంతర్జాతీయ స్థాయి సామర్థ్యాలతో తీర్చి దిద్ది దేశంలోనే తిరుపతి ఐఐటి అంటే నెంబర్ వన్ లా తీర్చి దిద్దుటకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రతి నెల ఏదో ఒక సెమినార్‌ను నిర్వహిస్తున్నామని విద్యార్థులకు అన్ని రంగాల్లో విజ్ఞానం అందించుటకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రస్తుతం మెకానిక్ విభాగంలో మూడు రోజుల అంతర్జాతీయ సెమినార్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఆయా కంపెనీలు,ప్రభుత్వ రంగ సంస్థలు వివిధ ఉత్పత్తులు టెక్నాలజీని ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలనే అంశంపై చర్చలు జరుగుతాయని తెలిపారు.

## వార్తలు మీరు ఆపితే ఆగే రోజులు పోయాయి చంద్రబాబు:ఎంపి విజయసాయిరెడ్డి

**సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** మేం కూయకపోతే తెల్లారదు...అని భ్రమపడే చంద్రబాబు గారి పచ్చమీడియా కోళ్ళు ఇకనైనా వాస్తవాలు గ్రహించాలి. తమ యజమాని అక్రమ కమిషన్ల సొమ్ము రూ118 కోట్లకు సంబంధించిన వార్తలు రాయకుండా ఆపారు. కాని శివుడి మూడో నేత్రం వంటి షోషల్ మీడియా దేశమంతా చాటింపు చేసింది. మీరు ఆపితే ఆగే రోజులు పోయాయని ఇప్పటికైనా గ్రహించండి చంద్రబాబునాయుడు అనుకూల మీడియా బాసులూ..అని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు.-సాక్ష్యాధారాలు లేకుండా నేరాలు చేయడం, వెన్నుపోటు పొడవడం బాబుగారికి వెన్నతో పెట్టిన విద , కానీ కాలం బలమైనది, వ్యవస్థలను జీవితాంతం మేనేజ్ చేయగలిగారుకానీ, ఇక మీకు శిక్ష అనుభవించే కాలం దగ్గరపడిందన్న తత్వం భోధపడినట్టుందికాదా:చేసిన తప్పులు ఏదో ఒక సమయంలో వెంటాడతాయని చంద్రబాబుకి బాగాతెల్సు.

## రైతు సాధికారత సంస్థ కార్యనిర్వాహక వైఎస్ చైర్మన్ తల్లం విజయకుమార్‌కు డాక్టర్ ఎమ్మెస్ స్వామినాథన్ అవార్డు



ఎంపి కనిమెళి కరుణానిధి చేతుల మీదుగాడాక్టర్ ఎమ్మెస్ స్వామినాథన్ అవార్డు అందుకుంటున్న రైతు సాధికారత సంస్థ కార్యనిర్వాహక వైఎస్ చైర్మన్ తల్లం విజయకుమార్

**విజయవాడ,సెప్టెంబరు6, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రైతు సాధికార సంస్థ కార్యనిర్వాహక వైఎస్ చైర్మన్ తల్లం విజయకుమార్ కు డాక్టర్ ఎమ్మెస్ స్వామినాథన్ అవార్డు-2023అవార్డు లభించింది.ప్రపంచవ్యాప్తంగా పర్యావరణఫ పరిరక్షణకు అత్యున్నత సేవలను అందించే వారికి చెన్నయి ఈస్ట్ రోటరీ క్లబ్బు ఈ అవార్డును అందిస్తోంది.రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ దోహదం చేస్తున్న నేపథ్యంలో విజయకుమార్ ఈ అవార్డు లభించింది.ఈ అవార్డు ప్రధానోత్సవం చెన్నయిలో బుధవారం జరిగింది.ఎంపీ కనిమెళి కరుణానిధి చేతుల మీదుగా రాష్ట్ర రైతు సాధికార సంస్థ కార్యనిర్వహక వైఎస్ చైర్మన్ విజయకుమార్ డాక్టర్ ఎమ్మెస్ స్వామినాథన్ అవార్డు-2023 అవార్డును అందుకున్నారు.ఈ అవార్డును అందుకున్న విజయకుమార్ 33 ఏళ్ళ పాటు ఆయన వివిధరంగాల్లో సేవలను అందించారు.ఆంధ్రప్రదేశ్ బాగస్వామ్య సాధికార సంస్థ ద్వారా ప్రకృతి వ్యవసాయంను ప్రోత్సహిస్తున్నారు.



బుధవారం హైదరాబాద్‌లో ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య

## ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

### వేలాదిమంది విద్యార్థులతో భారీ ప్రదర్శన, మహాధర్నాలో ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ చదివే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు గత రెండు సంవత్సరాలుగా ఉన్న ఐదు వేల కోట్ల ఫీజుల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో వైన్ షాపులు, బెల్ట్ షాపులు వద్దు, విద్య కావాలి అంటూ నినదిస్తూ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వేలాదిమంది విద్యార్థులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మహాధర్నా కార్యక్రమంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఫీబకాయిలు ఉన్నందున కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై వత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, తక్షణమే ఫీబకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మరో 119 బీసీ గురుకుల పాఠశాలలను మంజూరు చేయాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క బీసీ విద్యార్థికి గురుకులాలలో సీటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 295 బీసీ కాలేజీ హాస్టళ్లకు, 321బీసీ గురుకుల పాఠశాలలకు ఒక్కదానికి కూడా సొంత భవనాలు లేవని ధ్వజమెత్తారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షం రాబోయే ఎన్నికలలో ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాష్ట్ర బీసీవిద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ మహాధర్నాలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, బర్క కృష్ణ, అనంతయ్య, నందగోపాల్, రాజ్‌కుమార్, రాజేందర్,మల్లేష్‌యాదవ్, శివముదిరాజ్, బలరామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఎం.పురుషోత్తమాచార్యను ఘనంగా సత్కరిస్తున్న రమణాచారి, అనిల్‌కుర్మాచలం, సత్యనారాయణ, వైద్యశ్రీ తదితర అతిథులు

## శాస్త్రీయసంగీతంలో జాతీయ అవార్డు అభినందనీయం

### తెలంగాణ ఎఫ్‌డిసి చైర్మన్ అనిల్ కూర్మాచలం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక, సత్యశా భారతి సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు వెలుగుల గీతాలలో శాస్త్రీయ సంగీతం, ఫిలిమ్ క్రిటిక్ విభాగంలో జాతీయ అవార్డును సాధించడం, అభినందనీయమని రవీంద్రభారతిలో సమావేశంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి. రమణాచారి, విశిష్ట అతిథులు తెలంగాణ రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ అనిల్ కూర్మాచలం, ప్రముఖ కవి, రచయిత డా. వడ్డేపల్లికృష్ణ, సరస్వతి ఉపాసకుడు దైవజ్ఞశర్మ, సత్యశాభారతి వ్యవస్థాపక అధ్యక్షుడు జి.సత్యనారాయణ, అశ్విని కుమార్ తదితరులతో కలిసి జాతీయ అవార్డు విజేత డా. ఎం.పురుషోత్తమాచార్యను ఘనంగా సత్కరించి ఆయన్ను ప్రశంసించారు. సత్యశామండలు తెలుగు సినీగీతాల-శాస్త్రీయసంగీతం-విశ్లేషణ గానం పాసకంటి దక్షిణామూర్తి, డా.ఎం. పురుషోత్తమాచార్యులు కావించి ఆహూతులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు,ప్రధానకార్యదర్శులు రఘురాం, యదుమోహన్‌లు పాల్గొన్నారు.

## కవిత లేఖలకు కౌంటర్ ఇచ్చిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

### మహిళలకు బిఆర్ఎస్ టికెట్లు ఇచ్చిన తరువాత మాట్లాడాలన్న మంత్రి

**హైదరాబాద్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలలో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని అన్ని రాజకీయ పార్టీలకు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖలు రాసింది. ఈ నేపథ్యంలో కవిత బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. రిజర్వేషన్ బిల్లులో పేర్కొన్న ప్రకారం బిఆర్ఎస్ ఎమ్మెల్యేల టికెట్లను మహిళలకు కేటాయించిన తరువాత కవిత మాట్లాడాలన్నారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ల అంశాన్ని అసెంబ్లీలో బిఆర్ఎస్ లేవతనెత్తాలంటూ సెటైర్ వేశారు. ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపులో మహిళలకు రిజర్వేషన్‌ను పాటించిన తరువాతే దానిపై మాట్లాడే హక్కు బిఆర్ఎస్‌కు ఉంటుందన్నారు. ఇటీవల కెసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో కేవలం ఏడుగురు మహిళలు మాత్రమే ఉన్నారన్నారు.

## మహిళా రిజర్వేషన్‌పై మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

### కవితకు వైఎస్ షర్మిల లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** మహిళా రిజర్వేషన్‌పై ముందుకు మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎమ్మెల్సీ కవితను కోరారు. ఈమేరకు ఒక బహిరంగ లేఖ రాసారు. మహిళా బిల్లుకు మద్దతూ కోరుతూ మీరు రాసిన లేఖ అందిందిందని, అయితే తెలంగాణలో మహిళలకు న్యాయం చేయకుండా ఈ పోరాటాన్ని జాతీయ వేదికపై ఎలా తీసుకుని వెళ్తారని ప్రశ్నించారు. మీ పార్టీ పుట్టినప్పటికీ నుంచి ఐదు శాతం కంటే ఎక్కువ సీట్లు కేటాయించలేదన్నారు. మంత్రి వర్గంలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. సిఎం కూతురిగా మీ తండ్రిని ఏనాడు ఈ అంశంపై ప్రశ్నించలేదన్నారు. మీ పార్టీలో, ప్రభుత్వంలో ప్రాధాన్యత ఇవ్వకుండా ఢిల్లీ వేదికగా ఉద్యమం చేయడం హాస్యాస్పదం అన్నారు. తెలంగాణ మహిళా వాదాన్ని మీరు బుజంపైకి ఎత్తుకుంటే మీతో కలిసి పోరాటం చేసే తొలి మహిళలను నేనే అన్నారు. ఇటీవల బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితా మీకు పంపుతున్నానని, ఈ జాబితా చూసి ఢిల్లీ విమానం ఎక్కేముందు మహిళలకు ఎంత శాతం ఇచ్చారో చూసుకోవాలన్నారు. మహాత్మ ఒక మాట చెప్పారు. మీరు చూడాలి అనుకుంటున్న మార్పు, మీ నుంచే మొదలు పెట్టాలన్నారు. ఈ విషయాన్ని మీకు గుర్తుచేస్తున్నా అన్నారు.

## కాంట్రాక్టు లెక్చరర్ల పెండింగ్ జీతాలు చెల్లించండి

### ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయండి

### సిఎం కెసిఆర్‌కు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ లేఖాస్త్రం

**హైదరబాద్,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** కాంట్రాక్టు లెక్చరర్లకు ఐదారునెలలుగా పెండింగ్‌లో వున్న వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి డిమాండ్‌చేశారు. టిపిసిసి అధ్యక్షుడు, మల్కాజిగిరి ఎంపి రేవంత్‌రెడ్డి ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు బహిరంగ లేఖరాశారు. 2014కు ముందు తెలంగాణ కోసం జరిగిన పోరాటంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారని వారికి అపుడు కెసిఆర్ తెలంగాణ ఏర్పాటు కాగానే ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేస్తానని హామీ కూడా ఇచ్చారని 2014లో ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పెట్టారని తెలంగాణ వచ్చినా బిఆర్ఎస్ 9ఏళ్ళుగా పరిపాలిస్తున్నా వారికి రెగ్యులర్ చేయలేదని ఎద్దేవా చేశారు, మే నెలలో రెగ్యులర్ అయిన లెక్చరర్లకు ఏప్రిల్ నెల జీతంఇంకా రాలేదు. విధులు నిర్వర్తించినా జీతాలు రాకపోవడంతో వారు తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈఎంఐలు కట్టుకోవడానికి, ఇంటి అద్దెలు చెల్లించుకోవడానికి, మానసికంగా ఇబ్బంది పడుతున్నారు. దేశభవిష్యత్ క్లాస్‌రూమ్‌లో రూపుదిద్దుకుంటుందని కొఠారి వంటి విద్యావేత్తలు అంటారు. దేశభవిష్యత్ రూపొందించే అధ్యాపకులను వేధించడం మీకు తగదు అని ముఖ్యమంత్రికి తెలిపారు. ప్రతినెల కాంట్రాక్టు లెక్చరర్లకు జీతాలు ఇవ్వండి, రెగ్యులర్ కానీ వారిని రెగ్యులర్ చేయండి.

## నకిలీ బాండ్ పేపర్లు జప్తు: ఇద్దరి అరెస్టు

**హైదరాబాద్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులకు నకిలీ బాండ్ పేపర్లు విక్రయిస్తున్న ఇద్దరు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా పెద్ద మొత్తంలో నకిలీ బాండ్ పేపర్లతో పాటు, బల్దియా పేరిట వున్న నకిలీ మరణ ధృవీకరణ పత్రాలు, ఎంఆర్‌ఓ, విఆర్‌ఓల పేరిట వున్న నకిలీ స్టాంపులు, రెండు సెల్ ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి నరసింహారావు బుధవారం మీడియాకు వెల్లడించారు. పాతబస్తీలోని బహదూర్‌పురా చందూలాల్ బారాదురికి చెందిన మహమ్మద్ సయ్యద్ అజరుద్దీన్ (41) ఓ చిరుద్యోగి. ఇదే సమయంలో ఇతని మిత్రుడు మహమ్మద్ ఇనాయత్ అలి అతయాసక షకీల్ ల (46)లు మంచి మిత్రులు. ఇద్దరు ప్రైవేటు ఉద్యోగులవడం, అంతంతమాత్రంగానే సంపాద న వస్తుండడతో పక్కదారి పట్టారు. ఇద్దరు కలిసి నకిలీ బాండ్ పేపర్లను తమకు తెలిసిన వారి నుంచి సేకరి దం తో పాటు వాటి ద్వారా భూముల స్కాంలకు పాల్పడడం, బల్దియా జారీ చేసే జనన, మరణ ధృవపత్రాలను నకిలి ఇచ్చేవారు. ఇందుకోసం 20, 50, వంద రూపాయల బాండ్ పేపర్లను ఎవరికి అనుమానం రాకుండావాడేవారు. ఇదే సమయంలో ఎంఆర్‌ఓ, విఆర్‌ఓల పేరిట నకిలీ రబ్బర్ స్టాంపులీనే తయారు చేసేవారు. ఈ ముఠాలో వీరితో పాటు జహనుమాకు చెందిన ఫెరోజ్ అనే వ్యక్తి సహకారం కూడా వుంది. కాగా నకిలీ బాండ్ పేపర్లను వీరు అధికధరలకు విక్రయించేవారు. ఇందుకుగానూ దండిగా సంపాదించారు. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అజయ్ కుమార్ నేతృత్వంలోని పోలీసులు మం గళవారం



టాస్క్‌ఫోర్స్ పోలీసులు జప్తు చేసిన నకిలీ బాండ్ పేపర్లు

రాత్రి పక్కా సమాచారంతో దాడిచేశారు. ఈ సందర్భంగా 100 రూపాయల బాండ్ పేపర్ల 109, 50 రూపాయల బాండ్ పేపర్ల 40, 20 రూపాయల బాండ్ పేపర్ల 23, 10 రూపాయల బాండ్ పేపర్ల ఆరు., ఐదు రూపాయల బాండ్ పేపర్ల బాండ్ పేపర్లు ఐదు, రెండు రూపాయల బాండ్ పేపర్ల 1, 75 పైసల బాండ్ పేపర్ల రెండింటిని రెండు నకిలీ మరణ ధృవీకరణ పత్రాలు రెండు సెల్‌ఫోన్లను 20 రబ్బరు స్టాంపులను నకిలీ జప్తు చేశారు.

## తొమ్మిదేళ్ల బాలుడిపై అసహజ లైంగికదాడి

### మసీదులో పనిచేసే వ్యక్తికి 20 యేళ్ల కఠిన కారాగార శిక్ష

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** మసీదులో ప్రార్థనలకు వచ్చిన తొమ్మిదేళ్ల బాలుడిపై అసహజ లైంగిక దాడికి పాల్పడిన అక్కడి ఉద్యోగికి నాంపల్లి 12వ మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు ఐదు వేల రూపాయల జరిమానా విధించింది. 2018 మార్చి 24వ తేదీన ఈ ఘటన జరిగింది. ఫలక్ నుమాకు చెందిన బాధిత బాలుడితో పాటు అతని సోదరుడు సాయంత్రం వేళలో స్థానిక మసీదులో ప్రార్థనలకు వెళ్లేవారు. ఆ రోజున బాధిత బాలుడిని మసీదులో పనిచేసే ఇర్ఫాన్ (27) అనే ఉద్యోగి బలవంతంగా బాత్‌రూం లోకి తీసుకువెళ్లి అసహజ లైంగిక దాడికి పాల్పడ్డాడు. కాగా ఈ ఘటన తరువాత ఒక్కసారిగా తీవ్రంగా అనారోగ్యానికి గురైన ఆ బాలుడు ఇంటికి వచ్చాక కుటుంబసభ్యులు తల్లిదండ్రులు వాకబు చేయగా అతనిపై లైంగిక దాడి జరిగినట్లు తెలుసుకుని దీనిపై వెంటనే ఫలక్‌నుమా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన ఫలక్‌నుమా పోలీసులు నిందితుడు ఇర్ఫాన్‌ను అరెస్టు చేసి అతనిపై ఫోక్సో సెక్షన్ నమోదు చేసి జైలుకు



శిక్షకు గురైన ఇర్ఫాన్

తరలించి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసును అప్పటి ఎసిపి ఫయాజ్, ఆ తరువాత వచ్చిన ఎసిపి రషీద్‌లు స్వయంగా విచారించి కోర్టుకు కావాల్సిన ఆధారాలను అందించారు. ఇదే సమయంలో ప్రస్తుత ఫలక్‌నుమా ఇన్ స్పెక్టర్ రాఘవేంద్ర నేతృత్వంలో పోలీసు బృందం నిందితుడికి కఠిన శిక్ష పడేలా తమవంతు కృషి చేసింది. ఈ కేసుకు సంబంధించిన వాదోపవాదాలు ఐదేళ్లకు పైగా జరిగాయి. దీనిపై 12వ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి అనిత దీనిపై బుధవారం తీర్పు ఇస్తూ నిందితుడు ఇర్ఫాన్‌కు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు ఐదువేల రూపాయల జరిమానా విధించారు. ఇక ఈ కేసును సిటీ కొత్వాల్ ఆనంద్‌తో పాటు సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ స్వయంగా పర్యవేక్షించారు.

## గాలికి తిరుగుతున్న పురపాలక శాఖ మంత్రి

### నాలాల్లో మృత్యువాత పడుతున్నా పట్టించుకోవడం లేదు

### కమీషన్లు, కాంట్రాక్టుల కోసమే పనులు

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** మ్యాన్‌హోల్ మరణాలు, నాలాలు కుంగుతున్న, భవనాలు కూలుతున్న, చెరువుకట్టలు తెగుతున్నా, కుక్కలు స్వైర విహారం చేస్తున్న చేస్తున్న వీటిని ఏమాత్రం పట్టించుకోకుండా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు గాలికి తిరుగుతున్నారని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు కెసిఆర్ కుటుంబ సభ్యులే ఎక్కువ కాలం పురపాలక శాఖకు ప్రాతినిద్యం వహించారన్నారు. కానీ హైదరాబాద్- పరిసరన ప్రాంతాలలో వరదనీటి ఇబ్బందులు తొలగించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అనేక మంది మృత్యువాత పడుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. మంగళవారం నాలుగేళ్ల మిథున్, కొద్ది రోజుల క్రితం మౌనిక, 2021లో ఆనంద్ సాయి, మల్కాజిగిరి సుమేధ సంఘటనలు ఇంకా మరిచిపోలేదన్నారు. 80 సంవత్సరాల వృద్దురాలు ఇలా చాలా మంది మృత్యువాత పడ్డారన్నారు. ఈ ఘటనలన్నింటికి తండ్రి కొడులు, కెసిఆర్, కెటిఆర్



బాధ్యత వహరించాలన్నారు. మిషన్ కాకతీయ గురించి గొప్పగా చెబుతారని, కాని తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో సుందరీకరణ చేసిన పూడిక తీసిన, ఆనకట్టు పదిలం చేసిన పిల్లకాలువలు తవ్వించిన పని నగరంలో ఒక్కటైనా చూపాలన్నారు. మిషన్ కాకతీయ ఓ మిథ్యగా మారిందన్నారు. వానలు పడోద్దని మేయర్ దండం పెట్టుకుంటారని, జరిగిన ఘటనలన్ని వానదేవుడి వల్లేనని నెపం ఆయనపై వేసే పనిలో మున్సిపల్ మంత్రి ఉన్నారన్నారు. హైదరాబాద్ నగరానికి రూ.67వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని చెప్పుకుంటురన్నారు. వర్షం పడితే పడవ లేనిదే బైట అడుగు పెట్టలేని దుస్థితి నెలకొందన్నారు. కేవలం కమిషన్లు, కాంట్రాక్టుల కోసమే పనులు చేస్తున్నారన్నారు. కానీ ప్రజల అవసరాల కోసం నిర్థిష్ట చర్యలు చేపట్టిన దాఖలాలు లేవన్నారు. కుత్బుల్లాపూర్, మియాపూర్, బేగంపేట తదితర ప్రాంతాల్లో మునుగుతున్న కాలనీలే మళ్లీ, మళ్లీ మునుగుతున్నా ఎలాంటి చర్యలు లేవని ప్రభాకర్ పేర్కొన్నారు. చెరువులు ఆక్రమిస్తున్నది, అక్రమ కట్టడాలనున ప్రోత్సహిస్తున్న, భారీ స్థాయిలో అనుమతులు సంపాదిస్తున్నది బిఆర్ఎస్ నేతలు అన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి ఏ మాత్రం దృష్టిపెట్ట డంలేదన్నారు.

## రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్‌కు ఉత్తమ పురస్కారం

### కరీంనగర్ డిసిసిబి, చొప్పదండి పిఎసిఎస్ ఎంపిక

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ (టెస్కాబ్) ఉత్తమ పురస్కారాలకు ఎంపికైంది. అలాగే అపెక్స్ బ్యాంక్ శిక్షణసంస్థ, కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి జాతీయ స్థాయిలో పురస్కారాలు లభించాయి. దేశంలోని ఉత్తమ సహకార బ్యాంకులకు ముంబాయిలోని రాష్ట్ర సహకార బ్యాంకుల జాతీయ సమాఖ్య (నాఫ్స్కాబ్) పురస్కారాలకు ఎంపిక చేస్తోంది. దేశవ్యాప్తంగా 34 రాష్ట్ర సహకార బ్యాంకులు ఉండగా, ఇందులో తెలంగాణ రెండు సంవత్సరాలకు గాను ప్రథమ, ద్వితీయ పురస్కాలను దక్కించుకుంది. ఈ నేపథ్యంలో 2020-21 ఆర్థిక సంవత్సరానికి గాను దేశంలోని ఉత్తమ సహకార బ్యాంకుగా తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్‌ను ప్రథమ పురస్కారానికి, 2021-22 ఆర్థిక సంవత్సరానికి ద్వితీయ పురస్కారానికి రాష్ట్ర సహకార బ్యాంకుల జాతీయ సమాఖ్య ఎంపిక చేసింది. కాగా ప్రతీ ఏటా జాతీయ సమాఖ్య దేశంలోని రాష్ట్ర సహకార, జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు (డిసిసిబిలు), ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పీఏసీఎస్‌లు), సహకార శిక్షణ సంస్థల పనితీరుపై అధ్యయనం చేసి ఉత్తమ ప్రతిభకనపరచిన వాటికి పురస్కారాలను అందిస్తోంది. ఇందులో భాగంగా సహకార శిక్షణ సంస్థల విభాగంలో తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు శిక్షణ సంస్థ 2020-21, 2021-22 రెండు ఆర్థిక సంవత్సరాలకు ప్రథమ పురస్కారాలకు ఎంపికైంది. ఇక దేశవ్యాప్తంగా ఉన్న 351 జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో తెలంగాణలోని కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘాల విభాగాల్లో రాష్ట్రంలోని చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకారపరపతి సంఘానికి ప్రథమ పురస్కారాలకు ఎంపికయ్యాయి.

## పెరిగిన చక్కెర ధర

### నిల్వలపై పరిమితులు విధించే యోచనలో కేంద్రం

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** టమాట, కందిపప్పు ఇలా రోజుకో నిత్యావసరాల ధరలు పెరుగుతుండగా ఇవి ఇప్పుడు తగ్గాయి. అయితే తాజాగా చక్కెర ధరలు పెరిగాయి. చక్కెర ఉత్పత్తి తగ్గిన ప్రభావం ఇప్పటికే ధరలపై కనిపిస్తోంది. కేవలం 15 రోజుల వ్యవధిలో చక్కెర ధరలు 5 శాతానికి పెరగాయి. బుధవారం మెట్రిక్ టన్ను చక్కెర ధర 37,760 రూపాయలు ఉందని మార్కెట్ వర్గాలు వెల్లడించాయి. జూలై 1వ తేదీన రిటైల్ మార్కెట్‌లో చక్కెర సగటు ధర కిలోకు 42.98 రూపాయలు ఉండగా, సెప్టెంబరు 5వ తేదీ నాటికి సగటున కిలో 43.42రూపాయలకు పెరిగినట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఇది మరింతగా 45 రూపాయలకు చేరినట్లు వ్యాపార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న చక్కెర నిల్వలపై పరిమితులు విధించే యోచనలో కేంద్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలియవచ్చింది. దీనిపై వచ్చే వారం నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర అధికారవర్గాలు వెల్లడించాయి. చక్కెర నిల్వలు పడిపోతున్న క్రమంలో రాబోయే పండుగ సీజన్‌లో ధరలు మరింతగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నాయి. ప్రధానంగా దేశంలో సాగు చేసే చెరకుకు సంబంధించి ఈ సారి ఆశాజనకంగా లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తుతోందని అంటున్నాయి. ముఖ్యంగా దేశంలో చెరకు పండించే మహారాష్ట్ర, కర్నాటక తదితర రాష్ట్రాల్లోని ప్రధాన ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో సీజన్‌లో పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందని ఇప్పటికే కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు అంచనా వేశారు. అయితే చక్కెరను తక్కువ ధరకు విక్రయించేందుకు చెరకు మిల్లులు ఆసక్తి చూపించడం లేదని షుగర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్‌జైన్ పేర్కొన్నారు.

## డ్రగ్స్ కేసులో పట్టుబడిన సైబరాబాద్ ఎస్ఐ రాజేందర్ సస్పెన్షన్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 6 ప్రభాతవార్త:** డ్రగ్స్ నిందితుల వద్ద స్వాధీనం చేసుకున్న డ్రగ్స్‌ను పక్కదారి పట్టించి, వాటిని బహిరంగ మార్కెట్‌లో అమ్మేందుకు ప్రయత్నిస్తూ నార్కొటిక్ అధికారులకు పట్టుబడిన సైబరాబాద్ సైబర్ క్రైమ్ ఎస్ఐ రాజేందర్‌ను అధికారులు సస్పెండ్ చేశారు. ఇప్పటికే రాజేందర్‌ను రాయదుర్గం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా, తాజాగా రాజేందర్‌ను సస్పెండ్ చేస్తూ సైబరాబాద్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు ఈ కేసులో మరింత సమాచారం రాబట్టేందుకు రాజేందర్‌ను కస్టడీ కోరుతూ రాయదుర్గం పోలీసులు పిటీషన్ దాఖలు చేయగా, రాజేందర్‌ను రెండు రోజల కస్టడీకి కూకట్‌పల్లి కోర్టు అనుమతించింది. దీంతో రాజేందర్‌ను రెండు రోజుల పాటు రాయదుర్గం పోలీసులు విచారించనున్నారు. సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని సిసిఎస్ విభాగంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రాజేందర్ తనటీమ్‌తో కలిసి గతకొన్ని రోజుల క్రితం ముంబయిలో ఓ డ్రగ్స్ రాకెట్‌ను చేధించారు. అక్కడ నైజీరియన్ వద్ద దొరికిన 1.700 గ్రాముల డ్రగ్స్‌ను పక్కదారి పట్టించిన ఎస్ఐ రాజేందర్, సదరు డ్రగ్స్‌ను బహిరంగ మార్కెట్‌లో డ్రగ్స్ సరఫరాదారులకు విక్రయించేందుకు ప్రయత్నిస్తూ నార్కొటిక్ అధికారులకు పట్టుబడ్డాడు. కాగా రాజేందర్ గతంలో రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సమయంలో లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు పట్టుబడి సస్పెన్షన్‌కు గురయ్యాడు. అనంతరం ఏసిబి కోర్టుపై హైకోర్టులో స్టేతెచ్చుకొని తిరిగి విధుల్లోచేరిన రాజేందర్ మరోసారి డ్రగ్స్ అమ్మేందుకు ప్రయత్నిస్తూ పట్టుబడి మరోసారి సస్పెండ్ కావడం విశేషం.

## సోనియాగాంధీ లేఖలో మహిళా బిల్లు ప్రస్తావన లేకపోవడం బాధాకరం: కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్6:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై ప్రధాని నరేంద్రమోడీకి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ రాసిన లేఖలో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రస్తావన లేకపోవడం బాధాకరమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా తప్పు పట్టారు. అత్యవసరంగా చర్చించాలంటూ సోనియాగాంధీ ప్రతిపాదించిన తొమ్మిదిఅంశాల్లో మహిళా బిల్లును ఎందుకు ప్రస్తావించలేదని సోనియా గాంధీని (ఎక్స్)ట్విట్టర్ వేదికగా కవితప్రశ్నించారు. మహిళా బిల్లుపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని మరోసారి వెల్లడైందన్నారు. చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం ముఖ్యమైన జాతీయ అంశం కాదా? అని కవిత ప్రశ్నించారు. మహిళాబిల్లును కాంగ్రెస్ పూర్తిగావిస్మరిస్తున్నట్లు తేటతెల్లమైందని విమర్శించారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించే ముఖ్యమైన మహిళా బిల్లుపై కాంగ్రెస్‌పార్టీకి చిత్తశుద్దిలేదని నిరూపితమైందని స్పష్టం చేశారు.

## నేడు అంబేద్కర్ విగ్రహం నుంచి జోడో యాత్ర

### యాత్రలో పాల్గొననున్న టిపిసిసి ఛీఫ్ రేవంత్

### జోడో యాత్ర వార్షికోత్సవం ఘనంగా జరపండి

### టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 6ప్రభాతవార్త:** టిపిసిసి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుంచి నెక్లస్ రోడ్ ఇందిరా విగ్రహంవరకు భారత్ జోడో యాత్ర గురువారం జరుగుతుంది. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఏఐసిసి ఇంచార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే తదితరులుపాల్గొంటారు. ఇందిర విగ్రహం వద్ద సభలో ఆయన ప్రసంగిస్తారు. ఏఐసిసి అగ్రనేత రాహూల్‌గాంధీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భారత్ జోడో యాత్ర వార్షికోత్సవం సందర్భంగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పాదయాత్రలు చేయాలని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ ఒక ప్రకటనలో కోరారు. ఏఐసిసి ఆదేశాల మేరకు ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ సూచించిన విధంగా జిల్లాకేంద్రాలు, మండల కేంద్రాలలో సాయంత్రం ఐదు గంటల నుంచి ఆరుగంటల వరకు భారత్ జోడో యాత్ర బహిరంగసభలు జరుపాలని మహేష్ కుమార్‌గౌడ్ పేర్కొన్నారు.గత సంవత్సరం రాహూల్ గాంధీ భారత్‌జోడో యాత్ర సెప్టెంబర్ ఏడున మొదలు పెట్టి విజయవంత చేశారని ఆయన గుర్తుచేశారు.

## మరో రూ.2,500 కోట్ల అప్పు చేసిన సర్కార్

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** బహిరంగ మార్కెట్‌లో తెలంగాణ ప్రభుత్వం బాండ్లను వేలం వేయడం ద్వారా మరో 2,500 కోట్ల రూపాయల మేర అప్పు చేసింది. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ నిర్వహించిన ఈ వేలంలో సెక్యూరిటీ బాండ్లను తనఖా పెట్టి ఈ అప్పు తీసుకుంది. ఇందుకుగాను 1,000 కోట్ల రూపాయల అప్పును 7.44 శాతం వడ్డీతో 16 ఏళ్ల కాలపరిమితితోను, 1,500 కోట్ల రూపాయలను 20ఏళ్ల కాలపరిమితికి 7.40 శాతం వడ్డీతో అప్పు చేసింది. తాజాగా తీసుకున్న ఈ 2,500 కోట్ల రూపాయల అప్పులతో ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అప్పు 23,500 కోట్ల రూపాయలకు చేరింది. గత నెల వరకూ రాష్ట్ర ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయల అప్పులు చేయగా, ఈ నెలలో తాజాగా తొలిసారి తీసుకున్న 2,500 వేల కోట్ల రూపాయలతో 23 వేల కోట్ల రూపాయల మార్క్‌ను దాటినట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ అధికార వర్గాలు వెల్లడించాయి.

## సోలార్ విద్యుత్ ప్లాంట్ 232 మెగావాట్లకు టెండర్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** సింగరేణి 232 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు దేశ వ్యాప్తంగా టెండర్లను అహ్వానించినట్లు ఆ సంస్థ సిఎండి శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో సింగరేణి వ్యాప్తంగా 8 చోట్ల నిర్మించనున్న ఈ ప్లాంట్ల నిర్మాణ అంచనా వ్యయం 1,348 కోట్ల రూపాయలు కాగా, దీన్ని ఏడాదిలోగా పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. సింగరేణి తొలిసారిగా 300 మెగావాట్ల సామర్థ్యం గల సోలర్ ప్లాంట్ల నిర్మాణాన్ని 2020లో శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటికే పూర్తయిన 224 మెగావాట్ల ప్లాంట్‌ల నుండి ఇంత వరకూ 731 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడం జరిగిందని, ఫలితంగా సంస్థకు 515 కోట్ల రూపాయల మేర ఆదా అయిందని చెప్పారు. సింగరేణి ఏటా 700 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను వినియోగిస్తుండగా, దీని నిమత్తం 490 కోట్ల రూపాయలను తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు చెల్లిస్తోందని తెలిపారు.

## హోంగార్డుల సర్వీసు క్రమబద్ధీకరించండి

### సిఎంకు లేఖ రాసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త :** హోంగార్డుల సర్వీసును శాశ్వత ప్రాతిపదికన క్రమబద్ధీకరించి వారికి సకాలంలో వేతనాలు చెల్లించాలని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు జీవన్‌రెడ్డి బహిరంగ లేఖ రాస్తూ వేతనాలు సకాలంలో అందక ఎం రవీందర్ అనే హోంగార్డు ఆత్మాహుతికి పాల్పడినాడని ఆయన కుటుంబంకు పదిలక్ష రూపాయలు,కుటుంబ సభ్యులకు పోలీసు శాఖలో ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. హోంగార్డులు చాలీ చాలని వేతనాలతో పనిచేస్తుంటారని వారు మృతి చెందితే కారుణ్య నియామకాలు కూడా లేవని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణలో హోంగార్డులకు ఏలాంటి ప్రోత్సహకాలు కూడా లేవని ఆయన అన్నారు. హోంగార్డు సర్వీసును క్రమబద్ధీకరణ చేస్తామని గతంలో కెసిఆర్ హామి ఇచ్చారని కానీ ఆదిశగా ఏ చర్యల తీసుకోలేదని ఆయన ఆరోపించారు. హోంగార్డులకు రిటైర్డుమెంట్ బెనిఫిట్ ఇవ్వాలని పోలీసు నియామకాల్లో 25శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన కోరారు. విధినిర్వహణలో మృతిచెందిన కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనం కల్పించాలని ఆయన కోరారు.

## ముస్లింల అర్బాయిన్ సందర్భంగా నేడు ఆప్షనల్ హాలిడే

**హైదరాబాద్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్త మనవడు హుస్సేన్ బలిదానానికి సంస్మరణగా 40వ రోజు షియా ముస్లింలు అర్బాయిన్ జరుపుకొంటారు. దీన్ని పురస్కరించుకుని గతంలో ఈ నెల 6వ తేదీన తెలంగాణ ప్రభుత్వం ఆప్షన్ హాలిడేగా ప్రకటించింది. దీనికి సంబంధించి ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఒక సర్కులర్‌ను కూడా జారీ చేశారు. అయితే తాజాగా ఆ సెలవును 7వ తేదీకి మార్పు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ విజ్ఞప్తి మేరకు 6వ తేదీన ప్రకటించిన ఆప్షన్ హాలిడేకు బదులుగా 7వ తేదీన సెలవు ఇవ్వడం జరిగింది. అరబియన్ ఐచ్చిక సెలవు ప్రకటించారు. దీంతో అర్బాయిన్ జరుపుకొనే ప్రాంతాల్లో గురువారం సెలవు ఉండనుంది.

## సామాజిక ఆర్థిక రాజకీయ అభివృద్ధి దిశగా బిసి డిక్లరేషన్

### డిక్లరేషన్ కమిటీ చైర్మన్ పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయంగా వెనుకబడిన తరగతుల ప్రజలు అభివృద్ధి చెందే విధంగా బిసి డిక్లరేషన్ రూపొందిస్తామని బిసి డిక్లరేషన్ కమిటీ చైర్మన్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇందిరాభవన్‌లో బుధవారం ఆయన అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజి పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్, ఓబిసి సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్,మాజీ విప్ ఈరవత్రి అనిల్, ఉపాధ్యక్షుడు సంగిశెట్టిజగదీష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు తదితరులు పాల్గొని బిసిసంక్షేమం కోసం రూపొందించాల్సిన కార్యచరణ ప్రణాళికపై చర్చజరిపారు. బిసిలకు విద్యావకాశాలు పెంచాలని కెజిటు పిజి వరకు ఉచిత విద్య నేర్పాలని పొన్నం ప్రభాకర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. బిసిలకు కార్పొరేషన్ ఏర్పాటు చేశారు కానీఅందులో నిధులు లేవని ఆయన దుయ్యబట్టారు. బిఆర్ఎస్ బిసిలను నిర్లక్ష్యంచేసింది. బిసిలను రాజకీయంగా ఎదిగేలా వచ్చే శాసన సభ ఎన్నికల్లో సీట్లు పెంచాలని తీర్మానంచేశారు. అనంతరం విలేఖరులతో బిసి డిక్లరేషన్ బృందం మాట్లాడుతూకాంగ్రెస్ బిసిలకు అండగా నిల బడుతుందనే నమ్మకం కలిగించేలా బిసి డిక్లరేషన్ వుంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు వల్ల బిసిలు ఉన్నతవిద్యకు దూరమైనారని ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు.

## వరద వాస్తవాలు ట్విట్టర్‌లో పెట్టే దమ్ముందా

### కెటిఆర్‌కు సవాల్ చేసిన టిపిసిసి ఛీఫ్ రేవంత్

**హైదరాబాద్, సెప్టెంబర్6,ప్రభాతవార్త:** మీ ఆస్తులు, దోస్తుల అంతస్తులు, అద్దాల మేడలు కొలువైన ఉన్న ప్రాంతం కాదు కెటిఆర్ ...వరద వాస్తవాలు ట్వీట్ చేసే దమ్ము వుందా అని రేవంత్‌కెటిఆర్‌ను నిలదీశారు. న వేదికపై రేవంత్ ట్వీట్ చేస్తూ హైద రాబాద్ గల్లీలు, సామాన్యుడు బతికే కాలనీలు పేదవాడు ఉండే ప్రాంతాలు కున్నీటి'లో కొట్టుకుపోతూవుంటే... ట్విట్టర్ వేదికపై పెడతావా అని అడిగారు.

## విషమంగానే హోంగార్డు రవీందర్ ఆరోగ్య పరిస్థితి

**హైదరాబాద్(గోషామహల్) సెప్టెంబర్ 6ప్రభాతవార్త:** సకాలంలో జీతాలు రావడంలేదని,జీవితంపై విరక్తి చెందివంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న హోంగార్డు రవీందర్ డిఆర్‌డిఎల్ అపోలో ఆసుపత్రికి మెరుగైన వైద్యకోసం తరలించారు.ప్రస్తుతం అతని పరిస్థితి ఆందోళనకరంగాఉందని వైద్యులు తెలిపారు. మంగళవారం గోషామహల్‌లోని హోంగార్డు కమాండెంటెంట్ కార్యాలయం ఎదురుగా రవీందర్ పెట్రోల్ పోసుకుని వంటికి నిప్పంటించుకున్న విషయం తెలిసిందే.ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రవీందర్‌కు మెరుగైన వైద్యాన్ని అందించేందుకుగాను డిఆర్‌డిఎల్ అపో ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం రవీందర్ మృత్యువుతోపోరాడుతున్నాడు. ఈవిషయం తెలుసుకున్న సాటి హోంగార్డులు ఉస్మానియా ఆసుపత్రికి చేరుకుని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.జీతం కోసం రవీందర్ ఆత్మహత్యయత్నానికి పాల్పడేంత పిరికివాడు కాదని రవీందర్ సహచరులు అన్నారు.

# కిట్టయ్య ఒదిగిన అందమైన నగలు

శ్రీకృష్ణుడు నగల రూపంలో! బాలుడిగా, వేణువూదుతూ, రాధతో జతగా.. ఇలా ఎన్నో రూపాల్లో నగల్లోకి కిట్టయ్య ఒదిగిపోయాడు. మీకు నచ్చిన తీరులో బంధించుకోవడమే తరువాయి!









# శ్రీ కృష్ణస్మరణం భక్తజన రక్షణం



హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే
హరేరామ హరేరామ రామ రామ హరేహరే

ఇది దివ్యనాద ప్రకంపనము. ఇది మన మనస్సునే అద్దము మీద పడిన కల్మషమును తుడిచివేయును. దీని ద్వారా మన వాస్త రూపమును స్పష్టముగా చూసే అవకాశము కలుగుతుంది. ఈ హరేకృష్ణ సంకీర్తన నుంచే మన బుద్ధి శుద్ధము కాగా, మన భౌతిక అశాంతులు మాయమైపోవును. తనయందు భక్తిగత వాని యెడ కృష్ణుడు వాత్సల్యము కలిగి రక్షకుడుగా వుంటాడు. కృష్ణ పాదపద్మములను ఆశ్రయించిన తరువాత కర్మ పంజరములు పటాపంచలగును.

భగవంతుని సర్వ అవతారములలో శ్రీకృష్ణ అవతారమే సంపూర్ణావతారము. సర్వ కళా సమనిత్వతము. సకల జన ఆలంబనము. సకల శాస్త్ర పారంగతము. సకల విద్యా కౌశలము, సకల ప్రేమ సుధాభరితము. నిత్యము చింతలతో, భరింపలేని ఒంటరితనముతో ఉండే మధుర కారాగారము దేవకీ వసుదేవుల అష్టమ గర్భాన దేవదేవుడు జనియించటంతో నిలువెల్లా, తనువెల్లా పులకించి పోయింది. బ్రహ్మాండము వింత కాంతుల విరాజల్లింది. కష్ట నష్టాలకు కాలం చెల్లిందని, శిష్ట జనులు సంతోష పరిపుష్టమై ఇష్టకామ్య సిద్ధి పొందు తరుణము ఆసన్నమైనదన్న శుభ సంకేతాలు లోకమంతటా ప్రసరించిన దివ్య, భవ్య, శుభ తిథి శ్రావణ మాసములోని కృష్ణ పక్షములో రోహిణీ నక్షత్రయుక్త అష్టమి తిథి. జననంతోనే మహిమా సమన్విత సంపన్నమై జీవితాలకు కొత్త అర్థాలు అందించినది శ్రీకృష్ణావతారము. పరివేష్ఠిత జనులు, పశుపక్ష్యాదులు, ప్రకృతి మాయలో మునిగి ఏదో తెలియని లోకాలలో విహరించేలా చేసినది శ్రీకృష్ణజన్మాష్టమి. శరణుఘోష నిడు శరణాగతులకు పాపహరణ కర్పూరమై, వేదన వేడికోలు విధివంచితులకు తాపహరణ నీహారమై, మందమతులకు శోకహరణ దమయాసారమై, నఖిల జీవకోటులకు భయహరమై నిలిచింది. లీలా ఆనుష వేషదారి శ్రీకృష్ణపాదకమలము. శ్రీకృష్ణుని సమ్మోహనా తత్త్వము మృదుత్వమై, శుచిత్వ పురాకృత దుష్కృతముల నుంచి నిష్కృతి కలిగించి, సుకృత ప్రకృతులు జాగృతము చేయును. పరుల సొమ్ములను అపహరించే దొంగగా ముద్రవేయించుకున్న ముకుందుడు, తామరాకుపై నీటి బిందువు వోటె భవబంధాలకు, రాగద్వేషాలకు అతీతమై లోక కళ్యాణానికై తమ సంపదలను వినియోగించాలన్న సందేశాన్ని మనకు అందించాడు. ధనధాన్యాలు, మణి మాణిక్యాలు, రత్నపు రాశులు కోరవగా, చిన్న తులసి దళంతోనే శ్రీకృష్ణుని సొంతం చేసుకోవచ్చు నని మనకు భాగవతం తెలియచేస్తోంది. నిష్కామ కర్మాచరణం, నిష్కల్మష ఆత్మ నివేదనం శ్రీకృష్ణ సంతృప్తి కారకాలు. అణురేణు పరమాణు వ్యాపకమైన లీలామానుష వేషధారి శ్రీకృష్ణ లీలావైభవం అనన్య సామాన్యం. కుచేలుని వృత్తాంతము, కుబ్జ చందన పూతల పులకరింత, పేద పూలవాని మాలాధారణము, విదురుని ఆతిథ్య స్వీకరణ మొదలైన ఘట్టాలు మన అంతరంగాలలో కలకాలం గూడు కట్టుకుని వుంటాయి. నిస్వార్థ జీవనాన్ని, ప్రేమ తత్వాన్ని ప్రేరేపిస్తుంటాయి. గోపాలురతో సహజీవనం సమ సమానత్వానికి చిహ్నం. తెలిసిగాని, తెలియకగాని అగ్నిని తాకిక కాల్చక మానదు. అదేవిధంగా తెలిసిగాని, తెలియకగాని, ద్వేషంతోగాని, ప్రేమతోగాని చేసే శ్రీకృష్ణ స్మరణ నిస్వార్థమైన ప్రేమామృతాన్ని పించి ఇస్తుంది. ఎదుటివారు శత్రువులైనా, మిత్రులైనా సమభావనమే. ఇంకా చెప్పాలంటే తనను ద్వేషించిన వారిపైన అనురాగం ఎక్కువ. అందుడైన ధృతరాష్ట్రునికి అపురూపమైన విశ్వరూప సందర్శనభాగ్యాన్ని ఇచ్చాడు. యుగయుగాలుగా నియమ నిష్ఠలతో తపస్సు చేసిన వారికి కూడా అది లభ్యం కాలేదు. కాళీయుని శిరస్సుపై తన పాద ముద్రలు అలంకరించి శాశ్వతంగా సర్ప భయంకరుడైన గరుత్మంతుని భయం లేకుండా చేశాడు. నూరు దూషణలు చేసిన శిశుపాలుని తనలో ఐక్యం చేసుకున్నాడు. ఇనుమును బంగారంగా మార్చే పరుసవేదికి స్వార్థ భావనలుండవు.



శ్రీకృష్ణుడు ప్రకృతి ప్రేమికుడు. పరమాత్మ ప్రకృతిలోనే అంతర్లీనంగా ఉంటాడన్న సందేశము మనకు ఆయన జీవిత వైభవం తెలియచేస్తుంది. ఆయన అలంకార ప్రియుడు. రకరకాల పూవులతో, సుగంధ చందనాలతో అలరారుతూ ఉంటాడు. ఇవన్నీ మనకు ప్రకృతి నుండి లభిస్తాయి. అంటే శ్రీకృష్ణుని అర్చనతో మనం ప్రకృతిని ప్రేమించ వలసినదే. మనం జీవించాలంటే పశు పక్ష్యాదులు ఉండి తీరవలసినదే. వాటి ఫల సంపద మన జీవన చేతుకాలు. పశు పక్ష్యాదులు జీవించాలంటే ప్రకృతి నుంచి లభించే ఆకులు, అలములు, గడ్డి, స్వచ్ఛమైన జలము, కాలుష్య రహిత వాతావరణము అవసరము. ఇదే సందేశాన్ని మనకు గోవర్ధనోద్ధరణము, ఉట్ల సంబరాలు, యుద్ధ సమయంలో అర్జునునికి అస్త్ర ప్రయోగ జాగ్రత్తలు తెలిపే వైనం మొదలైనవి తెలియ చేస్తాయి. అల్లరి చేష్టలతో దుందుడుకు స్వభావముతో ఉండే శ్రీకృష్ణుడు అరువది నాలుగు కళల పరిపూర్ణుడు. అనతి కాలం విద్యాభ్యాసము, సృష్టిని శాసించే అపూర్వ గురు దక్షిణ, శత్రు దుర్భేధ్యమైన ద్వారక నిర్మాణము, కాలయవన సంహారము, అగోచరంగా ద్రౌపదీ మాన రక్షణము, రాయబార రాజనీతి కౌశలము, వేద శాస్త్ర జ్ఞాన భరిత గీతా బోధనము, అర్జునుని రథసారధిగా యుద్ధ నైపుణ్యము మొదలైన ఘట్టాలు శ్రీకృష్ణుని పరిపూర్ణ తత్వాన్ని మనకు తెలియచేస్తాయి.



సాగరంలో కలిసే ఉప్పు కణానికి ఎట్లా ఉనికి ఉండదో, అట్లాగే మనం కూడ ఆ శ్రీకృష్ణ ప్రేమ సాగరంలో కలిసి కలకాలం ఆయన హృదయంలో నిలిచిపోవాలి. శ్రీకృష్ణుడు లోకానికి అందించిన సమతత్వము, పరోపకార తత్త్వము, సహజీవనము మొదలైనవి మనం అలవరచుకుంటే మన జీవనం నందన వనం అవుతుంది. ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి అందరం భక్తి శ్రద్ధలతో ఆచరించి ఆ పరమాత్మ కరుణకు పాత్రులవుద్దాం. ఆయన కరుణ ఉన్నంత వరకు మనలను ఏ విధమైన చింతలు దరిజేరవు. శ్రీకృష్ణ పరమాత్ముడు సజీవ చైతన్యమూర్తి, నవచేతన విలసిత దివ్యమూర్తి. శ్రీకృష్ణుని లీలలు అగణితములై, భావసంజనితములై, శాశ్వత ముక్తి సోపానములై, జీవుని శివునితో కలిపి అనుష్టానములై, నిర్గుణ నిరాపేక్ష పరంధాముని ఆత్మ దర్శన విభూతులై విలసిల్లును. వేదాలకు వేదమైనవాడు, విధికి కూడా విధియైనవాడు, పరబ్రహ్మ స్వరూపుడు ఆ శ్రీకృష్ణ పరమాత్ముడు. కృష్ణ నామస్మరణ చేస్తే సకల కష్టాలు తొలగిపోతాయి. గలగల నవ్వుల చిన్మయ రూపం గజి బిజి చేష్టల చాతుర్యం సరిసరి నటనల నైపుణ్యం తికమక పలుకుల పాండిత్యం గజిగిజి చింతల తరుణోపాయం తహతహ మనసుల కైవల్యధామం

శ్రీకృష్ణ కరుణా కిరణం !! నిఖిల లోక మణిహారం !!
మురళి ఆటపాటలుండ భోగయోగ చింతలేల
కృష్ణ నామ మంత్రముడ యజ్ఞ యాగ క్రతువులేల
అభయముద్ర అండనుండ గీతసార సాధేనేల
కృష్ణసివ యుద్రలుండ భీతినొంనేల!!

సర్వం శ్రీకృష్ణార్పణమస్తు !!

**డా. దేవులపల్లి పద్మజ**



# చిక్కులు తప్పాలంటే..

ఓ రోజు చలి మరో రోజు వేసవిని తలపించే వేడి. ఈ మార్పులు మనపైనే కాదు కురులపైనా ప్రభావం చూపుతాయి. ఫలితమే గడ్డిలా మారి, వెంట్రుకలు జీవంకోల్పోవడం, అస్తమానం చిక్కులు వగైరా. మరి ఈ ఇబ్బందులన్నీ తొలగాలంటే ఈ ప్యాక్‌లు ప్రయత్నించండి.

**పెరుగు-ఆముదం:** అరకప్పు పెరుగుకు మూడు టేబుల్ స్పూన్ల ఆముదం కలిపి మాడు నుంచి కురుల చివర్ల వరకు పట్టించండి. అరగంటయ్యాక గాఢత తక్కువున్న షాంపూతో తల స్నానం చేస్తే సరి. క్రమంగా మాడు పొడి బారడం, చుండ్రు అదుపులోకి వస్తాయి. శిరోజాలకు కావాల్సిన తేమ అంది మెరుస్తాయి.

**తెల్లసొన:** పట్టుకుచ్చు లాంటి జుట్టు ప్రతి అమ్మాయి కోరికే! కానీ, ఈ వాతావరనానికేమో అది గడ్డిలా మారుతుంది. గుడ్డు తెల్లసొనకు రెండు క్యాప్సూల్స్ విటమిన్ ఇ నూనెను కలిపి తలకు రాసి.షవర్ క్యాప్ పెట్టి అరగంట వదిలేయండి. ఆపై రసాయనాల్లేని షాంపూతో తలస్నానం చేస్తే కురులకు కావాల్సిన పోషణ అంది పట్టుకుచ్చులా మెరుస్తాయి.

**కలబంద:** మాడు నుంచి చివర్ల వరకూ జుట్టుకి కలబంద గుజ్జును పట్టించి ఆరాక గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరి. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఇన్‌ఫెక్షన్లను దరిచేరనీయవు. పోషకాలు జుట్టును మెరిసేలా చేస్తూనే చికుల్నీ పడనీయవు.

**నిమ్మతో:** గుడ్డు తెలసొనకి స్పూను ఆముదం, అరచెక్క నిమ్మరసం, స్పూను గ్లిజరిన్ కలిపి తలకు పట్టించండి. ఓ గంటయ్యాక షాంపూతో తలస్నానం చేస్తే చాలు. చిక్కుల్లేని పట్టులాంటి కురులు మీ సొంతం. ❑


# జాగ్రత్తలతో మతిమరుపునకు స్వస్తి



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** నా వయస్సు 45 యేళ్ళు. మతి మరుపు సమస్య నన్ను వేధిస్తోంది. చిన్న చిన్న విషయాలు కూడ మరచి పోతుంటాను. ప్రతిరోజు స్టవ్‌పైన పాలు పొంగపెడుతుంటాను. ఒక్కోసారి కూరలు మాడిపోతుంటాయి. మావారు అడిగినవి కూడ మరచి పోతుంటాను. దీనివల్ల అప్పుడప్పుడు ఇద్దరి మధ్య వాదులాటలు తప్పడం లేదు. మాకు ఇద్దరు పిల్లలు. అబ్బాయి బి.టెక్ చదివి ఊర్లోనే చిన్న సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. అమ్మాయి ఎంబిఎ చదువుతున్నది. వారు చెప్పిన విషయాలు కూడ కొన్ని మరచి పోతుంటాను. గత కొద్ది రోజులుగా నాకు ఇష్టమైన సీరియళ్ళ సమయం కూడ మరచిపోతున్నాను. అలాగే చేసే పని మీద ఏకాగ్రత కుదరడం లేదు. అప్పుడప్పుడు పరధ్యానంగా ఉంటున్నాను. నాకు దేనిమీద ఆసక్తి ఉండటం లేదు. నేను 5 అడుగుల నాలుగు అంగుళాల ఎత్తు, 70 కిలోల బరువు ఉన్నాను. రాత్రుల్లో సరిగా నిద్రపట్టడం లేదు. మధ్య మధ్యలో మెలుకు వస్తుంది. తిరిగి నిద్రపోవడానికి అర్ధగంట, గంట సమయం పడుతుంది. ఈ మధ్య బరువు తగ్గడం కోసం డైటింగ్ చేస్తున్నాను. ఉదయం పూర్తిగా టిఫిన్ మానేశాను. ఉదయం కాఫీ, పదకొండు గంటల సమయంలో టి మాత్రం తాగుతాను. మావారు బ్యాంకు మేనేజరుగా ఉన్నారు. ప్రక్క జిల్లాలో పనిచేస్తున్నారు. వారానికి ఒకసారి ఇంటికి వస్తారు. ఆసమయంలో కూడ ఆయనకు అన్ని సమకూర్చలేకపోతున్నాను. ఈ వయసులో మతిమరుపు జబ్బు ఏమిటని ఆయన హేళన చేస్తుంటారు. మంచి సైకాలజిస్టును కలిసి కౌన్సెలింగ్ తీసుకోమని అంటున్నారు. ఇదేమీ మానసిక సమస్యకాదని నా అభిప్రాయం కాబట్టి సైకాలజిస్టు లేదాసైకియాట్రిస్టును కలవ వలసిన అవసరం లేదని భావిస్తున్నాను. నేను కూడ డిగ్రీ చదివాను. పత్రికల్లో మానసిక సమస్యలపై వచ్చే వ్యాసాలు చదువుతుంటాను. ఈ పరిస్థితులలో నేను మతిమరుపును పోగొట్టుకునే మార్గం చెప్పండి. అలాగే బరువు తగ్గడానికి తగిన సలహా ఇవ్వండి.


**- ఒక సోదరి , కాకినాడ**



**జవాబు:** అమ్మా మీ సమస్య అర్థమయ్యింది. మీరు భావించినట్టు ఇదేమీ పెద్ద మానసిక సమస్యకాదు. జీవనశైలిలో కొన్ని మార్పులుచేసుకుంటే సరిపోతుంది, సహజంగా మీ వయస్సులో చురుగ్గా ఉండాలి. అయితే మీరు అధిక బరువు, నిద్రలేమి వల్ల మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అర్థమవుతున్నది. దీనివల్ల ఉత్సాహం తగ్గి పరధ్యానం ఆవహిస్తోందని భావించాలి. బరువు తగ్గడం కోసం మీరు ఉదయం పూట టిఫిన్ చేయడం మానేశాన్నారు. దీనివల్ల కూడ మతిమరుపు వచ్చే అవకాశాలు ఉన్నాయి. సహజంగా వృద్ధాప్యంలో అల్జీమర్స్, డిమెన్షియా అన్న ర్గుతల వల్ల మతిమరుపు వస్తుంటుంది. అలాగే మెదడులో ట్యూమర్ ఉండటం బైపోలార్ డిజార్డర్, డిప్రెషన్ లాంటి రుగ్మతల వల్ల కూడ మతి మరుపు సమస్య ఉత్పన్నం అవుతుంది. అలాగే త్రాగుడు, మత్తుమందులు, మాదక ద్రవ్యాల వల్ల కూడ మతిమరుపు తలెత్తుతుంది. తలకు తీవ్రమైన దెబ్బలు తగిలి గాయాలు అయినా సమస్య రావచ్చు. అయితే మీ సమస్య చాల చిన్నదని నా భావన. మీరు ఎక్కువ ఒంటరితనం అనుభవిస్తుండవచ్చు. అభిరుచులు, సరదాలకు దూరంగా ఇంటికే పరిమితం అవుతుండవచ్చు. తెలియని నిరాశ, నిస్పృహ వెంటాడు తుండవచ్చు. సరైన లక్ష్యాలు లేక ఇంటిపని వంట పనికే పరిమితం అయి ఉండవచ్చు. ఇవన్నీ నా అంచనాలు మాత్రమే. ఏది ఏమైనా మానసిక ఒత్తిడి, నిద్రలేమి, అధిక బరువు మీ మతిమరుపుకు ప్రధాన కారణాలు అనడంలో సందేహం లేదు. అలాగే ఉదయం టిఫిన్ మానేయడం వల్ల మెదడుకు తగిన పోషకాలు అందక చురుకుదనం తగ్గిపోతుంది. నిద్రలేమి వల్ల ప్రతికూల రసాయనాలు ఎక్కువ ఉత్పత్తి అవుతాయి. దీనివల్ల ఒత్తిడి పెరిగి నిరాశ నిస్పృహలు ఆవహిస్తాయి. దీంతో పరధ్యానం తలెత్తుఉంది. అలాగే నిర్లక్ష్యం వల్ల కూడ మరచి పోతుంటారు. కొన్ని సందర్భాలలో భయం, ఆందోళన కూడ మతిమరుపుకు కారణం కావచ్చు. ఇప్పటి వరకు మనం చెప్పుకున్నవన్నీ తాత్కాలిక మతిమరుపుకు కారణాలు మాత్రమే. ఈ సమస్య కొన్ని జాగ్రత్తలు పాటిస్తే తగ్గిపోతుంది. వృద్ధాప్యంలో వచ్చే అల్జీవేర్స్, డిమెన్షియా లాంటి రుగ్మతలకు నిపుణుల ద్వారా చికిత్స చేయించాలి. ఇక మీ సమస్య తగ్గడానికి కొన్ని సూచనలు పాటించండి. బరువు తగ్గడం కోసం డైటింగ్ మాని వ్యాయామాల మీద దృష్టి పెట్టండి. ఉదయం ఎట్టి పరిస్థితులలోను తినడం మానకండి. మితమైన సమతుల ఆహారం తీసుకోండి. రోజు ఉదయం సాయంత్రం చిన్న వ్యాయామాలు వాకింగ్, యోగ లాంటివి సాధన చేయండి. దీనివల్ల బరువు తగడమే కాకుండా నిద్ర బాగా పట్టి శరీరం, మెదడు ఉత్సాహం, చరుకుదనం పొందుతాయి. నిద్ర బాగా పట్టడానికి అనువైన వాతావరణం నిర్మాణం చేసుకోండి. సాయంత్రం టీ, కాఫీలు తగ్గించడం ఆందోళన కలిగించే టి.వి కార్యక్రమాలు చూడకుండా ఉండటం మంచిది. అలాగే పడక గదిని అనువుగా మార్చుకోండి. దీనితో పాటు స్నేహసంబంధాలు, అభిరుచులు పెంచుకుంటే మనసు తేలికపడుతుంది. ఉత్సాహం వెల్లివిరుస్తుంది. ఉదయం నిద్రలేవగానే కాలకృత్యాలు తీర్చుకున్న తరువాత చిన్నపాటి వ్యాయామాలు చేసి, పది పదిహేను నిమిషాలు ధ్యానం చేయండి. ధ్యాన సమయంలో రోజువారీ కార్యక్రమాలను ఒకసారి తలచుకుని ముద్రించుకోండి. ఒక వేళ ఏదైనా మరచిపోతే కొద్దిగా నీళ్ళు తాగి, దీర్ఘంగా శ్వాస తీసుకోండి. అలాగే ఎక్కడ తీసిన వస్తువు అక్కడ పెట్టడం, సమయపాలన అలవర్చుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి. ❑

వ్యధ

# పాలకూర పలావ్



**కావలసినవి :** పాలకూర - 300 గ్రా, రైస్ - కప్పు, ఉప్పు- తగినంత, చిన్న టమాటో-1, పల్లీఉ - అరకప్పు (పొడి చేసుకోవాలి), నూనె-సరిపడా, పసుపు- చిటికెడు, నీళ్లు - సరిపడా.

**తయారీ :** ముందుగా పాల కూర ఆకులను కడిగి, ముక్కలుగా తరిగి దోరగా వేగించి పెట్టుకోవాలి. చల్లారాక మిక్సీలో వేసి, టొమాటోతో కలిపి మెత్తగా పేస్ట్‌లా చేసుకోవాలి. తరువాత అన్నం పండి, కడాయిలోకి తీసుకోవాలి. అందులో పాలకూర, టొమాటో పేస్టు, ఉప్పువేసి పొయ్యి మీద ఉడికిస్తూ బాగా కలపాలి. అంతే పాలకూర పలావ్ రెడీ, పల్లీపొడి, కూర లేదా రైతాతో తింటే రుచిగా ఉంటుంది.

# ఎర్ర బియ్యంతో ఎన్నో లాభాలు

మనందరికీ మల్లెపూలను తలపించే తెల్లతెల్లటి అన్నమే ఇష్టం కానీ ఎప్పుడూ కాకున్నా.. వర్షాకాలంలో రెడ్‌రైస్‌తో వండిన అన్నం తినడం శ్రేష్టం అంటున్నారు ఆహార నిపుణులు. అందుకు కారణమూ ఉంది. మామూలు బియ్యంలో కంటే వీటిలో పదింతలు యాంటీ ఆక్సి డెంట్లు ఉంటాయి. కాపర్, ఐరన్, జింక్, సి,బి,ఇ విట మిన్లు విస్తారంగా ఉన్నాయి. అందువల్ల రెడ్ రైస్ అన్నం తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వర్షాల వల్ల వచ్చే సాధారణ అనారోగ్యాలు దరిచేరవు. అంతేకాదు. ఈ అన్నంతో రక్తపోటు తగ్గుతుంది. ఎముకలు దృఢంగా ఉంటాయి. ఆర్థరైటిస్, ఆస్టియో పొరాసిస్ లాంటి సమస్యలు తలెత్తవు. జీర్ణప్రక్రియ సజావుగా ఉంటుంది. ఉబకాయం వస్తుందనే బెంగ ఉండదు. బరువు తగ్గ డానికి దోహదం చేస్తుంది గుండె జబ్బులను నిరోదిస్తుంది. ఉబ్బసంతో బాధపడే వారికి ఇది దివ్యౌషదం. ఎర్రబియ్యం తో వండిన అన్నం ఇన్సులిన్ స్థాయిని క్రమబద్ధం చేస్తుంది. అన్నిటినీ మించి ఇందులో ఉన్న ఆంథోసియానిన్ వల్ల చర్మం ముడతలు పడదు. మృదుత్వం, నిగారింపు వస్తాయి. 40 దాటినవారు ఈ అన్నం అలవాటు చేసుకుంటే మంచి పోషకాహారం అందినట్లవుతుంది. ఎర్రబియ్యం కొంచెం దళసరి కనుకవండే ముందు అరగంట నానబెట్టాలి. మామూలు బియ్యం కంటే కొంచెం ఎక్కువ నీళ్లు పోసి ఉడికించాలి. ❑



# అడుగు వేయలేని నొప్పికి..

పిల్లలు పుట్టాక సహజంగానే క్యాల్షియం తగ్గుతుంది. దీనికితోడు వంట గదిలో గంటలకొద్దీ నిల్చొనే పని.. వెరసి 30 దాటగానే కీళ్లనొప్పులు పలకరించేస్తాయి. ఒక్కోసారి అడుగు వేయడమూ కష్టమే. ఇక ఆర్థరైటిస్ వచ్చిందంటే కూర్చోవడం, నిల్చోవడమూ సమస్యే. దూరం చేసుకోవాలా. వీటిని ప్రయత్నించేయండి.



**నడక:** కీళ్లనొప్పులని కదలడానికే చాలామంది ఇష్టపడరు. కానీ అది సమస్యను తీవ్రం చేస్తుందట. రోజూ కొంత సమయం పెట్టుకొని నడవండి. ఇది దీర్ఘకాలంలో కీళ్లను దృఢం చేసి, నడుస్తున్నప్పుడు కలిగే అసౌకర్యాన్నీ దూరం చేస్తుంది.

**సైక్లింగ్..** మెరుగైన రక్తప్రసరణ జరిగేలా చూస్తూనే కాళ్ల కండరాలను దృఢంగా చేస్తుందీ వ్యాయామం. కీళ్లపై ఎక్కువ ఒత్తిడీ పడనీయదు. కండరాలు పట్టినట్లుగా ఉన్నా దీన్ని ప్రయత్నించవచ్చు.

**స్ట్రెంత్ ట్రెయినింగ్..** ఇప్పుడు గుంజీలేంటీ అనుకోకుండా రోజుకు కనీసం పది తీయండి. నెమ్మదిగా అయిదు చొప్పున పెంచుకుంటూ వెళ్లండి. ఆపై రోజుకు 50 తీస్తే చాలు. ఇవి జాయింట్లకు మేలు చేస్తాయి. రెసిస్టెన్స్ బ్యాండ్లని మార్కెట్‌లో దొరుకుతాయి. వాటితో చేసే వ్యాయామాలూ సమస్యను దూరం చేసేవే.

**స్ట్రెచింగ్..** మరీ కఠినమైనవి కాకుండా తేలికైనవి ప్రయత్నిస్తే చాలు. కాళ్లు పటేసినట్లు ఉండటం, నడవడానికి అసౌకర్యంగా అనిపించడం వంటి సమస్యలు దూరమవుతాయి. వీటతోపాటు ఒంటి కాలిపై నిల్చొని శరీరాన్ని బ్యాలెన్స్ చేయడం, మునివేళ్ల మీద నడవడం వంటి ప్రయత్నాలు శరీరాన్నే కాదు మనసునీ దృఢంగా మారుస్తాయి. ❑



# వన్డే కప్‌కు ఎంపికకాలేని కీ ప్లేయర్లు!

**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్‌కు కీలక సీనియర్‌ప్లేయర్లను విస్మరించడంపై బిసిసిఐ సెలక్షన్ కమిటీపట్ల నెట్టింట ట్రోలింగ్ పెరిగిపోయింది.ఎంతోమంది ఆశించినా కేవలం 15 మందికే జట్టులోస్థానం లభించింది కొందరు చివరినిమిషంలో చేజార్చుకున్నారు. తుదిజట్టులో చోటసంపాదించలేకపోయారు. అలా ఛాన్స్ మిస్ అయిన వారు ముగ్గురు కీలక ప్లేయర్లే. గాయంనుంచి కోలుకున్న యంగ్‌పేసర్ ఐర్లాండ్‌పై రాణించాడు. ఇప్పటివరకూ ప్రసిద్‌కృష్ణ 14 వన్డేలు ఆడాడు. వీటిలో 25 వికెట్లు తీసాడు. గాయం కారణంగా ఏడాదిపాటు జట్టుకు దూరం అయ్యాడు. ఇక సంజూశాంసన్‌పరిస్థితి మరింత విచారకరం. ఛాన్స్‌వచ్చినా నిలకడలేని ప్లేయర్ అని ముద్రవేసారు. వన్డేఫార్మాట్‌లో 60కిపైగా సగటుతో బ్యాటింగ్‌చేసి టీమ్‌లో కీలకంగా మారాడు.

వరల్డ్‌కప్‌లోమాత్రం వికెట్‌కీపర్‌బ్యాటర్ పొజిషన్ సొంతంచేసుకోలేకపోయాడు. కానీ గాయంనుంచి ఇటీవలే రికవరీ అయిన రాహుల్‌వైపు సెలక్టర్లు మొగ్గుచూపించారు. దీనివల్ల సంజూ మరోసారి ఛాన్స్‌మిస్ అయ్యాడు. ఇకయుజ్వేంద్రచాహల్‌పరిస్థితికూడా అంతే. వన్డే టీమ్‌కు చాలాకాలంగా దూరంగా ఉన్న ఆటగాల్లలో చాహల్ ఒకడు. ఈ లెగ్‌స్పిన్నర్‌కు విండీస్‌టూర్‌లోకూడా వన్డేలు ఆడే ఛాన్స్ రాలేదు. ఈ క్రమంలోనే వరల్డ్‌కప్ టీమ్‌లో స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్‌ను ఎంపికచేసారు. ఆతికి సహకారంగా జడేజా, అక్షర్‌పటేల్‌రూపంలో ఆల్‌రౌండర్లను ఎంపికచేసారు. ఆసియాకప్‌లోకూడా చాహల్‌కు ఛాన్స్‌రాలేదు. మెగా టోర్నీలో ఎంపికవుతారని భావించినా సాధ్యంకాలేదు.

# లొంగిపోయిన ఆఫ్‌స్పిన్నర్ సచిత్ర సేనానాయకే



**కొలంబో:** క్రికెట్‌లో మ్యాచ్ ఫిక్సింగ్‌కేసులో మాజీ దిగ్గజం శ్రీలంక ఆఫ్ స్పిన్నర్ సచిత్ర సేనానాయకే లొంగిపోయాడు. ఎలంక తరపున అద్భుతంగా రాణించిన ఆతడు 2020లో లంక ప్రీమియర్‌లీగ్‌లో మ్యాచ్‌ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. దుబాయ్‌నుంచి పలువురు క్రికెటర్లకు ఫోన్లుచేసిన సేననాయకే వారిని ప్రలోభ పెట్టేందుకు యత్నించినట్లు ఆరోపణలువచ్చాయి. శ్రీలంక క్రీడాశాఖకు చెందిన ప్రత్యేక దర్యాప్తుయూనిట్ విచారణచేసింది. ఈక్రమంలో తాజాగా ఈ యూనిట్‌ముందుసేననాయకే లొంగిపోయాడు. ఈ ఏడాది ఆగస్టులో సేననాయకేపై కొలంబో చీఫ్‌మేజిస్ట్రేట్‌కోర్టు ట్రావెల్‌బ్యాన్‌కూడా వేసదింది. సేననాయకేపై క్రిమినల్ విచారణ ప్రారంభించాలని అటార్నిజనరల్ కోరారు. అప్పుడే కొలంబోకోర్టు సేనానాయకేపై ట్రావెల్‌బాన్ విధించింది,తనపై వచ్చిన ఆరోపణలు నాయకే ఖండించాడు. ఇవన్నీ తనతోపాటు తన కుటుంబం పరువు తీయడానికి ఎవరో సృష్టించిన వదంతులని కొట్టిపారేసాడు. 38 ఏళ్ల మాజీ క్రికెటర్ తన అంతర్జాతీయ కెరీర్‌లో శ్రీలంక తరపున ఒక టెస్టు 49 వన్డేలు 24 టి20 మ్యాచ్‌లు ఆడాడు. 2012 నుంచి 2016వరకూ క్రికెట్ ఆడాడు. బంతిపైమంచి కంట్రోల్‌చూపించడంతో సేనానాయకే దిట్ట. క్యారమ్‌బాల్స్‌వేయడం ఆతనికి వెన్నతోపెట్టిన విద్యగా చెపుతారు. ఇపుడు మ్యాచ్‌ఫిక్సింగ్ ఆరోపణలు రావడంతో ఆయన ఫ్యాన్స్, సన్నిహితులు ఆతడి కెరీర్ మసకబారుతున్నదని ఆందోళన చెందుతున్నారు.

# వన్డేర్యాంకింగ్స్‌లో గిల్, కిషన్ భేష్



**దుబాయి:** ఐసిసి బుధవారం ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో భారత యువ ఆటగాళ్లు శుభ్‌మన్‌గిల్, ఇషాన్‌కిషన్‌లు తమ స్థానాలు మెరుగుపరుచుకున్నారు. ఆసియాకప్‌లోభాగంగా నేపాల్‌తోజరిగిన మ్యాచ్‌లో 67 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచిన శుభ్‌మన్‌గిల్ కెరీర్‌లో అత్యుత్తమ రేటింగ్ పాయింట్లను సాధించాడు. ఆతడు 750 పాయింట్లతోమూడోస్థానంలో నిలిచాడు. వన్డేల్లో ఇప్పటివరకూ గిల్‌కిదే అత్యుత్తమ ర్యాంకు. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 82 పరుగులతో సత్తాచాటిన ఇషాన్‌కిషన్ ఏకంగా 12స్థానాలు మెరుగుపరుచుకుని కెరీర్‌లో బెస్ట్‌ర్యాంకు సాధించాడు. ప్రస్తుతం ఆతడు 624 రేటింగ్ పాయింట్లతో 12వ స్థానంలో నిలిచాడుజ. మరోవైపు నేపాల్‌పై భారీ శతకం 151 బాదిన పాకిస్థాన్‌కెప్టెన్ బాబర్ అజమ్ 882 పాయింట్లతో మొదటిస్థానంలో ఉన్నాడు. దక్షిణాఫ్రికా బ్యాటర్ వాండర్ డస్సెన్ రెండోస్థానంలో నిలిచాడు. భారత యువ ఆటగాడు శుభ్‌మన్‌గిల్‌నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో 67 పరుగులతో అజేయంగా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ ఇన్నింగ్స్‌తో ఆతడు వన్డేక్రికెట్‌లో కొత్తరికార్డును సాధించాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 1500 పరుగుల మైలురాయిని అందుకున్న ఆటగాడిగా నిలిచాడు. గిల్ ఇప్పటివరకూ 29 ఇన్నింగ్స్ ఆడి 1514 పరుగులుచేసాడు. ఇందులో ఒక డబుల్‌సెంచరీ, మూడు సెంచరీలు ఏడు అర్ధశతకాలున్నాయి. అంతకుముందు వేగంగా 1500పరుగులు చేసిన రికార్డు దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు ఆషీమ్ ఆమ్లా పేరిట ఉంది. ఆమ్లా 30 మ్యాచ్‌ల్లో 1500 పరుగులుచేసాడు. తాజాగా ఆ రికార్డును గిల్‌బ్రేక్‌చేసాడు.

# వన్డే ప్రపంచకప్‌కు ఆసీస్ జట్టు ఇదే!



**సిడ్నీ:** నాలుగు వారాల్లోప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక వన్డే వరల్డ్‌కప్‌కోసం ఆస్ట్రేలియా జట్టును బోర్డుప్రకటించింది. టోర్నీకోసం 15 మంది సభ్యులతోకూడిన టీమ్‌నుప్రకటించింది. గతంలో ఎంపికచేసిన 18 మందితోకూడిన ప్రాథమిక జట్టునుంచి ఆసీస్‌ముగ్గురిని తప్పించింది. ప్రాథమిక జట్టులో ఉన్న భారత సంతతి స్పిన్నర్ తన్వీర్ సంగా,యువ ఆల్‌రౌండర్ ఆర్డోన్ హార్డీలను ఇపుడు ఎంపికచేయలేదు. అంతేకాకుండా యువపేసర్‌నాథన్ ఎల్లిస్‌కు సైతం నిరాశకలిగింది. అనుభవానికే పెద్దపీటవేసిన ఆసీస్‌బోర్డు వరల్డ్‌కప్‌కోసం సీనియర్లనే ఎంపికచేసింద.ఇరైట్ ఆర్మ్ పేసరస ఈన్ అబ్బట్‌మాత్రం చోటు కల్పించింది. అంతేకాకుండా ప్రాథమిక జట్టులో చోటుసంప్రఆదించలేని స్టార్ బ్యాటర్ మార్నస్ లబుషేన్‌కి 15 మంది జట్టులోనూ స్థానంలేదు. అలెక్స్ క్యారీ ప్రధాన వికెట్‌కీపర్‌గా జట్టులో చోటుసాధించాడు. జోష్ ఇంగ్లీష్ రెండో వికెట్‌కీపర్‌గా వస్తున్నాడు. కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ సహా పలువురు కీలకాటగాల్లు ఫిట్‌నెస్‌సమస్యలతో ఇబ్బందిపడటంతో జట్టును కలవరపెడుతోంది. ఆసీస్ చీఫ్ సెలక్టర్ జార్జ్ బెయిలీ మాత్రం ఆటగాళ్ల ఫిట్‌నెస్‌పై ధీమా వ్యక్తంచేసాడు. స్టీవ్ స్మిత్ ప్యాట్‌కమిన్స్ గ్లెన్ మ్యాక్స్‌వెల్, మిచెల్ స్టార్క్‌లు వన్డే వరల్డ్‌కప్‌నాటికిపూర్తి ఫిట్‌నెస్ సాధిస్తారని చీఫ్ సెలక్టర్ ప్రకటించారు. ఇక వన్డే వరల్డ్‌కప్ ముందు ఆసీస్‌క్రికెట్‌జట్టు 8 వన్డేలు ఆడనుంది. దక్షిణాఫ్రికాతో ఐదు వన్డేలు భారత్‌తో మూడు మ్యాచ్‌ల్లో తలపడనుంది. ఈనెల 22నుంచి భారత్ ఆస్ట్రేలియా మధ్య సిరీస్‌ప్రారంభం కానుంది. వన్డే వరల్డ్‌కప్‌కు ముందు కీలక జట్లతో వన్డేలు ఆడటం తమ జట్టుకు లాభిస్తుందని జార్జి బెయిలీ అన్నాడు. తమకు సరైన మ్యాచ్‌ప్రాక్టీసు లభిస్తుందని అనానడు. వన్డే వరల్డ్‌కప్ అక్టోబరు ఐదున ప్రారంభం కానుండగా ఆసీస్ తన తొలిమ్యాచ్‌లో అక్టోబరు 8నభారత్‌తో తలపడనుంది. జట్టులో కెప్టెన్‌గా ప్యాట్‌కమిన్స్ అలెక్స్ క్యారీ వికెట్‌కీపర్ సీన్ అబ్బట్, ఆస్టన్ ఆగర్, కామెరూన్‌గ్రీన్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిష్, మిచెల్‌మార్ష్, గ్రెన్‌మ్యాక్స్‌వెల్, స్టీవ్‌స్మిత్ మిచెల్‌స్టార్క్, మార్కస్ స్టొయినిస్, డేవిడ్ వార్నర్, ఆడమ్ జంపాలున్నారు.

# టీమ్ సెలక్షన్‌పై ప్రతి ఒక్కడూ మాట్లాడేవాడే!

## మాజీ చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కేప్రసాద్

**న్యూఢిల్లీ:** వన్డే ప్రపంచకప్ 2023 అనగానే ప్రతి ఒక్కడూ సెలక్టర్ అయిపోతాడని క్రికెట్‌పై అక్షరజ్ఞానంలేని వాడు కూడా జట్టు ఎంపికపై మాట్లాడతాడని మాజీ చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కేప్రసాద్ అన్నాడు. వన్డేప్రపంచకప్ బరిలోకి దిగే భారత జట్టునుప్రకటించేముందు అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో ఎమ్మెస్కే ఇష్టాగోష్టిలో ఈవ్యాఖ్యలుచేసాడు. బయటి వ్యక్తులు జట్టుగురించి ఎంత తక్కువ మాట్లాడితే అంతమంచిదని అన్నాడు. జట్టుగురించి ఏంమాట్లాడినా ఎవరూ పట్టించుకోరన్నాడు. ప్రపంచకప్‌కోసం ఏడాదిగాప్రణాళికలుచేస్తున్న టీమిండియా హెడ్‌కోచ్, కెప్టెన్, సెలక్టర్లకన్నా బయటివారికి ఏంతెలుస్తుందని అన్నాడు. టీమిండియా మేనేజ్‌మెంట్‌తోపాటు సెలక్టర్లతంతా ఏకాభిప్రాయానికి వచ్చినతర్వాతనే జట్టునుప్రకటిస్తారని ఎవరి వ్యక్తిగత అజెండాలు పనిచేయవని అన్నాడు. వన్డేప్రపంచకప్‌కుఎమ్మెస్కేప్రసాద్ నాయకత్వంలోని సెలక్షన్ కమిటీనే భారత్ జట్టునుప్రకటించింది. చివరినిమిషంలో అంబటిరాయుడిని కాదని ఆల్‌రౌండర్ విజయశంకర్‌ను ఎంపికచేసారు. 2019లో జరిగిన ఎంపికలో అంబటిరాయుడు కూడా ఘాటుగా స్పందించడం అప్పట్లో వివాదానికి దారితీసింది. ఈక్రమంలోనే ఎమ్మెస్కే టీమ్‌పై మాట్లాడేవారికి ఘాటుగా చురకలువేసాడు. వన్డే జట్టులోకి అశ్విన్‌ను తీసుకుంటే కొంత కలిసివస్తుందన్నాడు. కానీ అజిత్ అగార్కర్ సార్థ్యంలోని సెలక్షన్‌కమిటీ ఆసియాకప్ జట్టునే కొనసాగించింది. అదనంగా ఉన్న తిలక్‌వర్మ, ప్రసిద్‌కృష్ణలను పక్కనపెట్టి 15 మంది సభ్యులతోకూడిన జట్టు వివరాలను కెప్టెన్ రోహిత్‌తోకలిసి అగార్కర్ ప్రకటించాడు.

# సెమీస్‌కు చేరిన కోకోగాఫ్



**న్యూయార్క్:** యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ మహిళల సింగిల్స్ విభాగంలో అమెరికా టీనేజ్‌స్టార్ ఆరోసీడ్ కోకోగాఫ్ తొలిసారి సెమీఫైనల్‌లోకి దూసుకువెళ్లింది. ముందురోజు జరిగిన తొలిక్వార్టర్‌ఫైనల్‌లోక ఒకోగాఫ్ 67 నిమిషాల్లో 6-0,6-2తో 20వ సీడ్ లాత్వియాకు చెందిన ఒస్టాపెంకోపై గెలిచింది. ప్రీక్వార్టర్‌ఫైనల్‌లో డిఫెండింగ్‌ఛాంపియన్ స్వియాటెక్‌ను బోల్తాకొట్టించిన 2017 ఫ్రెంచ్ ఓపెన్ ఛాంపియన్ ఒస్టాపెంకో క్వార్టర్‌ఫైనల్‌లో మాత్రంచేతులెత్తేసింది. గాఫ్ నాలుగు ఏస్‌లు సంధించడంతోపాటుప్రత్యర్థి సర్వీస్‌ను ఆరుసార్లు బ్రేక్‌చేసింది. ఒస్టాపెంకో 36 తప్పిదాలుకూడాచేసింది. మరో క్వార్టర్‌ఫైనల్‌లో కరోలినా ముకోవా, సిరెస్టియా మట్టికరిపించి తొలిసారి సెమీస్‌లోకి ప్రవేశించింది. పురుషుల సింగిల్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అల్కరాజ్ 12వ సీడ్ జ్వెరెవ్‌లు క్వార్టర్‌ఫైనల్‌లోకి ప్రవేశించారు.

# వాణిజ్యం

# బ్రిటన్‌కు మేలు చేస్తేనే వాణిజ్య ఒప్పందం: ప్రధాని

**లండన్, సెప్టెంబరు 6:** భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ కీలక వ్యాఖ్యలు చేశారు. మొత్తం యునైటెడ్ కింగ్‌డమ్‌కు మేలు చేసేదైతేనే ఒప్పందానికి అంగీకరిస్తామని కేబినెట్ సమావేశంలో తెలిపారు. భారత్‌లో ఈ నెల 9వ, 10వ తేదీల్లో జరగనున్న జీ20 శిఖరాగ్ర సదస్సుకు సునాక్ రానున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ప్రధాని హోదాలో ఆయన భారత్‌కు రావడం ఇదే తొలిసారి. వాణిజ్య ఒప్పందంపై భారత్‌తో చర్చలు కొనసాగుతున్నాయని కేబినెట్‌కు సునాక్ వివరించారు. ఇప్పటికే 12 దఫాలు చర్చలు జరిగినట్లు తెలిపారు. బ్రిటన్‌కు భారత్ విడదీయలేని భాగస్వామి అని అన్నారు. ఆర్థిక సవాళ్లతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ప్రజాస్వామ్య దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించేందుకు భారత్ పాత్ర చాలా కీలకమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భారత్‌తో అన్ని రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపర్చుకోవాల్సిన అవసరంఉందన్నారు. అయితే యావత్ యూకేకు మేలు చేసే వాణిజ్య ఒప్పందానికి మాత్రమే తాము అంగీకరిస్తామని స్పష్టం చేశారు. యూకే బిజినెస్, ట్రేడ్ సెక్రటరీ కెమీ బడెనోచ్ ఇటీ వలే భారత పర్యటన ముగించుకొని బ్రిటన్‌కు వెళ్లారు. ఇక్కడ ఆమె



భారత వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో చర్చలు జరిపారు. వాటి విశేషాలు ఆమె తాజాగా సునాక్ సమక్షంలో అక్కడి కేబినెట్‌కు వివరించారు. భారత్ ఇప్పటికే బ్రిటన్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అని తెలిపారు. ఇరు దేశాల మధ్య యేటా 36 బిలియన్ జిబిపిలు విలువ చేసే వ్యాపార సంబంధాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. భారత్‌తో వాణిజ్య, రక్షణ, సాంకేతిక రంగంలో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని సునాక్ అభిప్రాయపడ్డారు. ఇది రానున్న దశాబ్దాల్లో బ్రిటన్ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు.

# ద్రవ్యోల్బణ కట్టడి ప్రధాన లక్ష్యం

## ఆర్‌బిఐ గవర్నర్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో ప్రపంచ దేశాలు నేలచూపులు చూస్తున్న వేల, ఇండియా మాత్రం అభివృద్ధిలో దూసుకుపోతోంది. ఏకంగా 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ హోదా నుంచి మూడవ స్థానానికి ఎదిగేందుకు ప్రయత్నిస్తోంది. అయితే ఇందుకు ఆటంకం కలిగిస్తున్న ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ తెలిపారు. ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ (డిఎస్ఇ) డైమండ్ జూబ్లీ కార్యక్రమంలో దాస్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా 'ఆర్ట్ ఆఫ్ మానిటరీ పాలసీ మేకింగ్: ది ఇండియన్ కాంటెక్స్ట్' మీద మాట్లాడారు. కొవిడ్ మహమ్మారి, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వెరసి ద్రవ్య విధాన నిర్వహణలో సవాళ్లను



లేవనెత్తాయని అభిప్రాయపడ్డారు. తద్వారా సరఫరా గొలుసులో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు ఎదుర్కొనేందుకు ఆర్‌బిఐ సిద్ధంగా ఉందన్నారు. జూన్‌లో 4.81 శాతం ఉన్న కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సిపిఐ) ద్రవ్యోల్బణం జులై 15లో నెలల గరిష్ట స్థాయి 7.44ని తాకడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. కూరగాయలు, తృణధాన్యాలు, పప్పులు, సుగంధ ద్రవ్యాలు, పాల ఉత్పత్తుల ధరలు పెరుగుదల ఇందుకు కారణమన్నారు. సెప్టెంబరు 2022 నుంచి తరచుగా ఈ తరహా ఇబ్బందులు ఎదురవుతున్నట్లు వెల్లడించారు. దీనిని ఎదుర్కొనేందుకు తాము అప్రమత్తంగా ఉన్నట్లు చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి తగ్గించడంపై సెంట్రల్ బ్యాంకు దృఢంగా దృష్టిసారించిందని రిజర్వ్‌బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. గతాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవడం సమస్యలకు దారితీస్తుందన్నారు. ద్రవ్యవిధానం ఎప్పుడూ ముందుచూపుతో ఉండాలని అభిప్రాయపడ్డారు. మానిటరీ పాలసీ నిర్వహణలో ఇలాంటి స్పీడ్ బ్రేకర్లకు సరైన సమయంలో స్పందించకపోతే ప్రమాదం జరుగుతుందన్నారు.

# ఫ్లిప్‌కార్ట్‌లో లక్ష మంది నియామకాలు

**ముంబై, సెప్టెంబరు 6:** దేశవ్యాప్తంగా పండుగల సీజన్ ప్రారంభమైంది. ఈ సమయంలో 'బిగ్ బిలియన్ డేస్' సహా పలు ఆఫర్ సేల్స్‌ను ఫ్లిప్ కార్ట్ నిర్వహిస్తూ ఉంటుంది. ఇందుకోసం పెద్ద మొత్తంలో సిబ్బంది అవసరం ఏర్పడుతుంది. దీనిని అధిగమించేందుకు భారీగా సీజనల్ ఉద్యోగాలను సృష్టించాలని ఫ్లిప్‌కార్ట్ చూస్తోంది. సీజనల్ ఉద్యోగాల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఫ్లిప్‌కార్ట్ భావిస్తోంది. స్థానికంగా పనిచేసే డెలివరీ భాగస్వాములను ఎక్కువగా తీసుకోవాలని చూస్తోంది. మహిళలతో పాటు వికలాంగులు కూడా ఈ డ్రైవ్‌లో ఉపాధి పొందుతారని, తద్వారా వారిలోని ప్రతిభను కూడా సరఫరా గొలుసులో ఉపయోగించు కోనున్నట్లు కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ఫ్లిప్‌కార్ట్‌కు చెందిన ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్, సార్టేషన్ సెంటర్‌లు, డెలివరీ హబ్‌లలో ఈ లక్ష మందికి ఉద్యోగాలు కల్పించనుంది. బిగ్ బిలియన్ డేస్ ద్వారా మిలియన్ల కొద్దీ కొత్త కస్టమర్లు ఇ-కామర్స్ సేవలను చాలా తేలికగా పొందగలిగినట్లు కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ హేమంత్ బద్రీ నిర్వహించనున్నట్లు చెప్పారు.




# యుపిఐ ఎటిఎం వచ్చేస్తోంది!

**ముంబై, సెప్టెంబరు 6:** ఇంటర్నెట్ విస్తృతి పెరిగి టెక్నాలజీ అందరికీ అందుబాటులోకి వచ్చిన తర్వాత కొత్త కొత్త ఆవిష్కరణలు వస్తున్నాయి. ముఖ్యంగా ప్రజలకు ఉపయోగపడే స్టార్టప్స్ వెలుగుచూస్తున్నాయి. కరోనా తర్వాత భారత్‌లో యుపిఐ సేవలు గణనీయంగా పెరిగాయి. దాంతో బ్యాంకింగ్ సేవలు జనాలకు సులభతరం అయ్యాయి. ఎటిఎంలలో కూడా కార్డ్‌లెస్ సేవలు వచ్చాయి. ఇందులో మరో ముందడుగుగా యుపిఐతో ఏటిఎంలో నగదు విత్‌డ్రా చేసుకునే సౌలభ్యం అందుబాటులోకి రానుంది. ఈ ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించిన ఎటిఎంను ముంబైలో జరుగుతున్న గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో ప్రదర్శనకు ఉంచారు. ఈ ఎటిఎం డిస్‌ప్లేలో 100, 500, 1000, 2000, 5000 వేలు విత్‌డ్రా చేసుకునే ఆప్షన్ కనిపిస్తుంది. వేరే అమౌంట్ కావాలంటే మరో ఆప్షన్ కూడా ఇచ్చారు. మనకు ఎంత నగదు కావాలో దానిపై టచ్ చేస్తే డిస్‌ప్లేపై క్యూఆర్ కోడ్ వస్తుంది. మన ఫోన్‌లోని ఏదైనా యుపిఐ యాప్‌లోని స్కానర్‌ను ఓపెన్ చేసి ఆ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి పిన్ నంబర్ ఎంటర్ చేయగానే ఎటిఎం నుంచి డబ్బు వస్తుంది. ఎలాంటి ఎటిఎం కార్డు అవసరం లేకుండా ఖాతా నుంచి నగదు విత్‌డ్రా చేసుకునే ఈ సౌకర్యం త్వరలోనే పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.



# పెరగనున్న చక్కెర ధరలు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** దేశంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా చక్కెర ధరలు పెరగడం ప్రారంభించాయి. ఈ క్రమంలో ఆరేళ్ల గరిష్టానికి వాటి ధరలు చేరుకున్నాయి. ప్రస్తుతం దేశంలో పండుగల సీజన్ ప్రారంభమవడంతో సాధారణం కంటే అధికంగా డిమాండ్ ఉంటుంది. అయితే పెరగనున్న డిమాండ్‌కు అనుగుణంగా ప్రభుత్వం ఇప్పటికే నిల్వలను నిర్వహిస్తోంది. ద్రవ్యోల్బణం, తగ్గిన ఉత్పత్తి వంటి కారణాలతో ఇప్పటికే భారత్ బియ్యం, గోధుమలు, ఉల్లి వంటి పంటల ఎగుమతిని నిరుత్సాహ పరుస్తోంది. ఇందుకోసం అధిక ఎగుమతి సుంకాలను విధిస్తోంది. ఈ జాబితాలో ప్రస్తుతం చక్కెర సైతం చేరిపోతోంది. అక్టోబరు 1 నుంచి మొదలుకానున్న కొత్త పంట సీజన్‌లో చక్కెర ఎగుమతుల పై ఆంక్షలు విధించి, లిమిట్ తగ్గించే యోచనలో కేంద్రం ఉంది. దేశంలోని 90శాతం ఉత్పత్తైన చక్కెర వాణిజ్య ఆహార ఉత్పత్తులకు వెళుతుండగా, 10 శాతంకంటే తక్కువ గృహ వినియోగానికి వెళుతోంది. ఇలాంటి తరుణంలో ధరల కట్టడికి కేంద్ర ప్రభుత్వం చక్కెరపై స్టాక్ పరిమితి విధించడాన్ని పరిశీలిస్తోంది. తద్వారా అక్రమ నిల్వలను అడ్డుకుని మార్కెట్లో కృత్రిమ ధరల పెరుగుదలను అడ్డుకోవాలని చూస్తోంది.



# రోజంతా నష్టాలు..చివర్లో లాభాలు

**ముంబై, సెప్టెంబరు 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిసాయి. రోజంతా తీవ్ర ఒడుదుడుకుల మధ్య చలించిన మార్కెట్లు, చివర్లో కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లోకి మళ్లాయి. ఉదయం ఊగిసలాట మధ్య ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం పూర్తిగా నష్టాల్లోకి జారుకొని ఇంట్రాడే కనిష్టాలను నమోదుచేశాయి. చివరికి సెన్సెక్స్ 100.26 పాయింట్లు పుంజుకొని 65,880.52 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ



కూడా 36.15 పాయింట్లు లాభపడి 19,611.05 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.15 వద్ద నిలిచింది. భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టైటాన్ కంపెనీ, ఐటిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, నెస్లే ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి, ఐసిఐసిఐ బ్యాంకు, మారుతి సుజుకి, విప్రో, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్ వంటి షేర్లు క్షీణించాయి.

# చిన్న మొత్తంలో పెద్ద షేర్లలో వాటా..

**ముంబై, సెప్టెంబరు 6:** చిన్న రిటైల్ పెట్టుబడిదారులకు కూడా అధిక స్టాక్ ధర కలిగిన కంపెనీల్లో వాటాలు కొనాలని ఉంటుంది. అయితే వారి దగ్గర ఉండే మొత్తం కనీసం కొన్ని సార్లు ఒక్క షేరు కొనుగోలు చేసేందుకు కూడా సరిపోదు. దీనికి పరిష్కారం చూపాలని సెబి యోచిస్తోంది. భారతదేశంలో షేర్ల పాక్షిక యాజమాన్యాన్ని ప్రవేశపెట్టడానికి సెబి ఆసక్తిగా ఉంది. ఈ పద్ధతి ఇప్పటికే అమెరికా మార్కెట్లలో అనుమతించబడుతోంది. చాలా మంది భారతీయ పెట్టుబడి దారులు ఆపిల్, మెటా, ఆల్ఫాబెట్ వంటి ప్రముఖ కంపెనీల షేర్లలో పాక్షిక వాటాలను కొనుగోలు చేశారు. అయితే ఇలాంటి కాన్సెప్ట్ అమలు చేయాలంటే అందుకు సెబి చట్టాలు, కంపెనీల చట్టాల్లో మార్పులు అవసరమని తెలుస్తోంది. ఉదాహరణకు ప్రఖ్యాత టైర్ల తయారీ సంస్థ ఎంఆర్‌ఎఫ్ షేర్ ధర 1.09 లక్షల రూపాయలుగా ఉంది. ఒక చిన్న పెట్టుబడిదారుడు లక్షకు పైగా పెట్టుబడితో ఒక్కో షేరును కొనలేరు. ఇందులో కొంత నిర్ధిష్ట భాగాన్ని కొనుగోలు చేయడం ద్వారా పాక్షికంగా యాజమాన్యం పొందేందుకు వెసులుబాటు కలుగుతుంది. దేశంలో 20వేల రూపాయల కంటే ఎక్కువ ధర కలిగిన కంపెనీలను గమనిస్తే, పేజ్ ఇండస్ట్రీస్ 39,612 రూపాయలు, హనీవెల్ ఆటోమేషన్ ఇండియా 39,308 రూపాయలు, శ్రీ సిమెంట్ 25,681 రూపాయలు, అబాట్ ఇండియా రూ.22,800, నెస్లే ఇండియా రూ.21,922గా ఉన్నాయి. ఇలాంటి ఖరీదైన షేర్లు భారత మార్కెట్లలో అనేకం ఉన్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.